


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 09 శుక్రవారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 234

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

# పాక్ పన్నాగాలు

- భారత్‌లో 15 చోట్ల దాడికి పాక్ యత్నం!
- ఆపరేషన్ సింధూర్‌కు ప్రతీకార చర్యకు దిగిన పాక్
- జమ్మూకశ్మీర్, పంజాబ్, గుజరాత్, శీనగర్, అమృత్‌సర్, లుధియానా, చండీగఢ్ సహా పలు నగరాల్లో
- భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా పాక్ దాడులు
- చైనాకు చెందిన బీవీర్ మిస్సైల్స్‌తో దాడులకు పాక్ యత్నం
- పాక్ కుటిల యత్నాన్ని తిప్పికొట్టిన భారత్

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

భారత్‌లోని 15 నగరాల్లో సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులు చేసేందుకు ప్రయత్నించింది.

ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ ప్రతీకార చర్యకు సిద్ధమవుతుందనే సంకేతాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో... జమ్మూకశ్మీర్, పంజాబ్, గుజరాత్, శీనగర్, అమృత్ సర్, లుధియానా, చండీగఢ్ సహా పలు నగరాల్లో భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడులకు ప్రయత్నించగా.. భారత్ సక్సెస్ ఫుల్ గా అడ్డుకుందని జాతీయ మీడియా తెలిపింది. అవును... భారత్ లోని 15 నగరాల్లో సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులు చేసేందుకు ప్రయత్నించింది. ఇందులో భాగంగా చైనాకు చెందిన బీవీర్ మిస్సైల్స్‌తో దాడులు చేసేందుకు యత్నించింది. దీన్ని భారత్ లోని ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంది. పాక్ ప్రయత్నాన్ని సక్సెస్ ఫుల్ గా తిప్పికొట్టింది. దీంతో... పాక్ యుద్ధానికి సిద్ధమైనట్లేనని నిపుణులు అంటున్నారు. ఇలా భారత సాయుధ దళాలు పాక్ లోని నాలుగు ఉగ్రవాద శిబిరాలు, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఐదు ఉగ్రవాద శిబిరాలపై కచ్చితమైన

# అజార్ హతం!

- జైషే చీఫ్ మసూద్ అజార్‌కు మరో దెబ్బ...
- 1999లో ఐసీ-814 విమానం హైజాకింగ్ వెనుక
- ప్రధాన సూత్రధారి అయిన అబ్దుల్ రవూఫ్ అజార్ హతం
- 10 మంది సభ్యులు,4గురు సహాయకుల మృతి
- భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్ దాడుల్లో
- హతమైనట్లు జైషే మహ్మద్ చీఫ్ ప్రకటన

2



**ఇస్లామాబాద్-నవభూమిబ్యూరో**

అబ్దుల్ రవూఫ్ అజార్ అతని కుటుంబానికి చెందిన 10 మంది సభ్యులు, నలుగురు సహాయకులు మృతి చెందినట్లు జైషే మహ్మద్ చీఫ్ ప్రకటించాడు. పాకిస్థాన్‌లోని బహవల్పూర్‌లో ఆపరేషన్ సిందూర్ కింద భారత్ చేపట్టిన దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ సోదరుడు అబ్దుల్ రవూఫ్ అజార్ మృతి చెందాడనే విషయం తెరపైకి వచ్చింది. జైషే మహ్మద్ సంస్థకు సెకండ్ ఇన్ కమాండ్ అయిన రవూఫ్ అజార్ పాకిస్థాన్ సైనిక ఆస్పత్రిలో చికిత్స పొందుతు మరణించినట్లు అంతర్జాతీయ మీడియా నివేదించింది. అవును... పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ దాడుల్లో మసూద్ అజార్‌కు ఊహించని దెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... అతని కుటుంబానికి చెందిన 10 మంది సభ్యులు, నలుగురు సహాయకులు మృతి చెందినట్లు జైషే మహ్మద్ చీఫ్ ప్రకటించాడు. ఈ నేపథ్యంలో తాజాగా మరో పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా.. జైషే మహ్మద్ సీనియర్ కమాండర్, 1999లో ఐసీ-814 విమానం హైజాకింగ్ వెనుక ప్రధాన సూత్రధారి అయిన అబ్దుల్ రవూఫ్ అజార్ మరణించాడని ప్రభుత్వ ఉన్నత వర్గాలు ధృవీకరించాయి. భారతదేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాద దాడులను ప్లాన్ చేయడం, అమలు చేయడంలో అస్గర్ చాలా కాలంగా కీలక పాత్ర పోషించాడు. ఇదే సమయంలో... 2001లో భారత పార్లమెంటుపై జరిగిన దాడిలోనూ అతను కీలక సమన్వయకర్తగా ఉన్నాడు. అదేవిధంగా 2016 పఠాన్ కోట్ వైమానిక స్థావరంపై దాడికి కూడా ఇతడు నాయకత్వం వహించాడని చెబుతున్నారు. ఇక పుల్వామా దాడిలోను అతడు కీలక భూమిక పోషించాడని భద్రతా బలగాలు నమ్ముతాయి! %ూశ్రీంశీ =ముు% - అమెరికా వ్యాక్సిన్ చీఫ్‌గా వినాయక్ కాగా... జైషే మహ్మద్ కు కీలకమైన స్థావరం

# హైడ్రా అంటే కొందరికి కడుపు మంట



- హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపాటు
- హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికే..
- చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- హైదరాబాద్‌లోని బుద్ధభవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

: హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు.


మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు.

నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్ లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ

# రంగంలోకి ఈడీ

- ఏపీ లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం..
- వివరాలకు సిట్ అధిపతి, సీపీకి లేఖ రాసిన ఈడీ
- ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్-2002
- ప్రకారం కేసు దర్యాప్తు చేస్తామని వెల్లడి
- ఇప్పటివరకు అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు,
- రిమాండ్ రిపోర్టులు కావాలన్న ఈడీ



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సిద్ధమైంది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్-2002 ప్రకారం కేసు దర్యాప్తు చేస్తామని ఈడీ తెలిపింది. ఇందులో భాగంగా ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందజేయాల్సిందిగా సిట్ అధిపతి, విజయవాడ సీపీకి ఈడీ తాజాగా లేఖ రాసింది. అలాగే కేసుకు సంబంధించిన 21/2024 ఎఫ్ఐఆర్ వివరాలు, ఇప్పటి వరకు సీజ్ చేసిన బ్యాంక్ ఖాతాల వివరాలు పంపాలని ఈడీ లేఖలో పేర్కొంది. అలాగే ఇప్పటివవరకు ఈ కేసులో అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు, రిమాండ్ రిపోర్టులు తమకు అందజేయాలని కోరింది. ఈ కేసులో అరెస్టయిన నిందితులపై ఛార్జిషీట్ నమోదు చేస్తే వాటి కాపీలను కూడా ఇవ్వాలని తెలిపింది.

కాగా, లిక్కర్ స్కాంకు సంబంధించి సిట్ ఇప్పటికే ఎంతో సమాచారాన్ని సేకరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డితో పాటు ఆయన పీఏ పైలా దిలీప్‌ను అరెస్ట్ చేసింది. వారిని కస్టడీలోకి

## ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టు క్లీన్‌చిట్

- విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారీ ఊరట ఏసీబీ కేసు కొట్టివేత


2



# నోట్ల కట్టల జడ్జిపై చర్యలు

- సీజేఐ కీలక నిర్ణయం-కేంద్రానికి సిఫార్సు..!
- సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యుల సభ్యుల విచారణ కమిటీ నియామకం
- ముగ్గురు సభ్యుల కమిటీ విచారణ పూర్తి:సుప్రీం ఛీఫ్ జస్టిస్‌కు నివేదిక
- జస్టిస్ వర్మను తొలగించాలని సీజేఐ రాష్ట్రపతి,ప్రధానికి సిఫార్సు

2



**ఇస్లామాబాద్-నవభూమిబ్యూరో**

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన వ్యవహారంలో ఇవాళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేయకుండా సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యుల సభ్యుల విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ నియామకంపై కేంద్రంలో అధికార పార్టీ నేతలు, ఉపరాష్ట్రపతి సైతం విమర్శలు గుప్పించారు. చివరకు ఈ ముగ్గురు సభ్యుల కమిటీ తమ విచారణ పూర్తి చేసి సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ కు నివేదిక ఇచ్చింది. ఈ నివేదికను పరిశీలించిన సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా కేంద్రానికి కీలక సిఫార్సు చేశారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ బంగ్లాకు అనుబంధంగా ఉన్న స్టోర్‌రూమ్‌లో భారీగా కాలిపోయిన నగదు దొరికిందనే ఆరోపణలపై విచారణ కమిటీ నివేదిక ఆధారంగా ఆయనపై వేటు వేసేందుకు చర్యలు ప్రారంభించాలని కేంద్రానికి సిఫార్సు చేశారు. ఈ మేరకు సీజేఐ ఖన్నా.. రాష్ట్రపతి, ప్రధానమంత్రికి లేఖు రాశారు. భారత ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు అంతర్గత ప్రక్రియ ప్రకారం రాష్ట్రపతి, భారత ప్రధానమంత్రికి ఈ వ్యవహారంపై లేఖ రాశాయని అత్యున్నత న్యాయస్థాన వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు బయటపడిన వ్యవహారంలో మే 3వ తేదీన ముగ్గురు సభ్యుల కమిటీ విచారణ నివేదిక సీజేఐకి అందినట్లు తెలిపారు. ఆ తర్వాత దీనిపై మే 6న సదరు జడ్జి నుంచి వివరణ తీసుకున్నాక ఆయన తొలగింపు కోసం

# సరిహద్దుల్లో రక్తపుటేర్లు..

- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టులతో ఎదురుకాల్పులు
- ఎదురుకాల్పుల్లో ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు దుర్మరణం
- మరో ఇద్దరు జవాన్ల పరిస్థితి ఆందోళనకరం
- జవాన్ల మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి..బంధువులకు అప్పగింత
- 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రకటించిన పోలీసులు

2



**ముగురు జవాన్లు.. 8 మంది నక్సల్స్ మృతి..**

**ములుగు-నవభూమిబ్యూరో**


ములుగు జిల్లా వాజేడు అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు కూంబింగ్ చేస్తుండగా మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో పోలీసులు ఎదురుదాడికి దిగారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్ల పరిస్థితి విషమంగా ఉంది. మెరుగైన చికిత్స కోసం వారిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు అధికారులు. కాగా, నక్సల్స్ దాడిలో మరణించిన జవాన్ల మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తయింది. మృతి చెందిన పోలీసులకు నివాళులు అర్పించేందుకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్, గ్రేహౌండ్స్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, ఇతర పోలీసు అధికారులు వరంగల్ చేరుకున్నారు.

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని సమాచారం రావడంతో గ్రౌహౌండ్స్ అధికారులు కూంబింగ్ నిర్వహించేందుకు వెళ్లారు. అదే సమయంలో హఠాత్తుగా చంద్రన్న నేతృత్వంలోని మావోయిస్టు దళం కాల్పులకు దిగింది. సుమారు నాలుగు గంటల పాటు భద్రతా బలగాలు, నక్సల్స్ మధ్య భీకర కాల్పులు

# ఏపీ రాజధాని అమరావతి

- తీర్మానం చేసిన ఏపీ కేబినెట్..కేంద్రానికి తీర్మాణపు ప్రతి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత జరిగిన
- ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు
- 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సవరణకు కేంద్రానికి వినతి

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది.గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌కు ఏపీ కేబినెట్ అభినందలు తెలియజేసింది. ప్రధాని, భారత సైన్యానికి అండగా ఉండాలని నిర్ణయించింది. అలాగే ఏపీ రాజధాని అమరావతిగా కేబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయించింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కేబినెట్ కోరింది. పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కోరింది. దీని వలన

# ఏపీలో ఉద్యోగాల జాతర

- ఏపీకి ఎల్జీ నూతన ఉపకరణాల తయారీ కేంద్రం
- ఎల్జీ రాకతో యువతకు ఉద్యోగాలు వస్తున్నాయని
- సీఎం చంద్రబాబునాయుడు స్పందన

2



**అమరావతి-నవభూమిబ్యూరో:**రాష్ట్రంలోని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీ సిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ బుధవారంభూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఏపీకి రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కంపెనీ ఏర్పాటుతో ఎన్నో ఉద్యోగావకాశాలు రానున్నాయని అన్నారు. ఎల్జీ రాకతో ఏపీ

# మళ్లీ పాదయాత్ర?

- 2027లో మళ్లీ జగన్ పాదయాత్ర?
- ఈసారి 5 వేల కి.మీ..యాత్రకు సన్నాహాలు
- వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యాత్ర

2



**అమరావతి-నవభూమిబ్యూరో:**జగన్ ఈసారి తలపెట్టబోయే పాదయాత్ర గతంలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో చేపట్టిన పాదయాత్ర కన్నా చాలా పెద్దది. పాదయాత్ర.. తెలుగునేలపై పవర్ ఫుల్ యాత్ర. రాష్ట్రమంతటా తిరుగుతూ ప్రజల కష్టాలు ప్రత్యక్షంగా చూసే యాత్ర. అందుకే ఈ పాదయాత్ర చేసిన నాయకులను ప్రజలు అందలమెక్కించారు. ఆ తదనంతర కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రులను చేశారు.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు, లోకేష్, వైఎస్ జగన్.. అంతా ఒకేబాటలో నడిచారు. అనంతరం అధికారాన్ని అధిరోహించారు. ఒకసారి అధికారం కట్టబెట్టిన పాదయాత్ర బ్రహ్మాస్త్రాన్ని జగన్ మరోసారి ప్రయోగించబోతున్నారు. వచ్చేసారి అధికారమే లక్ష్యంగా జగన్

# నవ వార్త



## ఆపరేషన్ సిందూర్‌కు సెల్యూట్.. శత్రుసేనలపై భారత సైన్యం వీరోచిత పోరాటం

**కోదాడ-నవభూమి:** ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ సైన్యం చేస్తున్న పోరాటం అనన్యసామాన్యమైనదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భారత ప్రభుత్వం, దేశ ప్రజల లక్ష్యసాధన కోసం త్రివిధ దళాలు పాకిస్థాన్‌లో, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో శత్రుసేనలకు చెందిన తొమ్మిది స్థావరాలపై చేసిన దాడులు విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కోదాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రేరేపిత తీవ్రవాదాన్ని తుదముట్టించే ప్రక్రియలో త్రివిధ దళాలు చూపిన ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తున్నదని కొనియాడారు.



భారత వైమానికదళంలో పనిచేసిన అనుభవం తనకుందని, అందులో యుద్ధ విమానాల పైలట్‌గా యుద్ధ సమయంలో పనిచేసిన అనుభవాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆ అనుభవంతో చెబుతున్నా పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకుగాను త్రివిధ దళాలు సమర్థవంతంగా, ఎంతో చాక చక్యంగా శత్రు శిబిరాలపై దాడులు జరిపి దాయాది దేశానికి సరైన గుణపాఠం నేర్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఓయూ పరిధిలో ఎంఫార్మసీ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఫార్మసీ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్లో %www.osmania.ac.in% లో చూసుకోవాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంపీఈడీ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ. 1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ %www.osmania.ac.in%లో చూసుకోవచ్చని సూచించారు.

## మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో.. రూరల్ టూరిజం ప్రమోట్..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ పర్యాటకం అంటే .. ఇప్పటి వరకూ మనకు ఎక్కువ వినిపించే పేరు ఒక్కటే.. అదే తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ . మిస్ వరల్డ్ ఈవెంట్ )ల నిర్వహణను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.. 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాల్లోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్టు థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల 14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్టును సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన పేరిణి నృత్యంను తిలకిస్తారు. 15న మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు ఆధ్యాత్మిక టూరిజంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్‌పీరియన్సల్ టూర్‌లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. 16న మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 21న శిల్పారామంలో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్‌కు హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు.

## ఖాళీ కొబ్బరి బొండాలతో.. జర జాగ్రత్త



**హైదరాబాద్-నవభూమి:** వేసవి కాలం వచ్చిందంటే కొబ్బరి బొండాం నీళ్లు తాగేందుకు చాలా మంది ఇష్టపడుతుంటారు. తాగి పడేసిన కొబ్బరి బొండాలతో ప్రమాదం పొంచి ఉందని తెలియడం లేదు. ఖాళీ బొండాలను రోడ్డుపక్కన, ఇంటి పరిసరాల్లో పడేస్తే వాటిల్లో లార్వా వృద్ధి చెంది డెంగీ దోమలుగా రూపాంతరం చెందుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. తాగి పడేసిన కొబ్బరి బొండాలు, తాగిన ప్లాస్టిక్ టీ గ్లాసులను సంచుల్లో కట్టి జనావాసాలకు దూరంగా పడేయాలి. కానీ వ్యాపారులు ఇదేమీ పట్టించుకోకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని వైద్యులు అంటున్నారు.

**డంపింగ్‌కు నిలయాలు వారాంతపు సంతలు**

వారాంతపు సంతలు చెత్త డంపింగ్‌కు నిలయాలుగా మారుతున్నాయి. బాలానగర్, ఓల్డుబోయినపల్లిలో వారాంతపు సంతలు ముగిశాక వ్యాపారులు చెత్తను అక్కడే పడేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓల్డుబోయినపల్లి బ్యాంక్ కాలనీ, మల్లికార్జున నగర్, ఎల్బీనగర్, హస్మత్‌పేట, సమతానగర్ , బాలానగర్ డివిజన్ వినాయకనగర్, రాజీవ్‌గాంధీనగర్, ప్రశాంతినగర్ ఏరియాల్లో వారాంతపు సంతలు నిర్వహిస్తున్నారు. బాలానగర్ ప్రధాన రహదారి వెంట ఫుట్‌పాత్‌పై కొందరు కొబ్బరి బొండాలు, టైరు పంక్చర్ షాపులు, మధ్యాహ్న భోజనం దుకాణాలను నిర్వహిస్తున్నారు. చీకటి పడగానే ఖాళీ కొబ్బరి బొండాలు, తిన్న పేపర్ ప్లేట్లు, గ్లాసులు అక్కడే వదిలేస్తున్నారు.

## మహిళలకు శుభవార్త.. ఆధార్ కార్డు లేకున్నా ఉచిత ప్రయాణం..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుండి.. ఇది అనేక మంది మహిళలకు ఎంతో ఉపయోగకరంగా మారింది. ఈ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకో వాలంటే.. మహిళలు తమ గుర్తింపు కార్డును ఆర్టీసీ కండక్టర్ లేదా డ్రైవర్‌కు చూపించి జీరో టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఈ విషయంలో ప్రయాణికుల నుండి వచ్చిన సందేహాలకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఇటీవల ఒక స్పష్టతనిచ్చారు. ఒక నెటిజన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. ఉచిత ప్రయాణం కోసం కండక్టర్లకు కొన్ని ప్రత్యేక గుర్తింపు కార్డులను చూపించవచ్చని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి గుర్తింపు కార్డులను ప్రయాణానికి అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆధార్ కార్డు మాత్రమే తప్పనిసరి కాదని.. ఇతర అధికారిక గుర్తింపు పత్రాలను కూడా వినియోగించుకోవచ్చని ఆయన తెలియజేశారు. టికెట్ తీసుకోమంటే.. చంద్రబాబు వీడియో చూపించారు.. ఇదేందమ్మా?గతంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడానికి ఆధార్ కార్డును మాత్రమే గుర్తింపుగా అడిగేవారు. అయితే.. ఇప్పుడు ఓటర్ ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఇతర గుర్తింపు పత్రాలను కూడా అనుమతించడంతో.. ఆధార్ కార్డు లేని మహిళలకు ఇది ఎంతో ఉపశమనం కలిగించింది. అయితే.. మహిళలు ఏ గుర్తింపు కార్డు చూపించినా, వారు తెలంగాణ రాష్ట్రానికి చెందినవారై ఉండాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు. చేపట్టినప్పటి నుండి సంస్థలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆయన ఆర్టీసీ సేవలను మెరుగుపరచడం ద్వారా ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని అందించడానికి కృషి చేస్తున్నారు. సంస్థను లాభాల బాటలో నడిపించడం.. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఆయన ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాలను సాధించడానికి ఆర్టీసీ అనేక నూతన కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం తెలంగాణలోని మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చింది. ఇది వారి ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా.. వారి ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరిచింది.

## హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభం.. ప్రత్యేకతలు తెలిస్తే ఆశ్చర్యపోతారు




**హైదరాబాద్-నవభూమి:** భూకబ్జాలు, ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణల వంటి సమస్యలకు చెక్ పెట్టడం కోసం తెలంగాణ ప్రభుత్వం.. ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించింది. అదే హైడ్రా (హైదరాబాద్ విపత్తు స్పందన ఆస్తుల పర్యవేక్షణ పరిరక్షణ ఏజెన్సీ) అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఇక రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన హైడ్రాకు చట్టబద్ధత లేదన్న విమర్శలు రావడంతో.. ఏకంగా చట్టాన్ని సవరించి మరీ హైడ్రాకు చట్టబద్ధతను కల్పించారు. అంతేకాక హైడ్రాకు విస్తృత అధికారాలు కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. ఇక హైడ్రా పరిధిని మరింత విస్తరిస్తూ.. ఏకంగా ప్రత్యేక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. దాన్ని ఏర్పాటు చేసింది. నేడు మే 8, గురువారం నాడు దాన్ని ప్రారంభించనున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హైడ్రా ఆధ్వర్యంలోని పోలీసు స్టేషన్ నేడు అందుబాటులోకి రానున్నట్టు కమిషనర్ ఏ.వి.రంగనాథ్ వెల్లడించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు దీన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ పోలీస్ స్టేషన్ ప్రత్యేకంగా హైడ్రా సంస్థకు మద్దతుగా నిర్మించబడింది. రాణిగంజ్‌లోని బుద్ధభవన్ పక్కనున్న జీం2 భవనంలో ఈ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. 10,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు.

**తొలి ఎస్‌హెచ్‌ఓగా తిరుమల్**

హైడ్రా పోలీస్ స్టేషన్‌కు ఏసీపీ తిరుమల్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక ఈ స్టేషన్లో ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, 12 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 30 మంది కానిస్టేబుళు విధులు నిర్వహించనున్నారు. ఈ హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రత్యేకంగా చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూముల ఆక్రమణల కేసులపై దృష్టి సారించనుంది. ఇప్పటికే ఇతర పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన పలు భూకబ్జా కేసులను, నూతనంగా ఏర్పాటుకానున్న హైడ్రా పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసే అవకాశముంది. దీనివల్ల సంబంధిత వ్యవహారాలపై మరింత వేగంగా స్పందించేందుకు, నిర్భయంగా చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది.

**భారీగా వాహనాలు..**

డిజాస్టర్ , ఫైర్ విభాగాల మాదిరిగా, హైడ్రా కూడా స్వంతంగా కేసులు నమోదు చేయడం, దర్యాప్తు చేపట్టడం వంటి అధికారాలు కలిగి ఉండనుంది. ప్రత్యేకంగా నియామకాలు, నిపుణుల బృందంతో ఇతర పోలీస్ స్టేషన్లకు అతీతంగా పని చేయనుంది. ఇప్పటికే హైడ్రా విధుల నిర్వహణ కోసం సుమారు 70కి పైగా వాహనాలు అందజేయనున్నారని తెలుస్తోంది. వీటిలో 40 స్కార్పియోలు, 20 డీసీఎంలు, బైకులు, టిప్పర్లు వంటి రకరకాల వాహనాలు ఉన్నాయని.. వీటన్నింటిని హైడ్రా సేవల కోసం వినియోగించనున్నారని తెలుస్తోంది. ఈవాహనాలను ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదుగా స్టేషన్‌కు అప్పగించనున్నారు.

**ఆ 150 మందికి హైడ్రాలో స్థానం**

గతంలో పోలీసు ఉద్యోగాల భర్తీలో భాగంగా తక్కువ మార్కుల వల్ల పోలీస్ ఉద్యోగాలకు అర్హత కోల్పోయిన సుమారు 150 మందిని డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) ద్వారా హైడ్రాలోకి తీసుకున్నారు. వీరికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి, హైడ్రా కార్యకలాపాల్లో భాగం చేయనున్నారు. ప్రస్తుతం హైడ్రా పాతబస్తీలో కూడా కూల్చివేతలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ప్రత్యేక పోలీస్ స్టేషన్ అందుబాటులోకి వస్తే.. దీని సేవలు మరింత పెరగనున్నాయి.

## ఏపీ రాజధాని అమరావతి

**(1వపేజీ తరువాయి)** అమరావతికి చట్టబద్ధత కల్పించినట్టు అవుతుందని కేబినెట్ పేర్కొంది. క్యాపిటల్ అమరావతిని ఫ్రీ జోన్‌గా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు.

2014 పునర్విభజన చట్టంలో రాజధాని అమరాతి అని లేదని.. ఒకసారి పునర్విభజన చట్టంలో రాజధాని అమరావతి అని నిర్ణయిస్తే రాజధానికి చట్టబద్ధత కల్పించినట్లు అవుతుందని పలువురు న్యాయనిపుణులతో పాటు ఇటీవల సీఎం చంద్రబాబును కలిసిన రైతులు కూడా సూచించారు. ఈ క్రమంలో రాజధాని అమరావతిగా నిర్ణయించి కేబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించారు. 2014 పునర్విభజన చట్టాన్ని కేంద్రంలో ఉన్న ఉభయసభలు ఆమోదించాయి. అందువల్ల వాటికి చట్టసవరణ చేయాలి అంటే రాజ్యసభ, లోకసభ చేయాల్సి ఉండటంతో ఏపీ రాజధాని అమరావతి అని పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని తీర్మానంలో కేంద్రాన్ని అభ్యర్థించారు.

దీనికి సంబంధించి వెంటనే ఢిల్లీలోని ఎంపీలతో మాట్లాడి రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ తీర్మానాన్ని ఆమోదించేలా చూడాలని నిర్ణయించారు. అందువల్లే ఈరోజే కేబినెట్‌లో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. దీనితో పాటు మరో అంశంపై కూడా ఏపీ కేబినెట్‌లో చర్చించారు. ఏపీలో వివిధ సంస్థలకు భూములు కేటాయింపు, రాజధాని అమరావతిలో ఇటీవల కాలంలో సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో భూముల కేటాయింపుపై ఈ సమావేశంలో చర్చించారు. అలాగే గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని మంత్రులకు సీఎం సూచించారు. ఈ ప్రాజెక్ట్ వలన ఎంతో ఉపయోగం ఉందని మంత్రులకు ముఖ్యమంత్రి వివరించారు.

**ఆపరేషన్ సిందూర్‌కు అభినందనలు**

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ఏపీ కేబినెట్ అభినందనలు తెలియజేసింది. సిందూర్ అనే పేరుతో అందరి సెంటిమెంట్‌ను టచ్ చేశారని ఈ సందర్భంగా సీఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు పేర్లు పెట్టే సమయం లో అందరికీ దగ్గరయ్యేలా పేర్లు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## ఏపీలో ఉద్యోగాల జాతర

**(1వపేజీ తరువాయి)** అంతర్జాతీయ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్టు చేశారు. 'ఆంధ్రప్రదేశ్‌లో ఎల్జీ నూతన ఉపకరణాల తయారీ కేంద్రం ఏర్పాటు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. రూ. 5800 కోట్ల పెట్టుబడి 2500పైగా ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగాలు శ్రీ సిటీలో రానున్నాయి. ఎల్జీ గ్లోబల్ దాని అనుబంధ సంస్థలు ఏపీని అంతర్జాతీయ తయారీ హబ్‌గా రూపొందిస్తున్నాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ తరపున నూటికి నూరు శాతం ప్రోత్సాహకం అందుకుంటూ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిలో నూతన అధ్యాయాన్ని లిఖించనుంది' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

కాగా.. తిరుపతిలో శ్రీసిటీలో మంత్రి లోకేష్ చేతుల మీదుగా ఎల్జీ పరిశ్రమకు భూమి పూజ జరిగింది. ప్రధాన యూనిట్‌తో పాటు రూ. 839 కోట్ల వ్యయంతో మరో ఐదు అనుబంధ యూనిట్లను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాబోయే ఆరేళ్లలో వివిధ దశల్లో సుమారు రూ. 5001 కోట్ల పెట్టుబడులు పెట్టాలని, దాని ద్వారా 2000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని ఎల్జీ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ యూనిట్లలో ప్రధానంగా ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండిషనర్లతో పాటు ఇతర అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి చేయనుంది ఎల్జీ. భూమి పూజ అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. రూ. 5,000 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎల్జీ పరిశ్రమ.. ఏపీకి మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందన్నారు. ఏపీ ఆర్థిక చరిత్రలో ఇది నిలిచిపోయే అంశమన్నారు. ఎల్జీ తమ సిస్టర్ సంస్థలను కూడా ఏర్పాటు చేసి ఏపీలో ఎల్జీ సిటీ ఏర్పడేలా చేయాలని ఆకాంక్షించారు. తిరుపతిలో అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యేలు ఆదిమూలం, సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, థామస్ తదితరులు పాల్గొన్నారు.

## పాక్ పన్నాగాలు

**(1వపేజీ తరువాయి)** దాడులు నిర్వహించిన ఒక రోజు తర్వాత భారత్ పై సైనిక చర్యకు పాక్ ప్రయత్నించడం గమనార్హం. ఈ సందర్భంగా భారత్ ధ్వంసం చేసిన పాక్ డ్రోన్లు, క్షిపణుల శిథిలాలను సేకరిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. మరోపక్క నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ జరిపిన భారీ ఫిరంగి, మోర్టార్ దాడుల్లో ముగ్గురు మహిళలు, ఐదుగురు పిల్లలు సహా 16 మంది పౌరులు మరణించారని ప్రభుత్వం తెలిపింది. ఇక్కడ కూడా పాక్ మోర్టార్, ఫిరంగ్ కాల్పులను ఆపడానికి భారత్ స్పందించిందని ఒక ప్రకటనలో తెలిపింది! %ూశ్రీంశీ =ఝు౧% - అమెరికా వ్యాక్సిన్ చీఫ్‌గా వినాయక్ అమృత్ సర్ పరిసరాల్లో మిస్సైల్ శకలాలు!: పంజాబ్ లోని అమృత్ సర్ పరిసరాల్లో మిస్సైల్ శకలాలు లభ్యం కావడం కలకం రేపింది. అయితే... 15 నగరల్లో పాక్ దాడులకు యత్నించిన నేపథ్యంలోనే ఇది జరిగింది. ఈ మిస్సైల్ ను భారత్ గాల్లోనే ధ్వంసం చేసింది. యాంటీ మిస్సైల్ వ్యవస్థ ద్వారా పాక్ ప్రయత్నాలను భారత్ సక్సెస్ ఫుల్ గా అడ్డుకుంది. ఖాగా పంజాబ్ లో హైఅలర్ట్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే!

## హైడ్రా అంటే కొందరికి కడుపు మంట

**(1వపేజీ తరువాయి)** పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మీతోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## సరిహద్దుల్లో రక్తపుటేర్లు..

**(1వపేజీ తరువాయి)** జరిగాయి. ఈ దుర్ఘటనలో ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఇద్దరు గ్రౌహౌండ్స్ జవాన్ల పరిస్థితి విషమంగా ఉంది. మృతులు %=ూ×% సుదీర్, సందీప్, పవన్ కల్యాణ్‌గా గుర్తించారు. వీరంతా 25 ఏళ్ల లోపు వారే కావడం గమనార్హం. కాగా, ఈ ఎన్‌కౌంటర్‌లో చంద్రన్నతో సహా 8 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

## అజార్ హతం!

**(1వపేజీ తరువాయి)** బహావల్పూర్.. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటిగా చెబుతారు. ఇందులో భాగంగానే... జైషే మహ్మద్ జామియా మసీద్ ఉన్న సుభాన్ అల్లా కాంప్లెక్స్ పై భారత్ క్షిపణులు దాడి చేశాయి. స్థానికంగా దీన్ని ఉస్మాన్ ఓ అలీ క్యాంపస్ అని పిలుస్తారు. ఇది గరిష్టంగా దెబ్బతిందనే విషయాన్ని పలు దృశ్యాలు కన్ఫాం చేశాయి. ఈ దాడిలోనే అబ్దుల్ రవూఫ్ అజార్ తీవ్రంగా గాయపడ్డాడని.. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని స్థానిక మీడియా నివేదించింది!

## రంగంలోకి ఈడీ

**(1వపేజీ తరువాయి)** తీసుకుని మద్యం కుంభకోణానికి సంబంధించి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది.

అలాగే ఈ కేసులో మరికొన్ని అరెస్ట్‌లు కూడా జరిగాయి. ఈ కేసుకు సంబంధించి పలువురికి నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు వారిని విచారించారు. లిక్కర్ స్కాం కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీ తమకు మధ్యంతర రక్షణ కల్పించాలని ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టులను కోరినప్పటికీ వారికి నిరాశే ఎదురైంది.

## నోట్ల కట్టల జడ్జిపై చర్యలు

**(1వపేజీ తరువాయి)** రాష్ట్రపతి, ప్రధానికి ఇవాళ సీజే లేఖ రాసినట్లు సుప్రీంకోర్టు ప్రకటనలో తెలిపింది. అయితే ఈ కమిటీ తమ నివేదికలో ఏ సిఫార్సు చేసిందనే వివరాలు బయటికి రాలేదు. అయితే జస్టిస్ వర్మను తొలగించడానికి మాత్రం ప్రక్రియ ప్రారంభించాలని ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్సు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. సీజేఐ సిఫార్సు మేరకు కేంద్రం త్వరలో జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు పార్లమెంటులో తీర్మానం ప్రవేశపెట్టే అవకాశముంది.

## ఏసీబీ కేసు కొట్టివేత

**హైదరాబాద్-నవభూమి:** విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. భద్రత పరికరాల కొనుగోలు టెండర్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై వైసీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నమోదు చేసిన కేసును, దాని ఆధారంగా విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఏసీబీ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని తేల్చిచెప్పిన ఉన్నత న్యాయస్థానం, ఆ అభియోగాలు న్యాయవిచారణలో నిలబడవని స్పష్టం చేసింది. అస్పష్టమైన, నిరాధారమైన ఆరోపణలు చేశారని కోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. ఈ కేసులో పిటిషనర్ దిగువ కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సిన అవసరమే లేదని హైకోర్టు పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ బుధవారం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చారు. %ూశ్రీంశీ =ఝు౧% - వైసీపీ లిక్కర్ స్కామ్.. హైకోర్టు సంచలన తీర్పు నిఘా విభాగాధిపతిగా పనిచేసిన సమయంలో భద్రత పరికరాల కొనుగోలు టెండర్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలతో 2021 మార్చిలో ఏసీబీ ఏబీ వెంకటేశ్వరరావుపై కేసు నమోదు చేసింది. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన 2022లో హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.

## మళ్లీ పాదయాత్ర?

**(1వపేజీ తరువాయి)** పాదయాత్రకు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య పరాజయం తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారించారు. పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా, భవిష్యత్తులో మరోసారి పాదయాత్ర చేసే ఆలోచనలో ఉన్నట్లు వెల్లడించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 5 వేల కిలోమీటర్ల పాదయాత్ర జగన్ ఈసారి తలపెట్టబోయే పాదయాత్ర గతంలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో చేపట్టిన పాదయాత్ర కన్నా చాలా పెద్దది. గతంలో సుమారు 3 వేల కిలోమీటర్లు నడిస్తే, ఇప్పుడు ఏకంగా 5 వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించే ప్రణాళిక ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ యాత్ర వెంటనే కాకుండా 2027లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించడమే ఈ యాత్ర యొక్క అంతిమ లక్ష్యమని ఆయన పరోక్షంగా సంకేతాలిచ్చారు. %ూశ్రీంశీ =ఝు౧% - ఎజెండా ప్రకారం కామెంట్రీ.. క్రికెట్ జర్నలిజం..రోహిత్ నిప్పులు - 2026 ప్లీనరీలో వ్యూహ ప్రకటన పాదయాత్ర ప్రణాళికతో పాటు, వచ్చే ఏడాది (2026) పార్టీ ప్లీనరీని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు జగన్ తెలిపారు. ఈ ప్లీనరీలోనే పాదయాత్రకు సంబంధించిన పూర్తి వివరాలు, పార్టీ రాజకీయ వ్యూహాలను ప్రకటిస్తామని ఆయన చెప్పారు. ఇది పార్టీ శ్రేణులకు ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేసి, భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం చేసే ప్రయత్నంగా కనిపిస్తోంది. - కూటమి ప్రభుత్వంపై ధీమా లేదన్న జగన్ ప్రస్తుత టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాదని జగన్ తన పార్టీ నేతల సమావేశంలో ధీమా వ్యక్తం చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పుడు హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగించారని, అప్పుడే తాను పాదయాత్ర చేసి ప్రజలకు భరోసా ఇవ్వడం వల్లే 2019లో గెలుపు సాధ్యమైందని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబు హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నారని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని శ్రేణులకు సూచించారు. %ూశ్రీంశీ =ఝు౧% - బాబు పాటనే అందుకుంటున్న జగన్...నమ్మొచ్చా ? - పార్టీ యంత్రాంగం బలోపేతంపై దృష్టి కేవలం పాదయాత్ర ప్రణాళికతో ఆగకుండా, పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేసే పని కూడా జగన్ ప్రారంభించారు.



# ఇండోపాక్ ఉద్రిక్తతలు.. డ్రోన్ల వినియోగంపై నిషేధం

**లేహ్-నవభూమి:**లడాక్ కేంద్ర పాలిత ప్రాంతంలో డ్రోన్లు, యూఏవీలపై నిషేధం విధించారు. డ్రోన్లను దుర్వినియోగం చేసే అవకాశాలు ఉన్నాయని, జాతి వ్యతిరేకులు వాటిని తప్పుగా వాడే ఛాన్సు ఉందని అధికారులు హెచ్చరించారు. స్థానికులు, పర్యాటకులు, ప్రైవేటు వ్యక్తులు డ్రోన్లు ఎగురవేయరాదు అని లేహ్ జిల్లా మెజిస్ట్రేట్ సంతోష్ సుఖదేవ్ తన ఆదేశాల్లో తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఆ ఆదేశాలను ఉల్లంఘిస్తే, న్యాయపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆయన వెల్లడించారు. ప్రజల రక్షణ,



భద్రత దృష్ట్యా ఈ ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలను భారత రక్షణ దళాలు ధ్వంసం చేసిన తర్వాత స్థానిక ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. భారతీయ నాగరిక సురక్షా సంహితలోని సెక్షన్ 163 ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ప్రభుత్వం పేర్కొన్నది. డ్రోన్ల కదలికలు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారాన్ని ఇవ్వాలని ఆదేశాల్లో చెప్పారు. విమానాలు రద్దు కావడం వల్ల చిక్కుకుపోయిన టూరిస్టులకు బస ఏర్పాట్లు కల్పించనున్నట్లు తెలిపారు.

# బంగారం కరిగిస్తుండగా పేలిన గ్యాస్ సిలిండర్



**న్యూఢిల్లీ-నవభూమి:**రాజస్థాన్‌లోని ఓ బంగారం దుకాణంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలింది. అయితే ఈ దుకాణం ఐదు అంతస్తుల భవనంలో ఉండగా.. పేలుడు ధాటికి భవనం మొత్తం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో అందులో ఉన్న వారంతా శిథిలాల కింద పడి చిక్కుకున్నారు. ఇప్పటికే ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా.. మరెంతో మంది తీవ్రంగా గాయపడ్డారు. విషయం గుర్తించిన పోలీసులు, రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇంకా శిథిలాల కిందే మరికొంత మంది చిక్కుకుని ఉండగా.. వారిని సురక్షితంగా బయటకు తీసుకు వచ్చేందుకు విపరీతంగా కష్టపడుతున్నారు.రాజస్థాన్ బికనేర్‌లోని సోని మార్కెట్‌లో ఓ ఐదు అంతస్తుల భవనం ఉంది. అయితే కింద కొన్ని షెటర్లు ఉండగా.. అందులో బంగారం దుకాణాలను నడిపిస్తున్నారు. పైఅంతస్తుల్లో మాత్రం పలు కుటుంబాలు అద్దెకు ఉంటున్నాయి. అయితే ఎప్పటిలాగే బంగారం దుకాణాదారు.. తన వద్దకు వచ్చిన వారికి ఆభరణాలు చేసిస్తున్నాడు. ముఖ్యంగా ఈరోజు కొందరు రాగా.. వారు తెచ్చిన బంగారాన్ని కరిగించేందుకు తన వద్ద ఉన్న చిన్న గ్యాస్ సిలిండర్‌ను ముట్టించాడు. అలా బంగారాన్ని కరిగిస్తున్న సమయంలోనే ఒక్కసారిగా.. ఆ గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఆ ఒక్క దుకాణం మాత్రమే కాక.. ఐదు అంతస్తుల భవనం కుప్పకూలిపోయింది. ఒక్కసారిగా బిల్డింగ్ మొత్తం పడిపోగా.. స్థానికులంతా పరుగు పరుగున అక్కడకు చేరుకున్నారు. పోలీసులు, అంబులెన్సు సిబ్బందికి సమాచారం అందించి.. శిథిలాల కింద చిక్కుకున్న వారికి సాయం అందించే ప్రయత్నం చేశారు. అయితే ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు మొత్తంగా 8 మంది ప్రాణాలు కోల్పోగా.. మరెంతో మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులతో పాటు అగ్నిమాపక సిబ్బంది, ఇతర రెస్క్యూ బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని క్షేమంగా బయటకు తీసుకు వచ్చేందుకు కష్ట పడుతున్నారు. అలాగే క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా బీజీఎం ఆస్పత్రికి తరలించారు.ప్రమాద విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ నమ్రతా, ఎస్పీ కవేంద్ర సాగర్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్షణా చర్యలను దగ్గరుండి మరీ పర్యవేక్షించారు. అయితే ప్రాథమిక విచారణలో భాగంగా.. బంగారం దుకాణాదారుడు చిన్న సిలిండర్‌కు బదులుగా.. గృహ వినియోగానికి ఉపయోగించే సిలిండర్‌ను వాడినట్లు గుర్తించారు. దాని వల్లే ఇంత పెద్ద మొత్తంలో ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. ఈ ఘటనలో చనిపోయింది ఎవరు, ఎంత మందికి గాయాలు అయ్యాయి, వారంతా ఎవరనేది ఇంకా తెలియాల్సి ఉంది.

## భారత్, బంగ్లాదేశ్ సరిహద్దులో.. అనుమానాస్పద డ్రోన్ సంచారం



**గౌహతి:-నవభూమి:** భారత్, బంగ్లాదేశ్ సరిహద్దులో అనుమానాస్పద డ్రోన్ సంచరించింది. చైనా తయారీ డ్రోన్ కలకలం రేపింది. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించారు. ఆ డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సరిహద్దు దాటి వచ్చినట్లు అనుమానిస్తున్నారు. అస్సాంలోని శ్రీభూమి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం సాయంత్రం భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలోని చోరాకురి ప్రాంతంలో అనుమానాస్పద డ్రోన్ సంచరించింది. ఒక ఇంటి పైభాగంలో ఎగురుతున్న నల్ల రంగు డ్రోన్‌ను గుర్తించిన స్థానికులు ఆందోళన చెందారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు.


కాగా, పోలీసులు వెంటనే స్పందించారు. అక్కడకు చేరుకుని ఆ డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మేడ్ ఇన్ చైనా అని డ్రోన్‌పై ఉన్నట్లు గుర్తించారు. దేశ సరిహద్దు దాటి వచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న చైనా డ్రోన్‌ను విశ్లేషిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమైన తరుణంలో ఈ సంఘటన జరుగడం కలకలం రేపింది.

## పాక్‌తో యుద్ధాన్ని ఆశించడం లేదు: శశిథరూర్




**తిరువనంతపురం-నవభూమి:**పాకిస్తాన్‌పై యుద్ధం మొదలుపెట్టడానికి భారత్‌కు ఆసక్తి లేదని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్(తెలిపారు. కానీ ఒకవేళ పౌరులపైనా, సైనికులపైనా లేక ప్రభుత్వ కార్యాలయాలపైన దాయాది దేశం దాడి చేస్తే అప్పుడు బలంగా తిప్పికొడుతామని ఆయన అన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారని, దానికి తగినట్లు బదులు ఇచ్చామన్నారు. ఉగ్రవాదుల బేస్ క్యాంప్‌ను టార్గెట్ చేసి, సాధారణ పౌరుల్ని ఇబ్బంది పెట్టకుండా దాడి చేశామన్నారు. పూంచ్ వద్ద పాకిస్థాన్ చేస్తున్న ఫైరింగ్‌లో 15 మంది మృతిచెందారని, 59 మంది గాయపడ్డారని, మన దళాలు వాటిని తిప్పికొడుతున్నాయని శశిథరూర్ తెలిపారు.

## సలాల్ డ్యామ్ నుంచి పాకిస్థాన్‌కు స్వల్పంగా నీటి విడుదల..




**న్యూఢిల్లీ-నవభూమి:**భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు ఇవాళ మరింత ఉధృతమయ్యాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి సరిహద్దుల్లో పాకిస్థాన్ రెండు రోజులుగా కవ్వింపు దాడులకు పాల్పడుతోంది. దాంతో భారత్ ప్రతిదాడికి దిగింది. పాకిస్థాన్‌లోని రావల్పిండి లాహోర్ ఇస్లామాబాద్ సహా పలు ప్రాంతాలపై డ్రోన్ లతో విరుచుకుపడింది.అంతకుముందు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మొదలయ్యాయి. దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌లోనే శిక్షణ పొందారనే సమాచారం అందడంతో.. భారత్ ప్రతిచర్యలకు ఉపక్రమించింది. ఎగుమతి, దిగుమతులను నిలిపేసింది. గగనతలాన్ని మూసేసింది. సింధూ జలాలను కట్టడి చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులకు పాల్పడింది. దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులను హతమార్చింది.ఈ క్రమంలో ఇవాళ రియాసీలో చీనాబ్ నదిపై నిర్మించిన సలాల్ డ్యామ్ నుంచి స్వల్పంగా పాకిస్థాన్‌కు నీటిని విడుదల చేశారు. మొత్తం మూడు గేట్ల నుంచి దిగువకు నీరు వెళ్తోంది. సలాల్ డ్యామ్ నుంచి నీరు దిగువకు వెళ్తున్న దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

## స్వగ్రామానికి జవాన్ దినేశ్ కుమార్ పార్థివదేహం



**న్యూఢిల్లీ-నవభూమి:**పాకిస్థాన్ సరిహద్దుల్లో అమరుడైన భారత జవాన్ లాన్స్ నాయక్ దినేశ్ కుమార్ పార్థివదేహం స్వగ్రామానికి చేరుకుంది. ఆర్మీ వాహనంలో దినేశ్ కుమార్ పార్థివ దేహాన్ని హర్యానా లోని పల్వాల్ కు తీసుకొచ్చారు. ఆ సమయంలో దినేశ్ కుమార్‌ను చూసేందుకు జనం భారీ సంఖ్యలో వచ్చారు. యువకులు దినేశ్ పార్థివదేహాన్ని తీసుకొచ్చిన వాహనం వెంట బైకులపై ర్యాలీగా తరలివచ్చారు.ఈ నెల 7న ఉదయం పాకిస్థాన్ సైనికులు నియంత్రణ రేఖ వెంబడి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించారు. ఒక్కసారిగా భారత సైన్యంపై కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిని భారత జవాన్‌లు తిప్పికొట్టారు. దాంతో పాక్ సైనికులు పారిపోయారు. అయితే ఈ కాల్పుల్లో లాన్స్ నాయక్ దినేశ్ కుమార్ ప్రాణాలు కోల్పోయారు. ఆయనకు సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## ఎలాంటి సైనిక దాడికైనా.. భారత్ గట్టిగా బదులిస్తుంది: ఎస్ జైశంకర్



**న్యూఢిల్లీ-నవభూమి:**ఎలాంటి సైనిక దాడి జరిగినా భారత్ గట్టిగా బదులిస్తుందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ (%ూ జీుఅంష్ట్రుఅనిుతీ%) తెలిపారు. అయితే పాకిస్థాన్‌తో పరిస్థితిని మరింత తీవ్రతరం చేయాలనే ఉద్దేశం భారత్‌కు లేదన్నారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ తరుణంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి బుధవారం అర్ధరాత్రి ఢిల్లీ చేరుకున్నారు. గురువారం కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆయనతో సమావేశమయ్యారు. అనాగరికమైన పహల్గామ్ ఉగ్రదాడి కారణంగా భారత సరిహద్దుల్లో ఉన్న ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేయాల్సి వచ్చిందని వివరించారు.కాగా, సరిహద్దు ఉగ్రవాదాన్ని నిర్మూలించడమే భారత్ లక్ష్యమని ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో పరిస్థితిని మరింత తీవ్రం చేయడం తమ ఉద్దేశం కాదని అన్నారు. అయితే తమ దేశంపై సైనిక దాడులు జరిగితే, దానికి చాలా దృఢమైన ప్రతిస్పందన ఎదురవుతుందని పాక్‌ను హెచ్చరించారు. పొరుగుదేశమైన పాకిస్థాన్, భారత్ మధ్య నెలకొన్న పరిస్థితుల గురించి ఇరాన్‌కు మంచి అవగాహన ఉందన్నారు.

# భారత్‌లోని 15 నగరాలను టార్గెట్ చేసిన పాకిస్థాన్




**జమ్ము కశ్మీర్:నవభూమి:**పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసింది. బుధవారం రోజు ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను మీడియా ముందు పెట్టిన కేంద్ర ప్రభుత్వం.. తాము కేవలం ఉగ్రస్థావరాలపైనే దాడులు చేసినట్లు స్పష్టం చేసింది. ఎలాంటి సైనిక, పౌర స్థావరాలకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు కూడా వెల్లడించింది. అలాగే దీనికి పాక్ ప్రతీకారం తీర్చుకోవచ్చని.. ఎలాంటి ప్రతిచర్య జరిపినా తాము ఎదుర్కోవ డానికి సిద్ధం అంటూ వెల్లడిం చింది. ఈక్రమంలోనే పాకిస్థాన్ బుధవారం రోజు రాత్రి నుంచి గురువారం రోజు ఉదయం వరకు దాడులు చేస్తూనే వచ్చింది. ముఖ్యంగా 15 ప్రాంతాలే లక్ష్యంగా డ్రోన్, క్షిపణి దాడులు చేసింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లుధియానా, ఆదంపూర్, బటిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, ఉత్తర్లై, భుజ్ తదిర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు ప్రయత్నాలు చేసింది. అయితే వీటిని భారత్ యాంటీ డ్రోన్ గ్రిడ్, వాయు రక్షణ వ్యవస్థలతో సమర్థ వంతంగా నిర్వీర్యం చేసినట్లు వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి రక్షణ శాఖ సేకరిస్తున్నట్లు కూడా చెప్పింది.

మరోవైపు వీటిని అడ్డుకుని నిలిచేందుకు భారత్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్లను లక్ష్యంగా చేసుకుని దాడి చేసింది. ఈక్రమంలోనే లాహోర్‌లోని ఒక వాయు రక్షణ వ్యవస్థను నిర్వీర్యం చేసినట్లు విశ్వసనీయ సమాచారం బయటకు వచ్చింది. మరోవైపు పాకిస్థాన్ ఎల్ఓసీ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూనే వస్తోంది. గత 14 రోజులుగా మోర్టార్లు, భారీ కాలిబర్ ఆర్టిల్లరీతో కాల్పులు జరుపుతోంది. ఫలితంగా 16 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ముగ్గురు మహిళలు, ఐదుగురు పిల్లలు కూడా ఉన్నారు.

ఈసందర్భంగానే భారత సర్కారు మోర్టార్, ఆర్టిల్లరీ కాల్పులను నిలిపి వేసేందుకు ప్రతి చర్యలు తీసుకుంటోంది. భారత సాయుధ దళాలు పరిస్థితిని మరింత ఉద్రిక్తతకు దారితీయకుండా నియంత్రణలో ఉంచేందుకు కట్టుబడి ఉన్నాయని ప్రకటించింది. పాకిస్తాన్ సైన్యం కూడా అదే విధంగా వ్యవహరిస్తే శాంతి సాధ్యం అవుతుందని భారత ప్రభుత్వం పేర్కొంది.

# బలూచిస్థాన్‌లో చరిత్రాత్మక హిందూ ఆలయం

## 51 శక్తి పీఠాల్లో ఒకటైన హింగ్లాజ్ మాత మందిరం విశేషాలివే..!



**న్యూఢిల్లీ-నవభూమి:**ముస్లిం దేశమైన పాకిస్థాన్‌లో హిందువులు మైనారిటీలు. కానీ అక్కడ కూడా కొన్ని హిందూ దేవాలయాలు ఉన్నాయి. వాటిల్లో కొన్ని ఆలయాలు పురాణాలు, చరిత్రపరంగా ఎంతో ప్రాధాన్యత, ప్రాముఖ్యత సంపాదించుకున్నాయి. ఆకోవకు చెందినదే హింగ్లాజ్ మాతా ఆలయం. అయితే ఇప్పుడు ఈ గుడి పేరు ఇంటర్నెట్‌ని షేక్ చేస్తోంది. బలూచిస్థాన్ వ్యక్తి ఒకరు హింగ్లాజ్ ఆలయం గురించి ఆసక్తికర ట్వీట్ చేశారు. ఆ వివర్నాల..మీర్ యార్ బలోచ్ అనే బలూచిస్థాన్ వ్యక్తి.. తాజాగా హింగ్లాజ్ మాత ఆలయానికి సంబంధించిన ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. హిందూ సోదర సోదరీమణులు ఈ ఆలయాన్ని సందర్శించాలంటూ పెద్ద ఎత్తున తన వ్యక్తిగతంగా సందేశాలు పంపిస్తున్నారని ఆయన చెప్పుకొచ్చారు. 'బలూచిస్థాన్‌లోని హింగ్లాజ్ మందిరాన్ని సందర్శించాలనేది 80 ఏళ్ల మా తండ్రి చివరి కోరిక' అని ఒకరు నాతో చెప్పారు. హింగ్లాజ్ మాతా మందిరం సేఫ్ హ్యాండ్స్‌లో ఉందని నేను భరోసా ఇస్తున్నా. మీరు త్వరలోనే ఈ ఆలయాన్ని సందర్శించొచ్చు, మేం మీకు ఆతిథ్యం ఇస్తాం అని మీర్ యార్ ఎక్స్‌లో పోస్టు చేశారు.అయితే త్వరలోనే బలూచిస్థాన్ స్వతంత్ర దేశంగా మారుతుందని.. అప్పుడు హిందువులంతా వచ్చి ఆలయాన్ని సందర్శించుకోవచ్చని సదరు వ్యక్తి ట్వీట్ సారాంశం. అందుకు తగ్గట్టుగానే ప్రస్తుతం బలూచిస్థాన్‌లో పరిస్థితులు ఉన్నాయి. బలూచిస్థాన్‌లోనిబలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి సాయుధ వేర్పాటవాద గ్రూప్‌లు.. పాకిస్తాన్ సైన్యంపై తరచూ దాడులు చేస్తున్నారు.ఇక తాజాగా భారత సైన్యం "ఆపరేషన్ సిందూర్" చేపట్టి పాక్‌లోని ఉగ్ర శిబిరాలపై దాడులు చేసిన సమయంలోనే బీఎల్ఏ రెండు భారీ దాడులు చేసిన పాక్ సైన్యంలో 14 మందిని హతమార్చింది. అంతేకాక బలూచిస్థాన్‌లో ప్రజలు అక్కడ ప్రభుత్వ ఆఫీసులు, భవనాలు, స్మారక చిహ్నాలపై ఉన్న పాకిస్థాన్ జెండాలను తొలగించి.. వాటి స్థానంలో ప్రత్యేక బలోచ్ జెండాలను ఎగురవేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**హింగ్లాజ్ మాత ఆలయ చరిత్ర..**

దేవి పురాణం ప్రకారం మొత్తం 51 శక్తి పీఠాలుండగా.. వాటిల్లో కొన్ని భారతదేశం వెలుపల కూడా ఉన్నాయి. వాటిల్లో హింగ్లాజ్ మాతా ఆలయం కూడా ఉంది. ఈ గుడిబలోచిస్తాన్ రాష్ట్రంలో హింగోల్ నదీ తీరంలో ఉంది. హింగ్లాజ్ ఆలయం.. భారతదేశం వెలుపల ఉన్న హిందూ దేవాలయం మాత్రమే కాక ప్రపంచంలోని ఐదు పురాతన హిందూ ఆలయాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. హింగ్లాజ్ మాత పండుగ ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివరి వారంలో ప్రారంభమై, మూడు రోజుల పాటు జరుగుతుంది. లక్షలాది మంది హిందువులు ఈ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుంటారు. ఇక మూడు రోజుల పాటు సాగే హింగ్లాజ్ మాత పండుగలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఆ అమ్మని పూజిస్తే.. కోరిన కోర్కెలు నెరవేరుతాయని.. పైగా చేసిన పాపలన్ని తొలగిపోతాయని భక్తులు బలంగా నమ్ముతారు.

# యుద్ధానికి సర్వసన్నద్ధం.. 3 రాష్ట్రాల్లో హై అలర్ట్



**జమ్ము కశ్మీర్:నవభూమి:**పహల్గాంలో ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మంగళవారం అర్ధరాత్రి పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు చేయగా.. 70 మంది వరకు ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అయితే భారత్ చేసిన ఈ దాడికి ప్రతిదాడి చేస్తామని ఇప్పటికే పాక్ ప్రకటించగా... ఇండియా అప్రమత్తం అయింది. ముఖ్యంగా పాకిస్థాన్ తీరం వెంబడి ఉన్న మూడు రాష్ట్రాల్లో హైఅలర్ట్ ప్రకటించింది. స్థానిక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి మరీ పెద్ద ఎత్తున గస్తీ కాస్తోంది. అలాగే పాక్ చేసే ఏ దాడినైనా సరే తప్పికొట్టేందుకు కావాల్సిన ఆయుధాలను కూడా సిద్ధం చేసుకుంది.కశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్థాన్ సైన్యం కాల్పులు తెగబడుతుండగా.. భారత్ కూడా దీటుగా బదులిస్తోంది. కశ్మీర్‌తోపాటు పాకిస్థాన్‌తో సరిహద్దు పంచుకుంటున్న రాజస్థాన్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల్లో హైఅలర్ట్ ప్రకటించింది. పాకిస్థాన్‌తో పంజాబ్ 532 కిలోమీటర్ల అంతర్జాతీయ సరిహద్దును పంచుకుంటోంది. ఈ రాష్ట్రంలో ఫస్ట్ ప్రయారిటీ అలర్ట్ జారీ చేశారు. పంజాబ్‌లోని సరిహద్దు ప్రాంతాల ప్రజలను ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అలాగే రాజస్థాన్‌లో 1037 కిలోమీటర్లు ఉన్న పాకిస్థాన్ సరిహద్దును సైతం సీల్ చేశారు. ఎవరైనా అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించినా, ఏమైనా చేసినా వెంటనే కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు.రాజస్థాన్‌లోనూ కూడా స్థానిక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు గస్తీని ముమ్మరం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు గుమికూడవద్దని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. భారత వాయుసేన కూడా పాక్ దాడులను తిప్పికొట్టేందుకు సర్వం సిద్ధం చేసుకుంది. మే 9 వరకు జోధ్‌పూర్, బికనీర్, కిషన్‌ఘర్ విమానాశ్రయాలను మూసి వేసి.. గంగా నగర్ నుంచి రాణ్ ఆఫ్ కచ్ వరకు సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాలు ఎయిర్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. అలాగే మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను కూడా యాక్టివేట్ చేశారు.అంతేకాకుండా బికనీర్, శ్రీ గంగానగర్, జైసల్మేర్, బర్మేర్ జిల్లాల్లో పాఠశాలలను మూసివేసి, పరీక్షలను సైతం వాయిదా వేశారు. ఆర్మీ, పోలీసులు, రైల్వే ఉద్యోగుల సెలవులను రద్దు చేయడంతో పాటు.. ఇప్పటికే సెలవుల్లో ఉన్న వారిని తిరిగి రప్పిస్తున్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు సైతం సెలవులను రద్దు చేసుకుని ప్రధాన కార్యాలయాల్లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులు రక్తం, అత్యవసర మందులను నిల్వ చేసుకోవాలని సూచించారు.మరోవైపు ప్రజలంతా సైన్యానికి సహకరించాలని.. స్థానిక అధికారులు సైతం సైన్యంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ క్రమంలోనే జైసల్మేర్, జోధ్‌పూర్‌లో అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు పూర్తిగా లైట్లను ఆర్పివేయాలని ఆదేశించారు. ఇలా చేయడం వల్ల శత్రుదేశం వైమానిక దాడులకు పాల్పడటం కష్టతరం అవుతుందని చెబుతున్నారు.

## ఎనిమిదేళ్ల బాలుడ్ని కిడ్నాప్ చేసి హత్య.. మృతదేహాన్ని చెరువులో పడేసిన పొరుగు వ్యక్తి



**బెంగళూరు-నవభూమి:**పొరుగింటి వారితో కక్ష పెంచుకున్న ఒక వ్యక్తి దారుణానికి పాల్పడ్డాడు. ఎనిమిదేళ్ల బాలుడ్ని కిడ్నాప్ చేసి హత్య చేశాడు. మృతదేహాన్ని చెరువులో పడేశాడు. బాలుడి మిస్సింగ్‌పై ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. చివరకు నిందితుడ్ని గుర్తించి అరెస్ట్ చేశారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. పరప్పన అగ్రహార ప్రాంతానికి చెందిన 8 ఏళ్ల బాలుడు బుధవారం ఉదయం అదృశ్యమయ్యాడు. బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. %కాగా, అదే రోజున రాయసంద్ర సరస్సులో సంచిలో ఉంచి పడేసిన బాలుడి మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. మృతుడ్ని అదృశ్యమైన బాలుడు రామానంద్‌గా గుర్తించారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు.మరోవైపు సాంకేతిక ఆధారాలతో పొరుగున నివసించే 36 ఏళ్ల చందేశ్వర్ మాటూర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని ప్రశ్నించగా బాలుడి కుటుంబంతో వివాదం కారణంగా ఏర్పడిన ద్వేషం వల్ల కిడ్నాప్ చేసి హత్య చేసినట్లు చెప్పాడు. అనంతరం బాలుడి మృతదేహాన్ని సంచిలో కుక్కి రాయసంద్ర సరస్సులో పడేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో చందేశ్వర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.కాగా, నిందితుడు, ఫిర్యాదుదారుడి కుటుంబాలు బీహార్‌కు చెందిన వారని పోలీస్ అధికారులు తెలిపారు. పురుషులు సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తుండగా, మహిళలు సమీపంలోని అపార్ట్‌మెంట్లలో వంటవారిగా పనిచేస్తున్నారని చెప్పారు. బాలుడి హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## పాక్‌కు గట్టి షాక్.. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసిన భారత్




**న్యూఢిల్లీ-నవభూమి:**పొరుగుదేశం పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టి షాకిచ్చింది. పాక్ గగనతల రక్షణ వ్యవస్థలపై భారత సైన్యం విరుచుకుపడింది. ప్రతీకార దాడులకు ప్రయత్నించిన దాయాది దేశానికి కోలుకోలేని దెబ్బ కొట్టింది.

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారంగా భారత్‌లోని 15 నగరాల్లోని సైనిక స్థావరాలపై పాకిస్థాన్ దాడులు చేసేందుకు ప్రత్నించింది. బుధవారం రాత్రి, ఇవాళ తెల్లవారుజామున భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు పాక్ ప్రయత్నించినట్లు రక్షణ శాఖ తెలిపింది. అయితే, ఆ దాడులను భారత బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి.జమ్ము కశ్మీర్, పంజాబ్, గుజరాత్, శ్రీనగర్, పఠాన్‌కోట్, అమృత్‌సర్, లూధియానా, చండీగఢ్ సహా ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోని భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పాక్ దాడులకు ప్రయత్నించినట్లు తెలిపింది. వీటిని సమర్థవంతంగా అడ్డుకున్నట్లు పేర్కొంది. పాక్ మిస్సైళ్లను గగనతలంలోనే పేల్చేసినట్లు వెల్లడించింది. ఈ క్రమంలోనే లాహోర్ లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసమైనట్లు తెలిపింది. పాకిస్థాన్ వైమానిక రక్షణ రాడార్లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని ధ్వంసం చేసినట్లు రక్షణ శాఖ తెలిపింది. హార్పీ డ్రోన్స్ ను ఉపయోగించి పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను నిర్వీర్యం చేసినట్లు ప్రకటించింది. మరోసారి కవ్వింపులకు పాల్పడితే ప్రతిదాడులు తప్పవని తీవ్రంగా హెచ్చరించింది.మరోవైపు ఎల్‌వోసీ వద్ద పాక్ కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూనే ఉంది. కుప్వారా, బారాముల్లా, యురి, పూంఛ్, మెందార్, రాజౌరి సెక్టార్లలో పాక్ కాల్పులకు పాల్పడుతోంది. మోర్టార్లు, భారీ శతఘ్నులతో దాడులకు తెగబడుతోంది. పాకిస్తాన్ దాడుల నేపథ్యంలో భారత్ ప్రతిదాడులు చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది.

## న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయానికి బెదిరింపులు.. రంగంలోకి దిగిన పోలీసులు

న్యూఢిల్లీ-నవభూమి: తాను చెప్పిన పని చేయాలని.. లేకుంటే మీ సంగతి చూస్తాంటూ ఓ అజాత వ్యక్తి న్యూఢిల్లీలోని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయానికి గురువారం ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయం వెంటనే స్పందించింది. ఈ బెదిరింపులపై ఆయన కార్యాలయం.. హైదరాబాద్‌లోని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబుకు ఫోన్ చేసి వివరించింది. దాంతో సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు.. పోలీసులు రంగంలోకి దిగారు. ఆ క్రమంలో ఈ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి ఎక్కడి నుంచి ఫోన్ చేశాడంటూ.. సెల్ టవర్ల ఆధారంగా విచారణ చేపట్టారు.దీంతో ఆదిభట్ల పరిధిలోని నాదర్ గుల్ సమీపంలో జయసూర్యనగర్‌కు చెందిన కేపీ రావు.. ఈ ఫోన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో కేపీరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు.



## ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ.. జైపూర్ క్రికెట్ స్టేడియానికి బాంబు బెదిరింపులు




**జమ్ము కశ్మీర్:నవభూమి:**పాక్‌తో ఉద్రిక్తతల వేళ దేశంలో బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. నిన్న ఇండిగో విమానానికి ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా జైపూర్‌లోని క్రికెట్ స్టేడియానికి బాంబు బెదిరింపులు వచ్చాయి.జైపూర్ లోని సవాయ్ మాన్‌సింగ్ క్రికెట్ స్టేడియానికి ఇవాళ ఉదయం 9:13 గంటల సమయంలో బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ ఈ మెయిల్ పంపారు. స్టేడియంలో పేలుడు జరగవచ్చని హెచ్చరించారు. వీలైనంత వరకూ ప్రతి ఒక్కరినీ రక్షించుకోండి అంటూ దుండగులు ఆ మెయిల్‌లో పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్ విజయవంతానికి గుర్తుగా.. మేము మీ స్టేడియాన్ని బాంబులతో పేల్చేస్తాం. వీలైనంత వరకూ ప్రతి ఒక్కరినీ రక్షించుకోండి' అంటూ పేర్కొన్నారు. బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తమైన అధికారులు దర్యాప్తు చేపట్టారు. కాగా, మే 16న ఇక్కడ పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరగనుంది. మ్యాచ్‌కు కొన్ని రోజుల ముందు ఇలాంటి బెదిరింపులు రావడం ఆందోళన కలిగిస్తోంది.బుధవారం ఉదయం చండీగఢ్ నుంచి ముంబైకి వస్తున్న ఇండిగో (%×ఆఎ+శీ%) విమానంలో బాంబు ఉన్నట్లు ముంబై ఎయిర్‌పోర్ట్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ఆ విమానాన్ని పేల్చేస్తామంటూ బెదిరించారు. అయితే, విమానం ముంబై ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. భద్రతా బలగాలు వెంటనే విమానాన్ని ఖాళీ చేయించి.. తనిఖీలు నిర్వహించారు. అయితే, అందులో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభ్యం కాలేదు.

## సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా

ఈ మధ్య విడుదలైన 'వార్షిక విద్యాస్థితి నివేదిక ప్రకారం తెలంగాణలో ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్న దాదాపు సగం మంది విద్యార్థులు రెండో తరగతి పుస్తకాన్ని చదవడంలో విఫలం అయ్యారు. 2014లో కేవలం 27 శాతంగా ఉన్న ఈ పరిస్థితి 2024 నాటికి 50 శాతానికి పెరిగింది. విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలు ఏ మేరకు సాధించబడ్డాయో ఈ నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. ఈ నివేదికలో బిహార్, ఛత్తీస్ గఢ్, జార?ండ్ వంటి రాష్ట్రాల కంటే తెలంగాణ దిగువ స్థానంలో నిలవడం విచారకరం. జాతీయస్థాయిలో ప్రతి ఏడాది నిర్వహించే 'నేషనల్ అచీవ్మెంట్ సర్వే'లోనూ మన రాష్ట్రానిది ఇదే పరిస్థితి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 'పాఠశాలల పనితీరు గ్రేడింగ్ సూచిక'లో తెలంగాణ క్రింది నుంచి ఆరో స్థానంలో ఉండడం మన విద్యావ్యవస్థపై జరిగిన విధ్వంసం స్థాయిని కళ్లకు కట్టినట్లుగా చూపుతోంది.కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నట్టు విద్యారంగంలో ఈ పరిస్థితి నెల కొనడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులో ప్రధానమైనది. విద్యపై గత పాలకుల నిర్లక్ష్యం. టీచర్ల నియామకాన్ని బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఇక ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల సంగతి సరేసరి, డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈఓ వంటి పర్యవేక్షణాధికారుల పోస్టులను భర్తీ చేయలేదు. దీంతో బడులపై పర్యవేక్షణ కరువైంది. నాటి ప్రభుత్వం హడావుడిగా ప్రారంభించిన కేజీ టు పీజీ విద్య కేవలం ఆ పార్టీ నాయకుల జేబులు నింపడానికే అన్నట్టు మారింది. కేజీబీవీ, సర్వశిక్షా అభియాన్, అంగన్వాడీలలో పని చేస్తున్న ఉద్యోగులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల పట్ల అవమానకరంగా వ్యవహరించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంతో నాది ప్రత్యేక అనుబంధం. నేను ఎమ్మెల్యేగా గెలిచాక ఓ కార్యక్రమం కోసం యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీకి వెళ్ళాను. ఒకప్పుడు నేను చూసిన ఓయూ వేరు. ఇప్పటి ఓయూ వేరు. గురువులు లేక చాలా డిపార్ట్మెంట్లు మూతపడ్డాయి. ఉస్మానియా యూనివర్సిటీ పరిస్థితే ఇలాఉంటే ఇక మిగిలిన కాకతీయ, తెలంగాణ, పాలమూరు,మహాత్మాగాంధీ వంటి యూనివర్సిటీల పరిస్థితి చెప్పనవసరం లేదు.ఉద్యమ సమయంలో ప్రొఫెసర్లతో కలిసి నడిచిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వకుండా వారిని అవమానపరిచారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదం ప్రాతిపదికనే తెలంగాణ ఉద్యమం కొనసాగింది. కేసీఆర్ ఇంట్లో అందరికీ నియామకాలు జరిగాయి. కానీ రాష్ట్రంలోని నిరుద్యోగులకు మాత్రం శూన్యమే మిగిలింది.'అణగారిన బతుకుల్లో వెలుగులు నింపేది విద్య' అనే అంబేడ్కర్ సిద్ధాంతాన్ని బలంగా నమ్మే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని చక్కదిద్దే ప్రయత్నాలు మొదలుపెట్టింది. గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో విద్యాశాఖకు 23,108 కోట్లు కేటాయించడం ఈ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనం. టీచర్స్ పదోన్నతులు, బదిలీలను చేపట్టింది. విద్యా రంగాన్ని పునరుద్ధరించడానికి 2024 సెప్టెంబర్ 4న తెలంగాణ విద్యా కమిషన్ను ఏర్పాటు చేసింది. దీనికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని చైర్మన్ గా నియమించింది.అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే దాదాపు యాభై వేలకు పైచిలుకు ఉద్యోగా లకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చింది. అందులో టీచర్, లెక్చరర్ ఉద్యోగాలు కూడా ఉన్నాయి.చరిత్రలో నిలిచేలా రాష్ట్రంలో 58 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల'లను నెలకొల్పాలని సంకల్పించడం ఓ శుభ పరిణామం, రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు, కస్తూర్బా పాఠశాలల్లో డైట్ చార్జీలను పెంచింది. రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు వీసీలను నియమించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి సంబంధించిన మార్గదర్శకాలకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కేంద్రీయ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లతో సమానంగా మన రాష్ట్ర ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయస్సును 6న కు పెంచింది. యువతలో నైపుణ్యాలు పెంపొం దించాలనే ప్రణాళికతో రాష్ట్రంలో "స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని సంకల్పించింది. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించింది.ఉద్యోగ నియామకాల క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాల కల్పనపై తనకున్న చిత్తశుద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చాటుకుంది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సంకల్పించింది. అయితే.. విద్య అనేది సమాజ ఉమ్మడి ప్రయత్నాల ద్వారా విజయవంతమయ్యే కార్యక్రమం. కాంగ్రెస్ పాలనలో ఒక యజ్ఞంలా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు భాగ స్వామ్యం కావాలి. అప్పుడే సంపూర్ణ ఫలాలు

# చుట్టాలున్నారా? బంధుత్వాలు తప్పనిసరి!





ఈ రోజుల్లో బంధువులు వస్తున్నారా? రాకపోకలు ఉన్నాయా? ఎవరికి వారు బిజీ బిజీ పనుల్లో రొటీన్ గా ఉండడంతో కాలం గడిచిపోతుంది. బంధుత్వాల ఊసు తగ్గిపోతుంది. కనుమరుగవుతుంది. మా బాల్యంలో వేసవి సెలవులు వస్తే, తండ్రి మమ్మల్ని వంశపు పెద్దల ఇండ్లకు పంపేవారు. అక్కడి పరిస్థితి, వాతావరణం, పోకడ సంస్కృతి, సాంప్రదాయాలు, పరిచయమయ్యేవి. కొత్త కొత్త అనుభవాలతో పాటు నూతన బంధువులు పరిచయమయ్యేవారు. అనేక నూతన విషయాలు పెద్దల ద్వారా తెలుసుకునే వీలు కలిగేది. ఇక ఆ రోజుల్లో... ఎవరైనా బంధువులు వస్తున్నారంటేబిబి ఆ విషయాన్ని వారు ముందుగానే పోస్టు ఉత్తరం ద్వారా తెలిపేవారు. ఆ సమాచారం మేరకు బంధువులు వచ్చే రోజు కాస్తముందే బస్టాండుకు వెళ్లి, వచ్చే ప్రతి బస్సున్ను గమనించేవారం. ఇక వారు బస్సు దిగే క్రమంలో ఎదురెళ్లి రిసీవ్ చేసుకుని వారి లగేజీ సంతోషంగా మోస్తూ ఇంటికి నడుస్తూ వచ్చేవారం. ఇంటికి రాగానే వారికి నీళ్లందిస్తూ చేతులు కాళ్లు కడుక్కున్న తర్వాత వారు పొందికగ కూర్చొని బ్యాగులు తెరిచి మా కోసం తెచ్చిన వాటిని పంచేవారు. వాటికై ఆశతో మేము ఎదురు చూసేవారం. టీవీలు, ఫ్యాన్లు, ఏసీలు, ఫోన్లు లేని ఆ రోజుల్లో రాత్రి సహపంక్తి భోజనాల అనంతరం ఆరు బయట నిద్రకు ఉపక్రమించేవారం. పిల్లలమైన మేము శుభ్రంగా తిని నిద్రలో వెంటనే జారుకునేవారం. ఇక బంధువులు మాత్రం తెల్లార్లు వారి వారి యోగక్షేమాలు, ఇతర బంధువుల విషయాలు రాత్రంతా చర్చించుకునేవారు. ఇలాంటి అనుభవాలు ఇప్పుడు ఉన్నాయా?

బంధువులు ఉన్నంత వరకు ఇంట్లో రోజు ఒక ప్రత్యేకత ఉండేది. వారు తిరిగి వెళ్లేరోజు మా కుటుంబ పెద్దలు నూతన వస్త్రాలు బహూకరించేవారు. వారు లగేజీతో బయలు దేరేముందు అనేక మంచి మాటలు చెప్తూ అంతో ఇంతో నగదు దాచుకోమ్మని ఇచ్చేవారు. మర్యాదగ వారి లగేజ్ మోస్తూ బస్టాండ్ వరకు సాగనంపి, బస్సు వచ్చేవరకు, ఎక్కే వరకు, చివరకు బస్సు బయలుదేరే వరకు అక్కడే ఉండేవారం. తర్వాత కొన్ని రోజులు కడుభారంగా వారి జ్ఞాపకాలతోనే గడిచిపోయేవి. ఆనాడు బంధుత్వాలకు అంతటి ప్రాముఖ్యతలు%శీ%దేవి. మరి ఇప్పుడో.....? ఒకసారి ఆలోచించండి. ఈ మేరకు బంధుత్వాల గురించి క్లుప్తంగా వివరించే ప్రయత్నం చేస్తాను. దయచేసి చదివి అర్థం చేసుకోండి. ప్రతి వ్యక్తి సంఘజీవి. దేనికైనా ఇతరులపై ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఆధారపడాల్సిందే. ఒంటరిగా జీవించలేడు, ఒకవేళ ఒంటరిగా జీవిస్తున్నాడంటే..... ఏంటో గమనించాలి. ఒంటరితనం క్షేమకరం కాదు. సంఘంలో, సంఘంతో కలిసిపోతూ జీవించాల్సిందే కదా! వ్యక్తి పుట్టిన నాటి నుండి చచ్చేవరకు సమాజంలో సభ్యుల మధ్య జీవించాల్సిందే! ఇతరులపై ఏదో రీతుల్లో ఆధారపడాల్సిందే! వారు బంధువులు కావచ్చు, స్నేహితులు కావచ్చు, ఇరుగుపొరుగువారు కావచ్చు, తోటి పనివారు కావచ్చు, మరెవరైనా కావచ్చు. క్లుప్తంగా చెప్పాలంటే, రక్తసంబంధం వలన కాని, వివాహం వలన ఏర్పడే సంబంధాలనే బంధుత్వాలంటారు. బంధుత్వం అనేది వ్యక్తులను సాంఘీకరించడంలో, సంఘీభావం పెంపొందించడంలో, ఇచ్చిపుచ్చుకునే ధోరణి కలిగించడంలో, ఏకత్వం చూపించడంలో దోహదపడుతుంది. సామాజికంగా గుర్తించబడిన యధార్థ వంశావళి గల బంధాలను, బంధవ్యాలను బంధుత్వం అనవచ్చు. అంటే ఒక వ్యక్తి తన తండ్రి ద్వారా, తల్లి ద్వారా, భార్య ద్వారా కొందరితో చుట్టరికం (బంధుత్వం) కలిగి ఉంటాడు. వీరి మధ్యే బంధుత్వాలు ఏర్పడుతుంటాయి. ఈ బంధుత్వాలు క్రమంగా కొనసాగించబడితే సంఘీభావన ఏర్పడుతుంది. చక్కటి బలగం ఏర్పడుతుంది. బహు ధైర్యాన్ని కలిగిస్తుంది. బంధుత్వాలు ప్రాథమికంగా కొన్ని రకాలుగా ఏర్పడుతుంటాయి. వాటిని కాపాడుకోవాలి. వాటి గురించి క్లుప్తంగా.....

1. వైవాహిక బంధుత్వం:- వివాహం ద్వారా ఏర్పడే బంధుత్వాలనే వైవాహిక బంధుత్వం అంటారు. ఒక వ్యక్తి వివాహం చేసుకున్నప్పుడు తన భార్య ద్వారా కొందరితో బంధుత్వాలు ఏర్పడుతుంటాయి. ఇవి వివాహ అనంతరం వాటంత అవే ఏర్పడుతుంటాయి. ఉదాహరణకు అత్తమామలు, బావలు, బావమరిదిలు, వదినలు మొదలగునవి.

2.ఏక రక్త బంధుత్వము:- రక్తసంబంధంతో ఏర్పడే బంధవ్యాన్ని ఏక రక్త బంధుత్వం అంటారు. అంటే తోడ పుట్టినవారు. తల్లిదండ్రులు వారి సంతానం వారి మధ్య ఉండే సంబంధం ఏక రక్త బంధుత్వాన్ని సూచిస్తుంది. అంటే అన్నదమ్ములు, అక్క చెల్లెలు, వీరంతా ఈ కొవకు వస్తారు. అయితే కొన్ని సందర్భాలలో రక్తసంబంధం అనేది వాస్తవంగాను, వ్యూహాత్మకంగానూ ఉండవచ్చు.

3. ప్రాథమిక బంధుత్వ వర్గం:- కొంతమంది బంధువులు చాల దగ్గరగా ప్రత్యక్ష సంబంధాలను కలిగి ఉంటారు. ఉదాహరణకు తండ్రి కొడుకు, అక్కాతమ్ముడు, భార్య భర్త వీరినే ప్రాథమిక బంధువులంటారు. వారు భార్య-భర్త, తండ్రి - కుమారుడు, తల్లి - కుమారుడు, తండ్రి - కుమార్తె తల్లి - కుమార్తె అన్నదమ్ములు, అక్క చెల్లెలు, అన్నా చెల్లెలు ఇలా ఇది మొదటి శ్రేఢి ప్రాథమిక బంధువర్గం. వీరి మధ్య రక్తసంబంధం ఉంటుంది. వీరి మధ్య అన్యోన్య సంబంధం విధిగా కొనసాగాలి. అప్పుడే ప్రాథమిక బంధుత్వ సంబంధాలు పటిష్టంగా ఉంటూ మనోధైర్యాన్ని కలిగిస్తుంటాయి. ప్రాథమిక బంధుత్వ వర్గం ఖచ్చితత్వంతో చక్కని నైతిక సంబంధాలను కలిగి ఉంటే ఇక చెప్పనవసరం లేదు, గొప్పగా రాణిస్తుంది.

4. ద్వితీయ బంధు వర్గం:- ఒక వ్యక్తి యొక్క ప్రాథమిక బంధువుల, ప్రాథమిక బంధువులు ఆ వ్యక్తి యొక్క ద్వితీయ బంధు వర్గం అవుతుంది. ఉదాహం ˇణకు అన్న తండ్రి (పెద్దనాన్న) అక్క భర్త (బావ)

5. తృతీయ బంధుత్వ వర్గం:- ఒక వ్యక్తి యొక్క ద్వితీయ బంధువుల ప్రాథమిక బంధువులు ఆ వ్యక్తికి తృతీయ బంధువులు అవుతారు. ఉదాహరణకు అన్న బావమరిది... సరే! ఈ విధంగా బంధుత్వాలు పలు విధాలుగా, రకరకాలుగా ఉన్నా, చక్కని మానవీయ, నైతిక విలువలతో, ఉత్తమ సంబంధాలతో కూడిన బాంధవ్యాన్ని కలిగి ఉండాలి. బంధుత్వాలతో ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు విధిగా పెంపొందించబడాలి. ప్రత్యేక ప్రవర్తనా విధానాలతో మాదిరికరంగా ఉండాలి. నేను/మేము ఉన్నామనే భరోసా కలిగించాలి. సమిష్టి ఆచారాలు, పరస్పర సహకారము, సంస్కారాల నిర్వహణ, శాంతి, భద్రతలను కలిగి ఉంటూ ఏవైనా ఇబ్బందులు%శీ%టే తీర్చే రీతుల్లో చేదోడువాదోడుగా ఉంటేనే బంధుత్వాలకు అర్థం చేకూరుతుంది. సమిష్టి తత్వం బలగంతో ఎంతటి వాటినైనా సాధించవచ్చు. సర్దుబాట్లు, ప్రేమ, తథానుభూతి, ఇచ్చిపుచ్చుకునే తత్వం- నిస్వార్థం, ఆప్యాయత అనురాగాలనేవి బంధుత్వాలతో వర్ధిల్లాలి. అప్పుడే బంధుత్వాలకు అర్థం చేకూరుతుంది. ప్రస్తుత రోజుల్లో ఆయా సంఘటనలను, వార్తలను గమనిస్తే జుగుప్స కలుగుతోంది. స్వార్థపూరిత ప్రయోజనాల కోసం ఇగోతత్వం తో బంధుత్వం అనే కోట క్రమంగా బీటలు పడుతున్నాయి. శిథిలావస్థకు చేరుతోంది. ఇదే పోకడ కొనసాగితే బంధుత్వాలనేవి ఎండమావులవుతాయి. ఇది క్షేమకరం కాదు. అందరూ సోదర భావంతో సమైక్యతా భావాలతో ఉంటే ఇక సమస్యలే రావు. బంధువుల ప్రాముఖ్యతల నెరిగి మానవ సంబంధాలతో సమాజం వర్ధిల్లినప్పుడే అభివృద్ధి - క్షేమం గమనించబడతాయి. బంధుత్వాలు ముఖ్యమే, అలాగే మానవ సంబంధాలు మరీ ముఖ్యమే!

**డాక్టర్ ప్రభు దయాల్**
**మాజీ సెనేట్ మెంబర్ - కాకతీయ యూనివర్సిటీ,**
**శాశ్వత సభ్యుడు - ఐఏటిఈ,**
**మండల విద్యాశాఖ అధికారి - కొత్తగూడెం**

# దేశ రక్షణ కోసం అనేక సంస్థల సేవలు.. ప్రశంసనీయం



**దేశం రక్షణ కోసం అనేక సంస్థలు భారతీయులందరినీ కంటికి రెప్పలాగా సైనిక వీరలు ఎన్నో త్యాగాలు చేసి కాపాడుతున్నారు.. దేశ రక్షణలో భాగస్వాములుగా ఉన్న అనేక సంస్థల ఉద్యోగులకు వందనం. సుమారు పది సంస్థలు**























రకరకాల పేర్లతో రక్షణలో ప్రత్యక్షంగా పరోక్షంగా దేశాన్ని కాపాడుకోవడంలో అనుక్షణం అప్రమంతంగా ఉంటూ దాడులను తిప్పి కొడుతున్నారు .. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య శాంతియుతదేశం. గౌతమ బుద్ధుడు జన్మించి నడయాడి శాంతి బోధించిన దేశం కనుకనే దేశ పౌరులు అందరు కూడా నాడు మహాత్మా గాంధీ నుండి నేడు కూడా ప్రతి ఒక్కరు శాంతి కోరుకుంటున్నారు. అయినా సరే స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్థాన్, బంగ్లాదేశ్ లు అనుక్షణం దాడులు చేయాలని చూస్తూనే ఉన్నాయి . పాక్ ఆక్రమిత కాశ్మీర్ కోసం జమ్మూ కాశ్మీర్, లడక్, భారముల్ల ప్రాంతంలో ప్రతిక్షణం యుద్ధం జరుగుతుంది. ఒక ఆక్రమిత కాశ్మీర్ దీన్ని అసరా చేసుకుని అనేక తీవ్రవాద సంస్థలు భారత్ లో అనేక రకాల విధ్వంసాలు సృష్టిస్తూనే ఉన్నారు. ముంబై దాడులు, హైదరాబాద్ దిల్సుఖ్ నగర్ బ్లాస్ట్, లుంబిని పార్క్ పేలుళ్లు , కోటి వద్ద పేలుడు జరిగిన సంగతి అందరికీ తెలుసు. ఉత్తరప్రదేశ్ లో , బీహార్ లో ప్రతి రాష్ట్రంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి.

దేశ రక్షణలో ప్రధానంగా మిలిటరీ, ఎయిర్ ఫోర్స్ , నేవీ విభాగాలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నాయి . దేశ రక్షణలో సరిహద్దు ప్రాంతంలో రక్షణ కోసం కంటికి రెప్పలాగా కాపాడడానికి సుమారు 10 సంస్థలు పనిచేస్తున్నాయి. అందులో 1. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఒక ఉన్నతమైన గ్రూప్ అత్యవసర సమయాల్లో రంగంలో దిగడానికి సిద్ధంగా ఉండే ఒక సంస్థ 2. మేరికోస్ నెవి అనుబంధంగా అత్యవసరంగా పనిచేయడానికి సముద్రంలో రక్షణ తీసుకోవడానికి 1987లో ఏర్పాటు చేశారు. 3. నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ 1984లో బ్లాక్ కాయిడ్స్ పేరు మీద ఏర్పాటు చేశారు. భారత సరిదిద్దుతూ పాటు విఐపి లో సెక్యూరిటీ సంస్థలను ఈ బ్లాక్ కార్డ్స్ రక్షణ బాధ్యతలు తీసుకుంటారు.4. గరుడ కమాండో ఫోర్స్ దేశంలో జరుగుతున్న అత్యవసర సమయాలను అదుపు చేయటానికి 2004లో ఏర్పాటు చేశారు. 5. కోబ్రా కమాండోస్ సెంట్రల్ రిజర్వ్ స్పెషలైజెడ్ కోర్సుగా ఏర్పాటు చేశారు. 6. ప్రతిక్షణం బార్డర్లో మన కోసం కాపు కాసే బిఎస్ఎఫ్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ మన కోసం పనిచేస్తుంది.7. ఐటీ బిపి ఇది ఒక ప్రత్యేక సంస్థ అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని ఎప్పుడు కనిపెడుతూ ప్రమాద సూచికలను హెచ్చరిస్తుంది. వీటితోపాటు రా అనుబంధ సంస్థలుగా మరో ఐదు సంస్థలు పనిచేస్తున్నాయి. దేశంలో పౌరులు అందరు స్వేచ్ఛగా ఉండటం కోసం కంటికి రెప్పలాగా ఈ సంస్థలు పనిచేస్తున్నా యి. స్వతంత్రం తర్వాత చైనా యుద్ధం, పాకిస్తాన్, బంగ్లాదేశ్ యుద్ధాలను ఎత్తులకు పైఎలు వేసి గెలిచింది. ఆనాడు ఉన్న రాజకీయ పరిస్థితుల వల్ల పాక్ ఆక్రమిత కాశ్మీర్ పైన అనేక రకాల చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటికీ ఎల్ఓసి వెంట దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఒకవైపు స్థానికంగా పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న ప్రతి రాష్ట్రంలో దాడులు తప్పడం లేదు . 1999లో కార్గిల్ యుద్ధం తర్వాత ఏప్రిల్ 26 న పెల్గావ్ దాడితో నేడు ప్రత్యక్ష దాడికి ఇరు దేశాలు సిద్ధమైనాయి. అందులో భాగంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత సైన్యం పాక్ ఉగ్రవాదుల సంస్థల పైన అర్ధరాత్రి దాడి చేసి సుమారు 100 మంది పైన మృతి చెందినట్లు ప్రకటించింది. దీంతో ఇది దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. మరోవైపు రాష్ట్రాలు పట్టణాలలో మాక్ ర్యాలీలు ప్రదర్శనలు చేస్తున్నారు. రకరకాల విభాగంలో పనిచేస్తున్న సైనికులకు దేశ ప్రజల నుంచి ప్రశంసలు అందుతున్నాయి

**( వార్త సోషల్ మీడియా సేకరణ )**
**అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**

భక్తి

## శ్రమ జీవన సౌందర్యం



అన్నింటికంటే అత్యుత్తమ సంపాదన ఏదీ? అని ముహమ్మద్ (సఅసం)ను కొందరు సహచర మిత్రులు అడిగారు. 'తన స్వహస్తాలతో సంపాదించిన దానికంటే ఉత్తమమైన సంపాదన మరొకటి లేదు' అని చెప్పారు. ప్రవక్త చెప్పిన ఈ మాట శ్రమ శక్తి ఔన్నత్యాన్ని తెలియజేస్తుంది. పనీపాటా లేకుండా తిరగడం ఇస్లాం స్ఫూర్తికి విరుద్ధమైన విషయం. చాలామంది పని చేయకుండా, చేతులకు మట్టి అంటకుండా డబ్బు సంపాదించాలని అనుకుంటారు. సంపాదన కోసం దగ్గరి మార్గాలు వెతుక్కుంటారు. ప్రాపంచికంగా వారు తమ అవసరాలు తీర్చుకుంటారేమో కాని, ధార్మికంగా వాళ్లు విజయం సాధించలేరు. చాలా సంవత్సరాల క్రితం శ్రమ గొప్పతనాన్ని ముహమ్మద్ ప్రవక్త చాటి చెప్పారు. ఒకసారి ఒక సహచరుడు కట్టెలు కొట్టి కొట్టి చేతులు బొబ్బలెక్కాయి. ముహమ్మద్ ప్రవక్త (సఅసం) అతని చేతులను తన రెండు చేతులతో పట్టుకొని ముద్దాడారు.

ఇలాంటి కష్టజీవులంటే అల్లాహ్‌కు ఎంతో ఇష్టమని చెప్పారు. పని చిన్నదైనా, పెద్దదైనా పని పనే అవుతుంది. చేసే పనిని శ్రద్ధగా చేయాలి. స్వహస్తాలతో పనిచేసి సంపాదించడం పట్ల సిగ్గుపడాల్సిన పనేం లేదు. ఖాళీగా కాలక్షేపం చేయడం కంటే ఎప్పుడూ ఏదో ఒక పనిలో లీనమవడం ఉత్తమం. 'ఖాళీ మెదడు దెయ్యాల కొంప' అనే సామెత ఉండనే ఉన్నది. ఏ పనీ లేనివారే పాపాలకు, నేరాలకు ఒడిగడుతుంటారు. పనుల్లో చిన్న పనులు, గొప్ప పనులనేమీ ఉండవు. ఎవరు చేసే పని వారికి గొప్ప. ప్రతీ ఒక్కరూ పనిచేసి సంపాదించి ఉపాధిని పొందడమే ఆత్మగౌరవం. అక్రమ మార్గాల ద్వారా ఆర్జించడం ధర్మ నిషేధం. అక్రమ మార్గాల ద్వారా పొట్టపోసుకున్న శరీరం నరకాగ్నిలో కాలిపోతుందని ప్రవక్త హెచ్చరిక.





# నారింజ తొక్కతో నాజూకు!

ఎ-విటమిన్, సి-విటమిన్ ఉండే నారింజ తొక్కల పొడితో నాజూగ్గానూ తయారు కావొచ్చిలా...నారింజ పండ్లు తింటూ రుచిని ఆస్వాదిస్తారు. కానీ ఆ తొక్కతో ఏముందిలే అని ఏరి పారేస్తారు. మీకో విషయం తెలుసా.. నారింత తొక్కను ఎండబెట్టి పొడి చేసుకుంటే.. హాయిగా ఫేస్‌మాస్కగానూ ఉపయోగించుకోవచ్చు. ఎ-విటమిన్, సి-విటమిన్ ఉండే నారింజ తొక్కల పొడితో నాజూగ్గానూ తయారు కావొచ్చిలా..బౌల్‌లో టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడితో పాటు టేబుల్ స్పూన్ పెరుగు వేసి చూర్ణం చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి అరగంట తర్వాత కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే చర్మం కాంతివంతంగా తయారవుతుంది.టేబుల్ స్పూన్ ఆరెంజ్ పీల్ పొడిలోకి టీస్పూన్ తేనె, కొద్దిగా రోజ్‌వాటర్ కలిపి ముఖానికి పట్టించుకోవాలి. ఇలా చేస్తే చర్మం మృదువుగా తయారవుతుంది.నారింజ తొక్క పొడిలోకి అంతే పరిమాణంలో సున్నిపిండి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి పట్టిస్తే మృతకణాలు తొలగిపోతాయి.బౌల్‌లో టేబుల్ స్పూన్ ఆరెంజ్ పీల్ పొడిలో, టేబుల్ స్పూన్ కొబ్బరినూనె, టేబుల్ స్పూన్ పాలు కలిపి చూర్ణం చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి ఆరిన తర్వాత మంచి నీళ్లతో శుభ్రం చేసుకుంటే మొటిమలు తగ్గిపోతాయి.ముందుగా ఆరెంజ్ పీల్ పౌడర్‌ను టేబుల్ స్పూన్ తీసుకోవాలి. ఇందులో టేబుల్ స్పూన్ నిమ్మరసం కలిపి చూర్ణం చేయాలి. అవసరమైతే పేస్ట్‌కు తగినట్లు నిమ్మరసం వేసుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టిస్తే మచ్చలు మాయమవుతాయి.బౌల్‌లో టేబుల్ స్పూన్ ఆరెంజ్ తొక్కల పొడిని తీసుకుని అందులో టీస్పూన్ చక్కెర, టీస్పూన్ ఆలివ్ ఆయిల్ వేసి చూర్ణం చేసుకోవాలి. ఇది స్క్రబ్‌లా

# నిద్రపోయే ముందు పిల్లలకు పాలు తాగించకండి



పాలు ఆరోగ్యానికి పౌష్టికాహారం అంటారు. పాలు సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో మంచిది. ప్రతి రోజూ ఒక గ్లాస్ పాలు తాగాలని నిపుణులు సూచిస్తారు. పాలలో విటమిన్లు, ప్రోటీన్లు, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. వీటితో పిల్లల ఎముకలు ఆరోగ్యంగా మారతాయి. ఎదిగే పిల్లలు పాలు తాగితే మంచిదంటారు. పాలు





రోజూ తాగడం వల్ల పిల్లల్లో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. పాలు పిల్లల మానసిక ఆరోగ్యానికి తోడ్పడుతుంది. పాలలో విటమిన్ డి ఉంటుంది. ఇది శరీరానికి చాలా అవసరం. పిల్లల దంతాల ఆరోగ్యానికి కూడా పాలు చాలా కీలకం. దీంతో, తల్లిదండ్రులు పిల్లలకు పాలు తాగిస్తారు.

కొందరు తల్లిదండ్రులు ఉదయాన్నే పిల్లలకు పాలు తాగిస్తే.. చాలా మంది మాత్రం వాళ్ల నిద్రపోయే ముందు తాగిస్తారు. అయితే, రాత్రి సమయంలో పిల్లలు నిద్రపోయేముందు పాలు తాగించకూడదని అంటున్నారు నిపుణులు. చాలా మంది తల్లిదండ్రులు పిల్లలకు మంచిదని రాత్రి పూట తాగిస్తారు. అయితే, ఈ అలవాటు పిల్లలకు మంచి చేయకపోగా.. హాని కలిగిస్తుందం టున్నారు. నిద్రపోయే ముందు పిల్లలు పాలు తాగడం ఎందుకు హానికరమో తెలుసుకుందాం. అంతేకాకుండా పిల్లలకు పాలు తాగడానికి బెస్ట్ టైమ్‌పై కూడా ఓ లుక్కేద్దాం.

కడుపు సంబంధిత సమస్యలు

రాత్రి పడుకునే ముందు పాలు తాగడం వల్ల పిల్లల్లో కడుపు సమస్యలు వస్తాయి. పాలు తాగడం వల్ల రాత్రి పూట పిల్లల పొట్ట హెవీగా ఉంటుంది. దీంతో, అవి జీర్ణం కావడం కొంచెం కష్టం. పిల్లలకు నిద్రపోయే ముందు పాలు తాగిస్తే కడుపు నొప్పి, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. ఇది వారి నిద్రపై కూడా చెడు ప్రభావాన్ని చూపుతుంది. ఇది మొత్తం ఆరోగ్యానికి మంచిది కాదు. ఇప్పటికే పిల్లల జీర్ణక్రియ బలహీనంగా ఉంటే ఈ తప్పు అసలు చేయవద్దని నిపుణులు అంటున్నారు.

**పిల్లల దంతాలపై ప్రభావం**

నిద్రపోయే ముందు పాలు తాగడం వల్ల పిల్లల దంత ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. పిల్లల తాగే పాలలో చక్కెర కలపకపోయినా వారి దంతాలపై ఎఫెక్ట్ ఉంటుంది. పాలలో ఉండే సహజ చక్కెర దంతాలను దెబ్బతీస్తుంది. ఇది పిల్లల నోటిలో రాత్రంతా ఉంటుంది. బ్యాక్టీరియా దానిని ఆమ్లంగా మారుస్తుంది. ఇది దంత క్షయం ప్రమాదాన్ని పెంచుతుంది.

పిల్లల నిద్రపై ప్రభావం

చాలా మంది తల్లిదండ్రులు పడుకునే ముందు పిల్లలకు ఒక గ్లాసు వేడి పాలు తాగిస్తే వారికి మంచి నిద్ర వస్తుందని నమ్ముతారు. వైద్యుల అభిప్రాయం ప్రకారం, పాలలో సహజ చక్కెర ఉంటుంది. ఇది అకస్మాత్తుగా రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. ఇది పిల్లలలో హైపర్యాక్టివిటీకి కారణమవుతుంది. దీని కారణంగా వారు నిద్రలో ఇబ్బంది పడవచ్చు. ఇది పిల్లల మొత్తం ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది.

ఇవి కూడా ముఖ్యం

పిల్లలకు దగ్గు, జలుబు సమస్యలు ఉన్నా తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి. ఈ సమస్యలతో బాధపడే చిన్నారులకు రాత్రిపూట పాలు తాగించడం మంచిది కాదు. ఇది వారి సమస్యలను పెంచే అవకాశం ఉంది. అంతేకాకుండా రాత్రి పూట పిల్లలకు పాలు తాగించడం వల్ల వారిలో బెడ్ వెట్టింగ్ సమస్య కూడా పెరుగుతుంది. అంటే పక్కను తడిపే ప్రాబ్లమ్. పాలలో చక్కెర, ఫ్లేవర్డ్ పౌడర్లు కలపడం వల్ల పిల్లలు అనారోగ్యకరమైన బరువు పెరిగే అవకాశం ఉంది.

పిల్లలు పాలు తాగడానికి బెస్ట్ టైమ్

పిల్లలకు పాలు ఇవ్వడానికి సరైన సమయం ఏది అనే ప్రశ్న చాలా మందికి తలెత్తుతుంది. రాత్రి సమయంలో కాకుండా ఉదయం బ్రేక్‌ఫాస్ట్ సమయంలో పిల్లలకు ఒక గ్లాస్ పాలు ఇవ్వవచ్చని నిపుణులు అంటున్నారు. ఇది పాలు సరిగ్గా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా బిడ్డకు పూర్తి పోషకాహారం లభిస్తుంది. అంతేకాకుండా రాత్రి భోజనం చేసిన ఒక గంట తర్వాత కూడా పిల్లలకు పాలు ఇవ్వవచ్చు. అయితే, ఆ తర్వాత పిల్లల్ని తేలికగా నడవమని చెప్పండి. ఆ తర్వాత బ్రెష్ చేసుకోని నిద్రపోమని చెప్పండి. ఇలా చేయడం వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తవు.

# సమ్మర్ స్పెషల్ మ్యాంగో కేక్ రెసిపీ

వేసవిలో పిల్లలకు సెలవులు వచ్చేస్తాయి. ఇంట్లో ఉంటే స్నాక్స్ కావాలని గొడవ చేస్తుంటారు. మళ్లీ రొటీన్ గా చేసి పెట్టినా వాళ్లకి నచ్చదు. ఏదో వెరైటీ కావాలని అడుగుతుంటారు. అయితే ఆయిల్ తో చేసినవి, ప్రాసెస్డ్ ఫుడ్ పెట్టే బదులు ఆరోగ్యకరమైన స్నాక్స్ చేసి పెడితే మంచిది. సమ్మర్ అంటేనే మామిడి పండ్ల సీజన్. పిల్లలూ ఇష్టంగా తింటారు. రోజూ ఒకే రకంగా తినాలన్నా వాళ్లకి బోర్ కొడుతుంది. అందుకే కాస్తంత డిఫరెంట్ గా మామిడి పండ్లతో రెసిపీలు ట్రై చేయొచ్చు. పిల్లలకు కేక్ లు అంటే చాలా ఇష్టం. కానీ ఇందులో ఉండే హై షుగర్ వాళ్ల ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకే మామిడి పండ్లతో కేక్ తయారు చేసుకుంటే అటు రుచికి రుచితో పాటు ఆరోగ్యమూ అందుతుంది. ఎక్కువ శ్రమ లేకుండా చాలా సింపుల్ గా, అతి తక్కువ పదార్థాలతో మ్యాంగో కేక్ తయారు చేసుకోవచ్చు. సమ్మర్ లో అప్పుడప్పుడూ పిల్లలకు ఇది చేసి పెట్టొచ్చు. మామిడి పండ్లలో సహజంగా ఉండే చక్కెర.. కేక్ కి మరింత రుచిని తీసుకొస్తుంది.

**కావాల్సిన పదార్థాలు**

మ్యాంగో కేక్ తయారు చేసుకోడానికి మరీ ఎక్కువగా శ్రమ పడాల్సిన పని లేదు. పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉండే పదార్థాలతోనే తయారు చేసుకోవచ్చు. ఈ తయారీ కోసం కావాల్సిన పదార్థాలేంటంటే మైదా, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, చక్కెర, వెన్న, ఎగ్స్, వెనీలా ఫ్లేవర్, మ్యాంగో పల్ప్. వీటన్నింటిని సమకూర్చుకోవాలి. ఆ తరవాత ఇప్పుడు చెప్పనున్న మోతాదులో అన్నింటినీ కలపాలి. అయితే.. మామిడి పండ్లు తాజాగా ఉన్నవే వాడాలి. కెమికల్స్ తో పండించినవి కాకుండా వీలైనంత వరకూ సహజ సిద్ధమైన ఎరువులతో పండించిన పండ్లు తీసుకుంటే మంచిది. వీటితో ఆరోగ్యంతో పాటు కేక్ కూడా బాగా తయారవుతుంది.

**ఎంత మోతాదులో**

మ్యాంగో కేక్ తయారీకి మైదా ఒకటిన్నర కప్పు తీసుకోవాలి. ఓ టీ స్పూన్ మేర బేకింగ్ పౌడర్, అర టీ స్పూన్ బేకింగ్ సోడా, చిటికెడు ఉప్పు, మూడు కప్పుల చక్కెర పొడి, అరకప్పు వెన్న తీసుకోవాలి. వీటితో పాటు రెండు ఎగ్స్, ఓ టీ స్పూన్ వెనీలా ఎక్స్ ట్రాక్ట్ అవసరం అవుతాయి. కేక్ టేస్టీగా రావాలన్నా, మ్యాంగో ఫ్లేవర్ బాగా తెలియాలన్నా ఓ కప్పు మ్యాంగో పల్ప్ తీసుకోవాలి. కేక్ స్మూత్ గా రావాలంటే కొంత విప్డ్ క్రీమ్ యాడ్ చేసుకోవచ్చు. ఇది కూడా యాడ్ చేస్తే కేక్ ఫ్లేవర్ ఎక్కువగా ఉంటుంది.

**ఎలా తయారు చేసుకోవాలి**

ఓ గిన్నెలో మైదాపిండి వేయాలి. అందులో బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా వేసి బాగా మిక్స్ చేయాలి. ఇందులో చిటికెడు ఉప్పు వేసి మరోసారి ఈ మిశ్రమాన్ని కలపాలి. ఆ తరవాత మరో బౌల్ తీసుకోవాలి. అందులో ఎగ్స్ సొన, వెన్న కలపాలి. బాగా మిక్స్ చేసిన తరవాత అరకప్పు వెన్న, మూడు కప్పుల చక్కెర పొడి, వెనీలా ఎక్స్ ట్రాక్ట్ కలపాలి. ఆ తరవాత వీటన్నింటినీ మిక్స్ చేయాలి. అందులో మ్యాంగో పల్ప్ వేయాలి. ఇవి సరిగ్గా మిక్స్ అయ్యేంత వరకూ కలపాలి. ఇప్పుడీ మిశ్రమాన్ని మైదా, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా మిశ్రమంలో పోయాలి. అయితే...మైదా మిశ్రమం స్మూత్ గా ఉండేలా చూసుకోవాలి. అలా అయితేనే కేక్ పఫ్ఫీ గా వస్తుంది.

**తరవాత ఏం చేయాలి**

ఈ మొత్తం మిశ్రమాన్ని బాగా మిక్స్ చేసిన తరవాత దాదాపు 30 లేదా 40 నిముషాల పాటు ఓవెన్ లో ఉంచి బేక్ చేయాలి. ఆ తరవాత కేక్ స్మూత్ గా వచ్చిందా లేదా అన్నది చెక్ చేసుకోవాలి. కాస్త గట్టిగా అనిపిస్తే మరి కొద్ది సేపు బేక్ చేయాల్సి ఉంటుంది. అయితే అరగంటలోనే బేకింగ్ పూర్తైపోతుంది. అప్పటికీ అది అవ్వకపోతే మరో పది నిముషాలు పెట్టి తీస్తే సరిపోతుంది. ఆ తరవాత కేక్ చల్లారేంత వరకూ వెయిట్ చేయాలి. చివర్లో విప్డ్ క్రీమ్ ఈ కేక్ పై పోయాలి. ఇది కేక్ ఫ్లేవర్ కోసమే యాడ్ చేసుకోవాల్సి ఉంటుంది. పైన చెర్రీస్ తో గార్నిష్ చేసుకోవచ్చు. ఇలా డెకరేట్ చేసి పిల్లలకు ఇస్తే ఇష్టంగా తింటారు.


**మామిడితో ఆరోగ్యం**

?మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే మలినాలను తొలగిస్తాయి. దీంతో పాటు విటమిన్ ఎ, విటమిన్ సి ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంతో పాటు కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. మెగ్నీషియం, పొటాషియం లాంటి మినరల్స్ గుండెని పదిలంగా ఉంచుతాయి. ఇక ఇందులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. అజీర్తి సమస్యల్ని పోగొడతాయి.





# జుట్టు పెరగట్లేదని బాధపడుతున్నారా.. నూనె ఇలా రాస్తే జుట్టు పెరగటాన్ని ఎవరూ ఆపలేరు





ప్రజెంట్ ప్రతి ఒక్కరూ జుట్టు సమస్యలతో బాధపడుతున్నారు. పోషకాహారం తీసుకోకపోవడం, సరైన లైఫ్‌స్టైల్ ఫాలో అవ్వకపోవడం, నీరు తాగకపోవడం, నిద్రలేమి, ఒత్తిడి, పొల్యూషన్ ఈ కారణాలన్నింటి వల్ల జుట్టు చాలా రాలిపోతుంటుంది. అయితే, అలా కాకుండా జుట్టు రాలడం తగ్గి పొడుగ్గా పెరగాలంటే పైన చెప్పిన తప్పులని అవాయిడ్ చేస్తూ మంచి లైఫ్‌స్టైల్ ఫాలో అవ్వాలి. దీంతో పాటు హెయిర్ కేర్ పాటించాలి. హెయిర్‌కేర్‌లో ముఖ్య భాగం జుట్టుకి ఆయిల్ మసాజ్ చేయడం.

జుట్టు పొడుగ్గా పెరిగేందుకు నూనె బాగా హెల్ప్ చేస్తుంది. అందుకోసం నూనెని ఇష్టంగా రాయడం కాదు. సరిగ్గా రాయాలి. అప్పుడే జుట్టుకి పోషణ అందుతుంది. జుట్టు పొడుగ్గా పెరుగుతుంది. మరి జుట్టుకి ఎలా మసాజ్ చేయాలో తెలుసుకోండి.

**నూనెని సెలక్ట్ చేసుకోవడం..**

ముందుగా జుట్టుకి నూనె రాయడానికి సరైన నూనెని ఎంచుకోండి. ఎప్పుడు ఒకే నూనె రాస్తామంటే కుదరదు. ఉదాహారణకి చలికాలంలో హెయిర్ ఎక్కువగా డ్రై అవుతుంది. కాబట్టి, మీరు రాసే ఏదైనా నూనెలో ఆముదం కలపండి. అదే వేసవిలో అయితే లైట్‌గా ఉండే ఆయిల్స్ ఎంచుకోండి. ఇలా ట్రై చేస్తే జుట్టు చిక్కుల్లేకుండా అందంగా పొడుగ్గా పెరుగుతుంది. అలానే మీ జుట్టుని బట్టి కూడా ఆయిల్‌ని సెలక్ట్ చేసుకోండి. మీది డ్రై హెయిర్ అయితే ఆయిలీగా ఉండేది.. మీది ఆయిలీ హెయిర్ అయితే లైట్‌గా ఉండే ఆయిల్ సెలక్ట్ చేసుకోండి.

జుట్టుని ఒత్తుగా పెంచే టిప్స్..?

జుట్టును ఒత్తుగా పెంచే చిట్కాలు?

**రాసే ముందు వేడిచేయడం..**

అదే విధంగా, రాసే ముందు ఏ నూనె అయినా కొద్దిగా వేడి చేయండి. ఇది డబుల్ ఆయిల్ మెథడ్‌లో అయినా, లేదా నేరుగా అయినా కొద్దిగా గోరువెచ్చగా చేసి ఆ తర్వాత నూనె రాయండి. దీంతో నూనె నేరుగా కుదుళ్ళలోకి చొచ్చుకుని పోతుంది.

**మసాజ్ చేయడం..**

ముందుగా నూనెని తీసుకుని తలపై వేయాలి. స్కాల్ప్‌పై వేసి వేళ్లతో 3 నుంచి 5 నిమిషాల పాటు మెల్లిగా మసాజ్ చేయాలి. తర్వాత మెల్లిగా తలముందు, వెనక భాగంలో కూడా సర్కిల్ మోషన్‌లో తలమొత్తానికి మసాజ్ చేయండి.

**రెగ్యులర్‌గా..**

జుట్టుకి నూనె రాయడం రెగ్యులర్‌గా చేస్తుండాలి. అయితే, నూనె మొత్తం అలానే ఉంచేయకూడదు. తలస్నానం చేసే ముందు రోజు లేదా అరగంట ముందు నూనె రాసి మసాజ్ చేయాలి. ఆ తర్వాత తలస్నానం చేస్తే మంచి రిజల్ట్ ఉంటుంది. ఇలా వారానికి రెండు, మూడు సార్లు చేయండి మీకే రిజల్ట్ కనిపిస్తుంది.

**ఎంతసేపు ఉండాలి..**నూనె రాసిన తర్వాత ఎంతసేపు అలానే ఉండాలనే డౌట్ కూడా చాలా మందికి ఉంటుంది. అయితే, ఇది మన హెయిర్‌ని బట్టి ఉంటుంది. మన స్కాల్ప్, హెయిర్ మరీ డ్రైగా ఉంటే రాత్రంతా ఉంచుకోవచ్చు. లేదంటే ఓ అరగంట ఉంచుకోవడం మంచిది. అయితే, ఎక్కువసేపు ఆయిల్ తలపై ఉన్న చుండ్రు వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, త్వరగా క్లీన్ చేసుకోవాలి.

గమనిక:నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఐస్‌వాటర్.. ఆరోగ్యానికి డేంజర్!



వేసవిలో ఎన్ని నీళ్లు తాగినా దాహం తీరదు. దాంతో మామూలు నీటికి బదులుగా ఫ్రిజ్‌లోని చల్లని నీటిని తాగడానికే ఆసక్తి చూపుతారు. ఇందుకోసం ఒకేసారి రెండుమూడు రోజులకు సరిపడా నీళ్లను బాటిళ్లలో నింపి.. ఫ్రిజ్‌లో పెట్టేస్తుంటారు. మరికొందరు బద్ధకస్తులైతే.. వారానికి సరిపడా స్టాక్‌ను ఒక్కసారే ఫ్రిజ్‌లో లోడ్ చేసేస్తారు. అయితే, తాగునీటిని ఇలా రోజుల తరబడి ఫ్రిజ్‌లో స్టోర్ చేయడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాగునీటిని రిఫ్రిజిరేటర్లో 24 గంటలు మాత్రమే ఉంచాలని చెబుతున్నారు. అంతకుమించి నిల్వ చేస్తే.. ఆ నీటిలో బ్యాక్టీరియా పెరుగుతుందట.

ఈ నీరు ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కాబట్టి, ఫ్రిజ్‌లో ఉంచే తాగునీటిని ప్రతి 24 గంటలకు మార్చడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక ప్లాస్టిక్ బాటిళ్లలో నీటిని నిల్వ చేయడం కూడా ఏమాత్రం మంచిదికాదని అంటున్నారు. అలాగే, ఫ్రిజ్ నీటిని తాగడంలోనూ కొన్ని జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు. ఫ్రిజ్‌లో ఉంచిన ఐస్ వాటర్‌ను అలాగే తాగకూడదు. చల్లదనం తగ్గిన తర్వాతే తీసుకోవాలి. ఎందుకంటే.. ఐస్‌వాటర్ నాడీ వ్యవస్థను చల్లబరుస్తుంది. దాంతో హార్ట్‌రేట్ తగ్గుతుంది. కొందరిలో ఈ పరిస్థితి గుండెపోటుకు దారితీస్తుంది. అదేవిధంగా భోజనం చేసిన వెంటనే చల్లని నీరు తాగితే..శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. తద్వారా బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఇక నిత్యం చల్లటి నీళ్లు తాగడం కూడా జీవక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. రోగ నిరోధక శక్తినీ తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా చల్లని నీరు తాగడం వల్ల మలబద్ధకం, గ్యాస్, కడుపునొప్పి సమస్యలూ చుట్టుముడతాయి. చల్లటి నీళ్లు నోటి ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తాయి. వీటివల్ల చిగుళ్ల నొప్పితోపాటు దంతాలు వదులుగా మారుతాయి. గొంతు ఇన్ఫెక్షన్ల ప్రమాదం కూడా ఉంది. ఇక మైగ్రేన్, సైనస్ సమస్యలు ఉన్నవారు.. వేసవిలోనైనా చల్లని నీటికి దూరంగా ఉండటమే మంచిది. ఒకవేళ వేసవిలో చల్లని నీరు తాగాలనిపిస్తే.. కుండ నీటిని తాగడం ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది.

# దివ్య ఔషధం పులిచింతాకు

చాంగేరి శాకమత్యుష్ణం కటురోచన పాచనమ్ కఫ వాతార్శః సంగ్రహణ్యతిసారజిత్

చాంగేరి (ఇండియన్ సొరెల్)ని తెలుగులో పులిచింత మొక్కలని పిలుస్తారు. 'పులిచెడ్డ, పులిచెట్ట' అని కూడా అంటుంటారు. తెలుగు, తమిళ, కన్నడ ఉష్ణమండల ప్రాంతాల్లో విస్తారంగా పెరుగుతుంది. మూడాకుల పొత్తిగా ఉండే చిన్న పొద ఇది. మౌలికంగా ఇది ఔషధంగా పనికొచ్చే మొక్క. ఆహార పదార్థంగా వాడుకోవటమూ ఉంది. పుల్లనిరుచి... జాఠరాగ్నివర్ధకం...

పుల్లని ఆకులే దీని ప్రత్యేకత. గోంగూర, చుక్కకూర, చింతచిగురుల్లాగే ఇవి కూడా పుల్లగా ఉంటాయి. ఎండించి దంచిన పొడిని ఆమ్‌చ్యూర్ లాగా వాడుకునేవారు. ఒకప్పుడు చింతపండు ఇప్పటిలాగా విపరీతంగా వాడేవారు కాదు. చింతపండువల్ల ఉప్పు, కారం కూడా అధికంగా కలపవలసి వస్తుంది. కాబట్టి చింతపండుని పరిమితంగా వాడేవారు. దానికి బదులుగా ఈ పులిచింత ఆకులు బాగా ఉపయోగపడేవి.

ఇలాగూ తినవచ్చు...ఆకుల్ని సన్నగా తరిగి మజ్జిగలో కలుపుకుని తాగితే అమీబియాసిస్ తగ్గుతుంది. నీళ్ల విరేచనాలు ఆగుతాయి. ఇరిటబుల్ బవుల్ సిండ్రోమ్‌తో బాధపడేవారికి ఉపయోగపడుతుంది. ఎండించి దంచిన పొడి అర చెంచా మోతాదులో, తేనెతో రంగరించి రోజూ తింటే కడుపులో నులిపురుగులు పోతాయి. ఈ ఆకులతో టీ కాచుకుని తాగితే జ్వరం తగ్గుతుంది.కొబ్బరి పచ్చడిలో పులిచింతాకులు



నాలుగు కలిపి నూరితే కమ్మగా ఉంటుంది. చారు, సాంబారు, పులుసు, సూపుల్లో పులుపు కోసం ఈ ఆకుల రసాన్ని కలుపుకుంటే గుణవర్ధకంగా ఉంటుంది. కూరల్లో పప్పుల్లో పులుపు కోసం కొద్దిగా ఈ ఆకుల్ని వాడుకోవచ్చు.చింతపండువల్ల శరీరంలో వాతం, కఫం పెరుగుతాయి. పులిచింత ఆకులు వాత కఫాల్ని నియంత్రిస్తాయి. వాపులు, నొప్పులు తగ్గుతాయి. జీర్ణకోశ వ్యాధుల్లో మేలు చేస్తుంది. విరేచనాలను తగ్గిస్తుంది. అమీబియాసిస్ లాంటి వ్యాధుల్లో ఔషధంగా పని చేస్తుంది. మలబద్ధకం వదిలించి, కాలవిరేచనం అయ్యేలా చేస్తుంది. కడుపులో నులిపురుగుల్ని వెళ్లగొడుతుంది. చింతపండుకు లేని ఈ ప్రయోజనాలు పులిచింతకి ఉన్నాయి కాబట్టి, ఇది వంటగదిలోకి చేరాల్సిన ఔషధం.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
10 | హైదరాబాద్ శుక్రవారం 09 । మే । 2025


# గురువారం నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై- నవభూమి:** పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ (గురువారం) నష్టాలతో ముగిశాయి. అయితే, భారత స్టాక్ మార్కెట్లు చాలా స్థిరంగా ఉన్నాయనే చెప్పుకోవాలి. నిన్న ఆపరేషన్ సిందూర్ మొదలై పాకిస్థాన్ మీద భారత్ దాడి చేసినప్పటికీ భారత మార్కెట్లు ఏమాత్రం జంకలేదు. అలాగే ఇవాళ కూడా పొరుగుదేశంతో యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ భారత మార్కెట్లు మొదటి అర్ధభాగం వరకూ చాలా స్థిరంగా కొనసాగాయి. అయితే, మార్కెట్ క్లోజింగ్ కు దాదాపు గంట సమయం ఉండనగా మార్కెట్లలో ఒత్తిడి ఏర్పడింది. మదుపర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో చివర్లో మార్కెట్లు డీలా పడ్డాయి.

ఈ నేపథ్యంలో నిఫ్టీ 140.60 పాయింట్లు కోల్పోయి 24,273.80 వద్ద ముగియగా, సెన్సెక్స్ 411.97 పాయింట్లు క్షీణించి 80,334.81 దగ్గర ముగిసింది. నిఫ్టీలో అతిపెద్ద నష్టాలు చవిచూసిన వాటిలో శ్రీరామ్ ఫైనాన్స్, ఎటర్నల్, ఎం అండ్ ఎం, హిందాల్కో ఇండస్ట్రీస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయి. లాభపడిన వాటిలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంక్, టెక్ మహీంద్రా ఉన్నాయి. ఐటీ, మీడియా మినహా అన్ని ఇతర రంగాల సూచీలు మెటల్, ఆయిల్ %ฌ% గ్యాస్, ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ 1-2 శాతం నష్టపోయాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.8 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1 శాతం పడిపోయాయి.






## భారీగా పతనమైన పాక్ స్టాక్ మార్కెట్లు.. నిలిచిపోయిన ట్రేడింగ్..




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరం కావడంతో గురువారం పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ట్రేడింగ్ గంటసేపు నిలిచిపో యింది. భారతదేశం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించిన తర్వాతి రోజే కరాచీ, లాహెూర్‌లలో పెద్ద పెద్ద పేలుళ్ల శబ్దాలు వినిపించాయని నివేదికలు వెలువడటంతో ఇన్వెస్టర్లలో భయాందోళనలు చెలరేగాయి. దీంతో కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో బెంచ్‌మార్క్ ఇండెక్స్ 100 రోజు ప్రారంభంలోనే 6 శాతానికి పైగా పడిపోయింది.

భారతదేశంతో ఉద్రిక్తతలు పెరగడంతో, మే 8, గురువారం పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ అమ్మకాల్లో తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఫలితంగా ఇంట్రాడే ట్రేడింగ్‌లో దాని బెంచ్‌మార్క్ ఇండెక్స్ 6.3% తగ్గి ట్రేడింగ్ ఆగిపోయింది. కరాచీ స్టాక్ మార్కెట్ నష్టాలను చవిచూడటం ఇది వరుసగా నాలుగో సెషన్. గత ట్రేడింగ్ సెషన్‌లో కూడా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని అనేక ప్రాంతాలలో భారతదేశం వైమానిక దాడులు ప్రారంభించిన తర్వాత పాకిస్థాన్ స్టాక్‌లు కుప్పకూలాయి. కాగా, బుధవారం నాడు %ఖూజు%100 6,948.73 పాయింట్లు లేదా 6.32 శాతం క్షీణించి 103,060.30 వద్ద ముగిసింది. తర్వాత 100 ప్యాక్ ఇండెక్స్ 3,559.48 పాయింట్లు లేదా 3.13 శాతం పెరిగి 1,10,009.03 వద్ద ముగిసింది. ఇదిలా ఉంటే, భారత స్టాక్ మార్కెట్లు ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా సాఫీగా సాగుతున్నాయి.

జియోకు పెరిగిన కస్టమర్లు దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో కస్టమర్లను ఆకట్టుకోవడంలో దూసుకుపోతున్నది. మార్చి నెలలోనూ 21.74 లక్షల మంది జియో నెట్‌వర్క్ పరిధిలోకి చేరడంతో మొత్తం సంఖ్య 46.97 కోట్లకు చేరుకున్నారని టెలికం నియంత్రణ మండటి ట్రాయ్ వెల్లడించింది.

## జియోకు పెరిగిన కస్టమర్లు




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో కస్టమర్లను ఆకట్టుకోవడంలో దూసుకుపోతున్నది. మార్చి నెలలోనూ 21.74 లక్షల మంది జియో నెట్‌వర్క్ పరిధిలోకి చేరడంతో మొత్తం సంఖ్య 46.97 కోట్లకు చేరుకున్నారని టెలికం నియంత్రణ మండటి ట్రాయ్ వెల్లడించింది.అలాగే భారతీ ఎయిర్‌టెల్ పరిధిలోకి 12.50 లక్షల మంది చేరడంతో మొత్తం సంఖ్య 38.98 కోట్లకు చేరుకున్నారు. కానీ, వొడాఫోన్ ఐడియా మాత్రం 5.41 లక్షల మంది మొబైల్ కస్టమర్లను కోల్పోయింది. దీంతో కంపెనీ కస్టమర్ల సంఖ్య 20.53 కోట్లకు పడిపోయారు.

## పీఎన్‌బీ లాభం రూ. 4567 కోట్లు

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) మార్చి 31వ తేదీతో ముగిసిన నాలుగో త్రైమాసికంలో మంచి ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ కాలానికి బ్యాంకు రూ.4,567 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.3,010 కోట్లతో పోలిస్తే ఇది 52 శాతం ఎక్కువ. ఇదే సమయంలో బ్యాంకు స్థూల ఆదాయం రూ.32,361 కోట్ల నుంచి రూ.36,705 కోట్లకు చేరింది. క్యూ4లో వ్యాపా ర వృద్ధితో పాటు మాఫీ చేసిన రుణాల్లో రూ.4,926 కోట్లు వసూలు కావడం, ట్రెజరీ ఆదాయం రూ.1,157 కోట్ల నుంచి రూ.4,314 కోట్లకు చేరడం ఇందుకు ప్రధాన కారణమని పీఎన్‌బీ ఎండీ, సీఈఓ అశోక్ చంద్ర చెప్పా రు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కూడా బ్యాంకు నికర లాభం రూ.8,245 కోట్ల నుంచి రూ.16,630 కోట్లకు పెరిగింది. స్థూల ఆదాయం రూ.1,20,285 కోట్ల నుంచి రూ.1,38,070 కోట్లకు చేరింది. దీంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2 ముఖ విలువ ఉన్న ఒక్కో ఈక్విటీ షేరుపై వాటాదారులకు రూ.2.90 చొప్పున డివిడెండ్ చెల్లించాలని పీఎన్‌బీ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

**3,000 కొలువులు**

వ్యాపార విస్తరణ కోసం ఈ ఆర్థిక సంవత్సరం కొత్తగా 200 శాఖలు ప్రారంభించబోతున్నట్టు బ్యాంకు ఎండీ తెలిపారు. దీంతో ఆఫీసర్లు, ఇతర కేడర్లలో కొత్తగా 3,000 మంది ఉద్యోగులను కూడా బ్యాంకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిక్రూట్ చేసుకోనుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా తమ నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 2.8 నుంచి 2.9 శాతం మధ్య ఉండే అవకాశం ఉందన్నారు.

## కోల్ ఇండియా లాభంలో క్షీణత

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రభుత్వ రంగంలోని కోల్ ఇండి యా లిమిటెడ్ (సీఐఎల్) 2024-25 ఆర్థిక సంవత్సరం ఫలితాలు మార్కెట్‌ను నిరాశ పరిచా యి. ఈ కాలానికి కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.37,402.29 కోట్ల నుంచి రూ.35,358.16 కోట్లకు పడిపోయింది. ఆదాయం మాత్రం స్వల్పంగా పెరిగి రూ.1,52,731.5 కోట్ల నుంచి రూ.1,52,888.98 కోట్లకు చేరింది. అయితే మార్చి 31వ తేదీతో ముగిసిన నాలుగో త్రైమాసికంలో మాత్రం సీఐఎల్ నికర లాభం, గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 12 శాతం పెరిగి రూ.9,604 కోట్లకు చేరింది. ఇదే సమయంలో ఆదాయమూ రూ.40,457.59 కోట్ల నుంచి రూ.41,761.76 కోట్లకు చేరింది.

నాలుగో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు బాగుండడంతో రూ.10 ముఖ విలువ ఉన్న ఒక్కో షేరుపై రూ.5.15 చొప్పున తుది డివిడెండ్ చెల్లించాలని కంపెనీ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది. సీఐఎల్ ఇప్పటికే ఒక్కో షేరుపై రూ.21.35 చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లించింది.

# ప్రోగా మారిన భారతదేశపు బెస్ట్-సెల్లింగ్ ఈవీ

## రూ. 17,49,800 కే లభిస్తుంది



**గురుగ్రామ్-నవభూమి:** JSW MG మోటార్ ఇండియా ఈరోజు MG Windsor PROని ప్రారంభించింది. కొత్త 52.9 kWh బ్యాటరీ ప్యాక్ తో పాటు కొత్త టెక్ మరియు భద్రతా ఫీచర్ల యొక్క చేరికతో వ్యాపార తరగతి ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. ప్రారంభమైన నాటి నుండి MG Windsor కస్టమర్ ప్రతిస్పందనను పొందింది మరియు PRO సిరీస్ చేరిక దీని మార్కెట్ సామర్థ్యాన్ని మరింత శక్తివంతం చేస్తుంది. ఆకర్షణీయమైన పరిచయపు BaaS ధర రూ. 12.49L+ రూ. 4.5/కిమీ మరియు ఎక్స్-షోరూం ధర రూ. 17,49,800కి (మొదటి 8,000 బుక్కింగ్స్ పై చెల్లుతుంది)కి ప్రారంభించబడిన ఎంజి విండ్సర్ పిఆర్ఓ EV%లకు వేగవంతమైన మార్పును కలిగించడాన్ని వాగ్దానం చేసింది. రూ.12.49 లక్షలుంరూ.4.5/కిమీ,రూ.17,49,800

JSW JSW MG మోటార్ ఇండియా భారతదేశపు కారు బయ్యర్ల కోసం EV యజమానిని సులభంగా అందచేయడానికి ఒక వినూత్నమైన యాజమాన్య ప్యాకేజీ తమ మొదటి బ్యాటరీ ఏజ్-ఏ సర్వీస్ కు తమ చేరికను విస్తరించడానికి IDFC ఫస్ట్ బ్యాంక్ మరియ కోటక్ మహీంద్రా ప్రైమ్ వంటి కొత్త ఫైనాన్షియర్స్ ను చేర్చుకుంది. ఈ వినూత్నమైన యాజమాన్య పథకం సెప్టెంబర్ 2024లో ప్రారంభించబడింది మరియు నేడు అది బజాజ్ ఫిన్ సర్వ్, హీరోఫిన్ కార్ప్, ఇకోఫై, విద్యుత్ టెక్, IDFC ఫస్ట్ బ్యాంక్ మరియు కోటక్ మహీంద్రా ప్రైమ్ వంటి ఆరు ఫైనాన్షియర్స్ ను మద్దతు చేస్తోంది. కంపెనీ MG Windsor PRO యొక్క మొదటి యజమానికి జీవిత కాలం బ్యాటరీ వారంటీని అందిస్తుంది. ఇంకా, JSW MG మోటార్ ఇండియా MG Windsor PRO కోసం 3-60 హామీ గల బైబ్యాక్ ప్లాన్ ను అందిస్తోంది మరియు ఇది 3 సంవత్సరాలు తరువాత తమ విలువలో 60% కలిగి ఉంటుంది.MG Windsor PRO, విడుదల గురించి అనురాగ్ మెహ్ రోత్రా, మేనేజింగ్ డైరెక్టర్, JSW MG Motor India మాట్లాడుతూ, "భారతదేశపు 4%W-EV శ్రేణి అభివృద్ధిని వేగవంతం చేయడంలో MG Windsorకీలకమైనది, తన ఆకర్షణీయమైన విలువ ప్రతిపాదికతో కస్టమర్లను సంపాదించింది. ముందుగా కొనుగోలు చేసిన కస్టమర్లు అందించిన సానుకూలమైన ప్రచారంతో దీనిని వేగంగా స్వీకరిస్తున్నారు, ఇది మెట్రో నగరాలను మించి టియర్ 2 మరియు 3 మార్కెట్లలో కూడా చేరింది. సంప్రదాయానికి భిన్నంగా ఉండే ఉత్పత్తిని పరిచయం చేయడం ద్వారా, మేము కొత్త బయ్యర్లతో విజయవంతంగా సంబంధాన్ని కలిగి ఉన్నాము. మా భాగస్వాములతో పాటు, సరైన టెక్నాలజీతో సరైన సమయంలో సంబంధిత ఆవిష్కరణలను అందచేయడం ద్వారా భారతదేశపు ఆటో దృశ్యాన్ని పునర్నిర్వచించడానికి మేము కట్టుబడ్డాము. MG Windsor PRO విడుదల అనేది విస్తరించబడిన ఎంపికలను కేటాయించడానికి, సాధారణంగా EVలలో గొప్ప ఆత్మవిశ్వాసం కలిగించడానికి మరియు సుస్థిరమైన ప్రయాణం యొక్క భవిష్యత్తులోకి ఆత్మవిశ్వాసంతో ప్రవేశించడానికి మరింతమంది కస్టమర్లను ఆహ్వానించడానికి మా నిబద్ధతను సూచిస్తోంది."PRO బ్యాటరీ, ఇంటీరియర్స్ - స్టైల్: ద విండ్సర్ PRO, ఇప్పుడు పెద్ద 52.9 kWh ప్యాక్ తో లభిస్తోంది. పొడిగించబడిన ధృవీకరించబడిన రేంజ్ 449 కిమీ ని అందిస్తోంది, కాగా 136 PS పవర్ ను మరియు 200 Nm తక్షణ టార్క్ ను అందిస్తోంది.

## ఆంధ్రప్రదేశ్‌లో 2వ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌ను ప్రారంభించిన కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ





**శ్రీకాకుళం-నవభూమి:** కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ, ఆంధ్ర ప్రదేశ్‌లో తమ రెండవ ఎక్స్‌క్లూజివ్ షోరూ మ్‌ను శ్రీకాకుళంలో ప్రారంభించినట్లు వెల్లడిం చింది. పాలకొండ రోడ్ , గాంధీ పార్క్ పక్కన ఉన్న ఈ షో రూమ్ ప్రారంభోత్సవంలో హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు -మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఘనశ్యామ్ ధోలాకియా పాల్గొన్నారు.మాతృ దినోత్సవం సమీపిస్తోన్న వేళ ప్రత్యేకంగా తీర్చి దిద్దిన ఆభరణాల కలెక్షన్ ను వినియోగదారులు అన్వేషించవచ్చు. డైమండ్ జ్యువెలరీ మేకింగ్ ఛార్జీలపై 50 - 100% వరకు తగ్గింపును అందుకోవచ్చు. ఈ ప్రారంభం గురించి హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు - మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఘనశ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ " ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికంగా మహెూన్నత రాష్ట్రం కావటం తో పాటుగా ఆభరణాలకు పెరుగుతున్న మార్కెట్ గానూ నిలుస్తోంది. మా ప్రత్యేక షోరూమ్‌ను శ్రీకాకుళానికి తీసుకురా వడం మాకు చాలా ఆనందంగా ఉంది. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆభరణాల బ్రాండ్‌గా ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న మేము , ప్రతి మహిళ వజ్రాల ఆభరణాలను సొంతం చేసుకోవాలనే కలను నిజం చేస్తాము..." అని అన్నారు. కిస్నా డైమండ్ - గోల్డ్ జ్యువెలరీ డైరెక్టర్ శ్రీ పరాగ్ షా మాట్లాడుతూ "మా శ్రీకాకుళం షోరూమ్ స్థానిక సౌందర్యాన్ని ప్రతిబింబించే డిజైన్లను ఆధునికత జోడించి అందిస్తుంది. ఇవి మదర్స్ డేకి సరిగ్గా సరిపోయేలా ఉంటాయి. మా ప్రత్యేక కలెక్షన్ ను అన్వేషించడానికి మరియు ఈ మదర్స్ డేని చిరస్మరణీయంగా మార్చుకోవడానికి మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము..." అని అన్నారు. కిస్నా ఫ్రాంచైజ్ పార్టనర్, శ్రీమతి సరిత - శ్రీ శ్రీనివాస రావు పుట్నూరు మాట్లాడుతూ : " నమ్మకమైన వారసత్వం ను శ్రీకాకుళంకు తీసుకువస్తూ కిస్నా తో భాగస్వామ్యం చేసుకోవటం పట్ల సంతోషంగా ఉన్నాము" అని అన్నారు. కమ్యూనిటీకి తిరిగి ఇవ్వాలనే కిస్నా నిబద్ధతకు అనుగుణంగా, ఈ బ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. వెనుకబడిన వర్గాల

## పెరిగిన బంగారం, వెండి ధరలు.. ఎంతంటే..

**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం వెండి కి మార్కెట్ లో ఎప్పుడూ డిమాండ్ (%ణవముఅం%) ఉంటుంది. గత కొంత కాలం నుంచి గోల్డ్, సిల్వర్ ధరలు పరుగులు పెడుతున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని విధంగా వీటి ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఒక్కోసారి మార్కెట్లో ధరలు పెరిగితే మరి కొన్నిసార్లు తగ్గుతూ కనిపిస్తాయి. గత మూడు నాలుగు రోజుల నుంచి గోల్డ్, వెండి ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం బంగారం, వెండి ధరలు పెరిగాయి.

పసిడి లక్ష రూపాయలు దాటింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర మరో రూ.1,000 పెరిగి రూ.1,00,750కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛత లోహం సైతం రూ.1,050 పెరుగుదలతో రూ.1,00,350కి ఎగబాకింది. కిలో వెండి కూడా రూ.440 పెరిగి రూ.98,940 ధర పలికింది. అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత తగ్గించనుందన్న అంచనాలతో అంతర్జాతీయంగా వీటి ధరలు మళ్లీ ఎగబాకడం, భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రమైన పెట్టుబడి సాధనంగా పేరున్న బంగారానికి దేశీయంగా డిమాండ్ పెరగడం ఇందుకు ప్రధాన కారణం. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం 3,369 డాలర్లు, వెండి 32.81 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యాయి.

కాగా గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 90,760గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 99,010గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

దేశవ్యాప్తంగా బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే.




కోల్‌కతా- రూ.90,760, రూ.99,010
చెన్నై- రూ.90,760, రూ.99,010
బెంగళూరు- రూ.90,760, రూ.99,010
పుణె- రూ.90,760, రూ.99,010
అహ్మదాబాద్- రూ.90,810, రూ.99,060
భోపాల్- రూ.90,810, రూ.99,060
కోయంబత్తూర్- రూ.90,760, రూ.99,010
పట్నా- రూ.90,810, రూ.99,060
సూరత్- రూ.90,810, రూ.99,060
పుదుచ్చేరి- రూ.90,760, రూ.99,010

బంగారం స్వచ్ఛమైనదా కాదా, ఇలా చెక్ చేయండి

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి %×ూా% (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్ మార్కులను ఇస్తుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో రాగి, వెండి, జింక్ వంటి 9% ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 22 క్యారెట్ల బంగారం 0.916 స్వచ్ఛతను కలిగి ఉండాలి (22/24 = 0.916). 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంలో ఎలాంటి కల్తీ ఉండదు.

## పర్సనల్ లోన్ ముందుగానే క్లోజ్ చేయాలనుకుంటున్నారా




**న్యూఢిల్లీ-నవభూమి:** మీరు తీసుకున్న పర్సనల్ లోన్‌ను ముందుగా క్లోజ్ చేయాలనుకుంటు న్నారా? అయితే దీనికి సంబంధించిన అర్హత, ముందస్తు ముగింపు ఛార్జీలుబీ ఇతర ముఖ్యమైన విషయాలను తెలుసుకోవడం చాలా అవసరం. సరైన అవగాహనతో మీరు మీ రుణాన్ని త్వరగా క్లోజ్ చేసుకోవచ్చు. వడ్డీ భారాన్ని తగ్గించుకోవచ్చు. ప్రముఖ బ్యాంకులో వ్యక్తిగత రుణాన్ని ముందు గా క్లోజ్ చేయడం వల్ల దీర్ఘకాలికంగా వడ్డీ చెల్లింపులపై గణనీయమైన ఆదా ఉంటుంది. ఇది ఆర్థికంగా ఎంతో ఊరటనిస్తుంది. అయితే, ఈ ప్రక్రియను ప్రారంభించే ముందు, సంబంధిత ఛార్జీలు, అర్హత ప్రమాణాలు సహా ఇతర నిబంధనలు, షరతులను స్పష్టంగా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.సాధారణంగా బ్యాంకులు వ్యక్తిగత రుణాన్ని కనీసం 12 ఈఎంఐలు చెల్లించిన తర్వాత మాత్రమే ముందుగా క్లోజ్ చేయడానికి అనుమతిస్తాయి. ఈ కాలానికి ముందే రుణాన్ని మూసివేయడానికి ప్రయత్నిస్తే, అలాంటి అభ్యర్థనను బ్యాంకులు తిరస్కరించే అవకాశం ఉంది. అంతేకాకుండా, కొన్నిసార్లు అదనపు ఛార్జీలు కూడా విధించవచ్చు. మీ పరిస్థితి గురించి మీ బ్యాంకుతో చర్చించి, వారి విధానాలు, నియమాల ప్రకారం పరిష్కారం పొందడానికి ప్రయత్నించవచ్చు.

**పర్సనల్ లోన్ ముందుగా క్లోజ్ చేయడం ఎలా?**

మీ రుణాన్ని ముందుగా క్లోజ్ చేయాలనే అభ్యర్థనను మీరు నేరుగా మీ సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లి తెలియజేయాలి. మీ లోన్ ఖాతా నంబర్, సంబంధిత పత్రాలు (ఉదాహరణకు, లోన్ అప్రూవల్ లెటర్, అకౌంట్ స్టేట్మెంట్) సిద్ధం చేయండి. చెల్లుబాటు అయ్యే ఫొటో, గుర్తింపు రుజువు (ఉదాహరణకు, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, పాస్‌పోర్ట్) వంటివి ఉండాలి. చివరి ఈఎంఐ చెల్లింపు రుజువు కూడా ఉండాలి.బ్యాంకు అందించే ముందస్తు ముగింపు ఫారమ్‌ను తీసుకొని పూర్తిగా నింపండి. వర్తించే ఏదైనా ముందస్తు ముగింపు ఛార్జీలతో సహా మొత్తం బకాయి ఉన్న రుణ మొత్తాన్ని చెల్లించండి. పేమెంట్ చేసిన తర్వాత బ్యాంకు నుంచి రసీదుబీ అక్‌నాలెడ్జ్‌మెంట్ తప్పకుండా తీసుకోండి. కొన్ని రోజుల్లో, బ్యాంకు మీకు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ లోన్ క్లోజర్ సర్టిఫికేట్‌ను జారీ చేస్తుంది.


**ముందస్తు ముగింపు ఛార్జీలు ఎలా?**

ముందస్తు ముగింపు ఛార్జీలు సాధారణంగా రుణదాత, %జువీ×% కాలవ్యవధిని బట్టి మారుతూ ఉంటాయి. సాధారణంగా, 13-24 నెలల మధ్య క్లోజ్ చేస్తే 4 శాతం, 25-36 నెలల మధ్య క్లోజ్ చేస్తే 3 శాతం, 48 నెలల తర్వాత ఉచితంగా ఉంటుంది. ఇక్కడ చర్చించిన ఛార్జీలు కేవలం ఉదాహరణ కోసం మాత్రమే అని గుర్తుంచుకోవడం ముఖ్యం. ఇవి లోన్ మొత్తం, ఆర్థిక సంస్థ, తిరిగి చెల్లించే మొత్తం కాలవ్యవధి వంటి అనేక ఇతర అంశాలపై ఆధారపడి ఉంటాయి. పూర్తి వివరాల కోసం మీ బ్యాంకుల్ని సంప్రదించడం మంచిది. ఈ ఛార్జీలపై వర్తించే పన్నులు అదనంగా ఉంటాయి.

**క్లోజ్ చేసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

మీ బ్యాంకు నుంచి లోన్ క్లోజర్ సర్టిఫికేట్‌ను తప్పకుండా పొందండి. ఇవి మీ క్రెడిట్ హిస్టరీ బాగుండటానికి చాలా ముఖ్యం. కొంతకాలం తర్వాత మీ క్రెడిట్ రిపోర్ట్‌ను తనిఖీ చేసి, లోన్ క్లోజ్ అయినట్లుగా ఉందో లేదో నిర్ధరించుకోండి. సంబంధిత అన్ని పత్రాలను మీ వద్ద భద్రంగా ఉంచుకోండి.

## 'ఆపరేషన్ సిందూర్'.. వెనక్కి తగ్గిన రిలయన్స్.. పొరపాటు జరిగిందంటూ ప్రకటన!




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత సాయుధ దళాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పేరును ట్రేడ్‌మార్క్ చేసుకోవాలన్న యత్నాలపై రిలయన్స్ ఇండస్ట్రీస్ వెనక్కి తగ్గింది. ఈ వ్యవహారంపై తీవ్ర దుమారం రేగిన నేపథ్యంలో, తమ సంస్థలోని ఒక జూనియర్ ఉద్యోగి అనుమతి లేకుండా ఈ దరఖాస్తును దాఖలు చేశాడని రిలయన్స్ తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. బిలియనీర్ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఛైర్మన్ ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ 'ఆపరేషన్ సిందూర్' ట్రేడ్‌మార్క్ కోసం దరఖాస్తు చేసిందన్న వార్తలు ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ దరఖాస్తును ఉపసంహరించుకుంటున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

**రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రకటన ఇదే..**

"భారతీయుల ధైర్యానికి ఒక బలమైన చిహ్నంగా దేశ ప్రజల మనస్సుల్లో నిలిచిపోయిన 'ఆపరేషన్ సిందూర్' అనే పదాన్ని ట్రేడ్‌మార్క్ చేసే ఉద్దేశం రిలయన్స్‌కు లేదు. రిలయన్స్ ఇండస్ట్రీస్ యూనిట్ అయిన జియో స్టూడియోస్, ఒక జూనియర్ సిబ్బంది.. అనుమతి లేకుండా పొరపాటున దాఖలు చేసిన తమ ట్రేడ్‌మార్క్ దరఖాస్తును ఉపసంహరించుకుంది. పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పట్ల రిలయన్స్ ఇండస్ట్రీస్ సహా దానిలోని ప్రతి ఒక్కరూ ఎంతో గర్విస్తున్నారు. ఉగ్రవాదం అనే దుష్ట శక్తిపై భారతదేశం చేస్తున్న తిరుగులేని పోరాటంలో మన ధైర్యవంతులైన సాయుధ దళాలు గర్వించదగిన విజయం ఇది. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం, సాయుధ దళాలకు రిలయన్స్ పూర్తిగా మద్దతు ఇస్తుంది. 'ఇండియా ఫస్ట్' అనే మా నినాదానికి మేము కట్టుబడి ఉన్నాం."

**ట్రేడ్‌మార్క్ కోసం దరఖాస్తుల వెల్లువ..**

ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ , ఇండియన్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, 'ఆపరేషన్ సిందూర్' పేరును లేదా దానిని పోలి ఉండే టైటిల్స్‌ను రిజిస్టర్ చేసుకోవడానికి 30కి పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుదారులలో జాన్ అబ్రహం, ఆదిత్య ధర్ వంటి ప్రముఖ నిర్మాతలు కూడా ఉన్నారు.

టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్

**టర్మ్ ఇన్సూరెన్స్ - ఉచిత కోట్ పొందండి**

కామర్స్ అండ్ ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా అప్లికేషన్ వెబ్‌సైట్ ప్రకారం, మే 7, 2025న ఉదయం 10:42 నుంచి సాయంత్రం 6:27 మధ్య ఎడ్యుకేషన్, ఎంటర్‌టైన్‌మెంట్, మీడియా, కల్చరల్ సర్వీసెస్‌ను కవర్ చేసే నైస్ క్లాసిఫికేషన్ క్లాస్ 41 కింద నాలుగు ట్రేడ్‌మార్క్ దరఖాస్తులు దాఖలయ్యాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ మే 7న ఉదయం 10:42 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' కోసం మొదటి ట్రేడ్‌మార్క్ దరఖాస్తును దాఖలు చేసింది. ఆ తర్వాత 24 గంటల్లో మిగిలిన 3 దరఖాస్తులు కూడా ఎంటర్‌టైన్‌మెంట్, ఎడ్యుకేషన్, కల్చరల్, మీడియా సర్వీసెస్‌ను కవర్ చేసే క్లాస్ 41 కింద ప్రత్యేక హక్కుల కోసం దాఖలయ్యాయని ఏఎన్ఐ నివేదించింది.ట్రేడ్‌మార్క్ నిబంధనలు ఏమి చెబుతున్నాయి?


భారతీయ సైనిక చర్యల పేర్లకు ప్రభుత్వం ద్వారా ఆటోమేటిక్‌గా మేధో సంపత్తి రక్షణ ఉండదు. రక్షణ మంత్రిత్వ శాఖ కూడా తరచుగా ఈ పేర్లను నమోదు చేయదు లేదా వాణిజ్యం కోసం అంగీకరించదు. వీటిని ప్రత్యేక చట్టబద్ధమైన %ఖూ% ఫ్రేమ్‌వర్క్ కింద కూడా పరిగణించరు. కాబట్టి.. ప్రభుత్వం లేదా రక్షణ మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోకపోతే, ఈ పేర్లు.. సంస్థలు లేదా వ్యక్తులు ట్రేడ్‌మార్క్ హక్కుల కోసం క్లెయిమ్ చేయడానికి అందుబాటులో ఉంటాయి.

అయితే, భారత ట్రేడ్‌మార్క్ చట్టం తప్పుదోవ పట్టించే, అభ్యంతరకరమైన లేదా ప్రజా విధానానికి విరుద్ధమైన ట్రేడ్‌మార్క్ దరఖాస్తులను తిరస్కరించే అధికారాన్ని రిజిస్ట్రార్‌కు ఇస్తుంది. దరఖాస్తు తేదీ, సమయం ముఖ్యమైనప్పటికీ, భారత ట్రేడ్‌మార్క్ చట్టం మొదటి దరఖాస్తుదారునికి (ఈ సందర్భంలో రిలయన్స్ ఇండస్ట్రీస్) ట్రేడ్‌మార్క్ హక్కులను హామీ ఇవ్వదు.

**ఏమిటీ ఆపరేషన్ సిందూర్?**

భారత సాయుధ దళాలు బుధవారం (మే 7) తెల్లవారుజామున పాకిస్థాన్, పాక్ ఆక్రమిత జమ్ముకశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించాయి. ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ఇది ప్రతీకార చర్య. ఈ దాడిలో ఒక నేపాలీ జాతీయుడితో సహా 26 మంది పౌరులు మరణించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్ శుక్రవారం 09 । మే । 2025




## ఇండియా డ్రోన్ అటాక్స్.. లబోదిబోమంటూ పాక్ ప్రెస్‌మీట్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆపరేషన్ సిందూర్ అప్‌డేట్స్: కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు పాకిస్థాన్ ప్రకటించగా, ఇస్లామాబాద్, లాహోర్‌లలో "సాంకేతిక కారణాల వల్ల" కొంత సమయం మూసివేసినట్లు పాకిస్తాన్ పౌర విమానయాన సంస్థ తెలిపింది.

## సవాల్ చేస్తే చావుదెబ్బే.. దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీ: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ-నవభూమి:** సవాల్ చేయడాలు, కుతంత్రాలు చేస్తూ కపటనాటకాలాడితే చావుదెబ్బ తీస్తామంటూ పాకిస్థాన్ ను హెచ్చరించారు భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్. దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీ అని చెప్పిన రాజ్‌నాథ్ "మా సార్వభౌ మత్వాన్ని ఎవరు సవాల్ చేయలేరు. ఒక వేళ అలా అనుకుంటే ఊరుకునేది లేదు. దాడులకు ప్రతి దాడులు తప్పవు. దేశ సమగ్రత, భద్రతే మాకు ముఖ్యం. మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నాం." అని రాజ్ నాథ్ సింగ్ పాకిస్థాన్ కు తేల్చి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందన్న ఆయన.. భారతదేశ సహనాన్ని పరీక్షించొద్దని పాక్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సింధూర్ ఇవాళ(గురువారం) కూడా కొనసాగుతోందని రాజ్ నాథ్ సింగ్ ప్రకటించారు. భారతదేశ సంరక్షణ అన్నింటికంటే ముఖ్యమని ఆయన అన్నారు. పాకిస్తాన్‌పై కచ్చితమైన దాడులు చేసిన భారత సాయుధ దళాలను రాజ్ నాథ్ మరోసారి ప్రశంసించారు. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రధాని మోదీ చాలా ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. రక్షణ రంగ ఉత్పత్తి, సాధికారతపై మోదీ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రక్షణ రంగంలో సార్వభౌమాధికారం ఉండాలని ప్రధాని మోదీ చెప్పేది ఇందుకేనని రాజ్ నాథ్ వెల్లడించారు.

## ఆపరేషన్ సిందూర్‌లో స్కై స్ట్రైకర్స్ కీలకం



**న్యూఢిల్లీ-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ ప్రతీకార చర్యలు పేరుతో ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ సిందూర్‌లో వినియోగించిన ఆత్మాహుతి డ్రోణులు.. స్కై స్ట్రైకర్స్ అత్యంత కీలక పాత్ర పోషించాయి. వీటిని బెంగళూరులో తయారు చేశారు. పశ్చిమ బెంగళూరులోని అల్ఫా డిజైన్ టెక్నాలజీతోపాటు ఇజ్రాయెల్‌కు చెందిన ఎల్‌బిట్ సిస్టమ్స్ సంస్థలు వీటిని సంయుక్తంగా రూపొందించాయి. ఇవి ఏ సమయంలోనైనా అత్యవసరం అవుతాయని భారత సైన్యం భావించింది. అందులోభాగంగా 2021లో 100 స్కై స్ట్రైకర్స్‌ను తయారు చేయాలంటూ ఈ సంస్థకు ఆర్డర్ ఇచ్చింది. గతంలో బాలాకోట్‌లో సర్జికల్ స్ట్రైక్స్ జరిగిన నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా వీటిని తయారు చేయాలని భారత్ సైన్యం భావించింది. ఆ క్రమంలో ఆర్డర్ చేసినట్లు తెలుస్తోంది. ఒకొక్క స్కై స్ట్రైకర్ డ్రోణి.. 5 కేజీలు లేదా 10 కేజీల బరువు ఉంటుంది. దీని పరిధి 100 కిలోమీటర్ల వరకు ఉంటుంది. తక్కువ ఎత్తులో సైతం ఈ డ్రోణులు పని చేస్తాయి. అయితే స్కై స్ట్రైకర్ తయారీ చాలా ఖర్చుతో కూడుకున్నది. భవిష్యత్తులో వీటిని వినియోగించే ఆస్కారం అధికంగా ఉంటుందనే అభిప్రాయం సైనిక వర్గాల్లో వ్యక్తమవుతోంది. లక్ష్యాలను ఛేదించడంలో.. సైనిక బలగాలకు పరిస్థితులపై అవగాహన కల్పించడంతోపాటు ఖచ్చితత్వాన్ని సైతం స్కై స్ట్రైకర్స్ మెరుగుపరు చనున్నాయి. మరి ముఖ్యంగా ప్రత్యేక భద్రతా దళాల కార్యకలాపాలు వీటిని వినియోగించనున్నాయి.

## భారత్-పాక్ ఉద్రిక్తతల వెనక చైనా కుట్ర ఉంది.. అమెరికా వ్యాపారవేత్త కామెంట్ వైరల్

**న్యూఢిల్లీ-నవభూమి:** ఏప్రిల్ 22, పాక్ ప్రేరేపిత ఉగ్రమూకలు అకస్మాత్తుగా భారత్‌పై అకారణంగా విషం కక్కిన రోజు ఇది. కశ్మీర్‌లో ప్రశాంత వాతావరణాన్ని చూసి ఓర్వలేక దాయాది దేశం ఎప్పటిలాగే తన కుయుక్తులను అమలు చేసిందని ఇప్పటివరకూ విశ్లేషణలు వెలువడ్డాయి. అయితే, దీని వెనక చైనా హస్తం ఉందని ఓ అమెరికా వ్యాపారవేత్త తాజాగా పేర్కొన్నారు. అమెరికా వాణిజ్య సుంకాల విధింపు తరువాత భారత్ వాణిజ్యపరంగా తనకు పోటీగా మారిన తరుణంలో ప్రాంతీయ ఉద్రిక్తతల కుంపట్లు రాజేస్తోందని ఎక్స్ వేదికగా కుండబద్దలు కొట్టారు. అమెరికన్ వ్యాపారవేత్త ప్యాట్రిక్ బెట్ డేవిడ్ ఈ మేరకు వెలిబుచ్చిన అభిప్రాయం ప్రస్తుతం నెట్టింట పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది. "భారత్, పాక్ మధ్య ఈ టైంలో ఉద్రిక్తతలు రేగడం ఆసక్తికరం. యాపిల్ లాంటి అంతర్జాతీయ సంస్థలు తమ కార్యకలాపాలను భారత్‌కు మళ్లిస్తున్నామని ప్రకటించగానే భారత్, పాక్ మధ్య యుద్ధ వాతావరణం మొదలైంది. అమెరికా విధించిన సుంకాలు చైనాను దారుణంగా దెబ్బతీస్తున్నాయి. వాణిజ్యం భారత్ వైపు మళుతోంది. దీంతో, తనకు పోటీగా నిలవగలిగిన ఓకే ఒక దేశంలో చైనా ఉద్రిక్తతలను ఈ విధంగా ప్రోత్సహిస్తోంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. యాపిల్ సంస్థ తన ఐఫోన్ ఉత్పత్తిని భారత్‌కు మళ్లిస్తున్నట్టు ఇటీవల ప్రకటించడం వాణిజ్య ప్రపంచంలో సంచలనంగా మారింది. చైనా కేంద్రంగా ఉన్న గ్లోబల్ సప్లయ్ చైన్‌ను సమూలంగా మార్చివేసే ఘటన ఇది. 2026 ఆర్థిక సంవత్సరంలో 40 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లు భారత్‌లో ఉత్పత్తి చేయించాలని యాపిల్ నిర్ణయించుకుంది. దీంతో, అమెరికాలో విక్రయించే ఐఫోన్లన్నీ దాదాపుగా భారత్‌లో తయారవుతాయి. యాపిల్‌కు చైనా సంస్థల అవసరం తగ్గిపోతుంది. ఈ విషయంలో యాపిల్ సీఈఓ టిమ్ కుక్ ఇప్పటికే విస్పష్టమైన ప్రకటన చేశారు. భారత్‌లోని ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్‌తో కలిసి ఐఫోన్ తయారీ కార్యకలాపాలను విస్తరించనున్నట్టు తెలిపారు. యాపిల్ సప్లై నెట్‌వర్క్‌లో భారత్ ఇప్పటికే కీలకంగా మారింది. 2024లో ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్ల ఉత్పత్తిలో భారత్ వాటా 18 నుంచి 20 శాతంగా ఉంది. ఈ ఏడాది చివరికి ఇది 30 శాతానికి చేరొచ్చన్న అంచనాలు ఉన్నాయి. దేశీ తయారీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం భారత్‌వైపు పలు సంస్థలను మళ్లేలా చేస్తోందని నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు వ్యాపార అనుకూల వాతావరణం, సుస్థిర ప్రభుత్వ విధానాల కారణంగా భారత్ చైనాకు ప్రత్యామ్నాయంగా మారుతోంది. ఈ నేపథ్యంలో కీలక ఐఫోన్ తయారీ పరికరాలను చైనా నుంచి భారత్‌కు తరలించేందుకు ప్రయత్నిస్తున్న యాపిల్‌కు అక్కడి ప్రభుత్వం అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. అయితే, యాపిల్ మాత్రం తన నిర్ణయంపై ధ్రుఢంగా ఉంది. సుంకాలతో తన ఉత్పత్తులకు రిస్క్ లేకుండా చూసుకోవడంతో పాటు భారత మార్కెట్‌పై మరింత పట్టు పెంచుకునేందుకు యాపిల్ డిసైడైపోయిందని నిపుణులు చెబుతున్నారు.

# ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత వ్యతిరేక ప్రచారం



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్ పాకిస్తాన్ మధ్య రోజురోజుకూ ఉద్రిక్తతలు తీవ్రం అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో రకరకాల కథనాలు వస్తున్నాయి. ఇక ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలే టార్గెట్‌గా భారత త్రివిధ దళాలు చేపట్టిన మెరుపు దాడులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా.. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఫేక్ న్యూస్ ప్రచారం అయ్యే అవకాశాలు ఉన్నాయని.. దేశానికి వ్యతిరేకంగా వార్తలు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ.. అందుకు తగిన చర్యలు పెట్టింది. దేశ వ్యతిరేక ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. తాజాగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ తప్పుడు ప్రచారాలు చేస్తున్న నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు అలర్ట్‌గా ఉండాలని హోం శాఖ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే దేశ భద్రత గురించి గానీ.. ఆపరేషన్ సిందూర్ గురించి గానీ.. ఎవరైనా తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని తేల్చి చెప్పింది. అలా చేసే సోషల్ మీడియా అకౌంట్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపింది. దేశంలోనే కాకుండా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ఎవరైనా ప్రచారం చేస్తే.. అలాంటి సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా భారత్, పాక్ సరిహద్దు ప్రాంతాల్లోని రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా దళాల మధ్య సమన్వయం, సమాచార సంబంధాలు మరింత మెరుగుపరచాలని సూచించింది. బుధవారం తెల్లవారుజామున పాకిస్తాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై భారత బలగాలు ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపు దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఈ ప్రతీకార దాడులకు దిగింది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యతిరేక శక్తులు.. సోషల్ మీడియా వేదికగా ఫేక్ న్యూస్ ప్రచారం చేసే అవకాశం ఉందని భావించిన కేంద్రం.. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

## మరోసారి భారీగా గూగుల్ లేఆఫ్‌లు



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ వ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతూ వస్తోంది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, ఏఐ వినియోగం విపరీతంగా పెరగడంతో.. ఖర్చులను తగ్గించుకోవడానికి సదరు సంస్థలు ఉద్యోగాల్లో కోతలు విధిస్తున్నాయి. అయితే తాజాగా గూగుల్ తన గ్లోబల్ బిజినెస్ యూనిట్‌లోంచి సుమారు 200 మంది ఉద్యోగులను తొలగించింది. అయితే వీరంతా అమ్మకాలు మరియు భాగస్వామ్యాలను నిర్వహించే విభాగానికి చెందిన వాళ్లు కాగా.. నెల రోజుల వ్యవధిలోనే గూగుల్ లేఆఫ్‌లు ప్రకటించడం ఇది రెండోసారి. గూగుల్ 200 మందికి పైగా ఉద్యోగులకు లేఆఫ్‌లు ఇవ్వడం వెనుక రండు కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా కంపెనీని పునర్వ్యవస్థీకరించడం సహా కృత్రిమ మేధస్సు, డేటా సెంటర్ అభివృద్ధిపై దృష్టి సారించడమేనని తెలుస్తోంది. అయితే వీటిపై పెట్టుబడి పెట్టాలంటే ఇతర ప్రాంతాల్లో ఖర్చులను తగ్గించుకోవాలని భావించిన గూగుల్.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నేరుగా గూగుల్‌యే దీని గురించి స్పందిస్తూ.. వినియోగదారులకు త్వరగా, సమర్థవంతంగా సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పుకొచ్చింది. అలాగే బృందాల మధ్య మెరుగైన సహకారం కోసం ఏఐ వినియోగాన్ని పెంచినట్లు స్పష్టం చేసింది. అయితే గత నెల 11వ తేదీన కూడా ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పని చేసే వందల మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. ఆండ్రాయిడ్, పిక్సెల్, క్రోమ్ బ్రౌజర్లలో పని చేసే ఉద్యోగులపై వేటు వేసింది. ఇది జరిగి నెల రోజులు కూడా కాకముందే మళ్లీ 200 మందికి లేఆఫ్‌లు ప్రకటించగా అంతా షాక్ అవుతున్నారు. ఇదిలా ఉండగా.. 2023 జనవరిలో గూగుల్ తన మాతృసంస్థ ఆల్ఫాబెట్ నుంచి ప్రపంచ వ్యాప్తంగా 12 వేల (సుమారు 6 శాతం) ఉద్యోగులను తొలగించింది. 2024 డిసెంబర్ నాటికి మొత్తంగా ఆల్ఫాబెట్‌లో ఒక లక్షా 83 వేల 323 మంది ఉద్యోగులు ఉన్నారు.

**ఇతర కంపెనీలు కూడా..**

ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా 2025 జనవరిలో సుమారు 5 శాతం మందిని ఉద్యోగాల్లోంచి తీసేసింది. అయితే వీరి పనితీరు సరిగ్గా లేదని ఈ పని చేసినట్లు వివరించింది. ఇక మైక్రోసాఫ్ట్ సెప్టెంబర్ నెలలో ఎక్స్‌బాక్స్ విభాగంలో 650 ఉద్యోగాలను తగ్గించింది. అలాగే అమెజాన్ కూడా అనేక విభాగాల్లో ఉద్యోగులకు లేఆఫ్‌లు ఇచ్చింది. ఆపిల్ సంస్థ సైతం 2024లో డిజిటల్ సేవల విభాగంలోంచి 100 మంది ఉద్యోగులను తొలగించుకుంది. అయితే టెక్ పరిశ్రమలో ఏఐ మరియు డేటా సెంటర్ అభివృద్ధిపై దృష్టి పెంచుతూనే ఇతర ప్రాంతాల్లో పెట్టుబడులు తగ్గించేందుకు అన్ని సంస్థలు ఇలా లేఆఫ్‌లు ఇస్తున్నాయి.

## ఈ పాపకు తల్లిదండ్రులు ఏం పేరు పెట్టారో తెలుసా..



**పాట్నా-నవభూమి:** బిహార్‌లో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. కాతిహార్ జిల్లాలోని కుందన్ కుమార్ మండల్ తన కుమార్తెకు సిందూర్ అని పేరు పెట్టారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా దాయాది దేశం పాకిస్థాన్‌పై కేంద్రం సిందూర్ పేరుతో సైనిక చర్యకు పాల్పడిన రోజు.. తమకు పాప జన్మించిందని ఆయన వివరించారు. అందుకే తమ పాపకు సిందూర్ అనే పేరు పెట్టినట్లు తెలిపారు. ఈ పాపకు సిందూర్ అంటే అర్థం ఇప్పుడే తెలియక పోవచ్చు. కానీ ఆమె పెరిగి పెద్దదైన తర్వాత ఆ పేరుకు అర్థం తెలుసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అమాయకుల ప్రాణాలను తీయడం ద్వారా దేశానికి హాని కలిగించే పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల పీచమణచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ చర్య చేపట్టడం తమకు గర్వంగా ఉందన్నారు. పాపకు ఈ పేరు పెట్టడం పట్ల తమ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేసుకున్నారు. మరోవైపు పాపకు సిందూర్ పేరును ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది సైతం ఆమోదించారని చెప్పారు.

ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ దారుణం వెనుకు పాకిస్థాన్ హస్తం ఉందనేందుకు బలమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులోభాగంగా సింధు నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. అలాగే భారత్‌లోని పాకిస్థానీయులంతా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు గడువు సైతం భారత్ విధించింది. ఈ తరహా నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా మరోసారి పహల్గాం తరహా ఉగ్రదాడి ఘటనలు జరగకుండా భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రమూకల స్థావరాలపై భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో దాదాపు 100 మంది మరణించినట్లు భారత్ ప్రకటించింది. భారత్ చేపట్టిన ఈ చర్యకు సిందూర్ అని కేంద్రం నామకరణం చేసింది. అదే రోజు.. కుందన్ కుమార్ మండల్‌కు కుమార్తె జన్మించడంతో ఆమెకు ఈ పేరును పెట్టారు.

## నావాళ్లు చనిపోవడంపై నాకెలాంటి బాధా లేదు

### ఉగ్రనేత మసూద్ అజార్ షాకింగ్ కామెంట్లు



**శ్రీనగర్--నవభూమి:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మంగళవారం రోజు అర్ధరాత్రి ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ముఖ్యంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు చేసింది. ఈక్రమంలోనే జైషే మహ్మద్ ఉగ్రనేత మౌలానా మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది సహా మరో నలుగురు సన్నిహితులు ప్రాణాలు కోల్పోయారు. అయితే తాజాగా దీనిపై మసూద్ అజార్ స్పందించారు. తమ కుటుంబ సభ్యుల మృతిని ధ్రువీకరిస్తూనే.. వారి మృతి పట్ల తనకు ఎలాంటి బాధ కానీ విచారం కానీ లేదని చెప్పారు. కాకపోతే తాను కూడా వారితోనే వెళ్లిపోయుంటే బాగుండేదని అన్నారు. మంగళవారం రోజు అర్ధరాత్రి భారత్ చేసిన క్షిపణి దాడుల్లో తన కుటుంబానికి చెందిన 10 మంది సహా మరో నలుగురు సన్నిహితులు ప్రాణాలు కోల్పోయినట్లు ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ అధినేత మౌలానా మసూజ్ అజార్ బుధవారం రోజు ధ్రువీకరించారు. బహవల్‌పూర్‌లోని జామియా మసీదు సుభాన్ అల్లాహ్‌పై జరిగిన దాడిలో తన సోదరి, ఆమె భర్త, తన మేనల్లుడు, అతడి భార్య, అలాగే మేనకోడలు, మరో కుమార్తె, ఐదుగురు పిల్లలు చనిపోయినట్లు వివరించారు. వీరంతా తనకు చాలా ఆప్తులని చెప్పారు. అయితే వీరి మృతి పట్ల మాత్రం తనకు ఎలాంటి విచారం కానీ బాధ కానీ లేదన్నారు. వీరంతా హత్యకు గురై అల్లాకు అతిథులుగా మారి వెళ్లిపోయారని మసూద్ అజార్ వెల్లడించారు. మంగళ వారం రోజు రాత్రి తన కుటుంబానికి చెందిన 10 మంది సహా మరో నలుగురు సన్నిహితులు సంతోషంగా అల్లా వద్దకు వెళ్లారని.. అయితే వారితో పాటే తాను కూడా వెళ్లుంటే బాగుండేదని అన్నారు. అలాగే వారికి వెళ్లిపోయే సమయం వచ్చింది కాబట్టే చనిపోయారని.. కాకపోతే వారి ప్రాణాలను అల్లా తీయలేదన్నారు. అంతేకాకుండా వీరందరి అంత్యక్రియల్లో ప్రజలు పాల్గొని, ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు.

ఇదిలా ఉండగా.. మసూద్ అజార్‌ను 2019 మే నెలలో ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. దీంతో ఆ తర్వాతి నెల నుంచే మసూద్ అజార్ బయట ప్రపంచానికి కనిపించకుండా బహవల్‌పూర్‌లోని ఓ రహస్య స్థావరంలో దాక్కున్నట్లు భావిస్తున్నారు. 1999లో సీ-814 విమానాన్ని హైజాక్ చేసిన ఘటనలో ప్రయాణికులను సురక్షితంగా విడిచి పెట్టేందుకు ఉగ్రవాది మసూద్ అజార్‌ను భారత్ జైలు నుంచి విడుదల చేసింది. అప్పటి నుంచి బహవల్‌పూర్‌లోనే ఉంటున్న ఇతడు.. మర్కజ్ సుబాన్‌ను తన ఇంటిగా వినియోగిస్తున్నాడు. అయితే తాజాగా భారత్ చేసిన క్షిపణి దాడుల్లో ఆ భవనం అంతా నేలమట్టం అయిపోయింది.

## వాటికి తెలియదుగా.. అది కలెక్టర్ వాహనం అని..



**చెన్నై-నవభూమి:** జిల్లా కలెక్టర్ కారును ధ్వంసం చేసిన ఘటనలో ఇద్దరిపై పోలీసులు కేసు నమోదుచేసి విచారిస్తున్నారు. నీలగిరి జిల్లా ఊటీ నగరంలోని ప్రధాన రహదారులైన పింకర్ పోస్ట్, బర్న్‌హిల్, బొటానికల్ గార్డెన్, బస్టాండ్, కమర్షియల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో గుర్రాలు అధిక సంఖ్యలో సంచరిస్తుంటాయి. రోడ్లపై గుర్రాల సంచారంతో పాదచారులు, వాహన చోదకులు భయంతో వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో, బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ లక్ష్మి భవ్య బర్న్‌హిల్ ప్రాంతంలో కారు పార్కింగ్ చేసి వెళ్లారు. ఆ సమయంలో అటుగా వచ్చిన గుర్రాల మంద కలెక్టర్ వాహనాన్ని ఢీకొనడంతో, వాహన అద్దాలు పగిలిపోయాయి. అనంతరం మరో కారులో కలెక్టర్ వెళ్లిపోయారు. ఈ వ్యవహారంపై కలెక్టర్ ఫిర్యాదుపై ఊటీ జీ1 పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశీలన్, ఇద్దరిపై కేసు నమోదుచేసి విచారిస్తున్నారు.

## జమ్మూపై దృష్టి పెట్టిన పాకిస్థాన్ సైన్యం



**శ్రీనగర్--నవభూమి:** పహల్గాంలో ఉగ్రవాదులు అమానుష దాడులకు తెగబడిన నాటి నుంచి పాకిస్థాన్ ఇంకా రెచ్చిపోతోంది. ఒక పక్క దాయాది దేశ నేతలు మాటల తూటాలు పేలుస్తుంటే.. మరోపక్క పాక్ ఆర్మీ సరిహద్దుల్లో ఎడతెగకుండా కాల్పులు జరుపుతూనే ఉంది. మే 7న భారత త్రివిధ దళాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వల్ల దాదాపు 100 మంది ఉగ్రవాదులు మృతి చెందడాన్ని పాక్ జీర్ణించుకోలేకపోతోంది. న్యూఢిల్లీకి ఎలాగైనా బదులివ్వాలని ఆరాటపడుతోంది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం భారతదేశంలోని ఈ కింది ప్రధాన నగరాలను శత్రు దేశం టార్గెట్ చేసింది. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాదులే మా లక్ష్యం. పౌరులు, సైనిక స్థావరాల కాదని భారత్ స్పష్టంగా చెప్పినప్పటికీ.. దాయాది దేశం కోపం కట్టలు తెంచుకుంటోంది. మే 7-8 రాత్రి, పాకిస్థాన్ ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూథియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తరలై, భుజ్ సహా అనేక సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించింది. భారత సాయుధ దళాలూ ఈ దాడులకు దీటుగా స్పందించాయి. పాక్ దాడులను ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యుఎఎస్ గ్రిడ్, వైమానిక రక్షణ వ్యవస్థలు (ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్) సమర్థంగా అడ్డుకున్నాయి. ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ ప్రయోగించిన అన్ని డ్రోన్లు, క్షిపణులను భారతసేనలు విజయవంతంగా కూల్చేసాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశంలోని సైనిక లక్ష్యాలపై దాడికి తగిన ప్రతిస్పందన ఉంటుందని కూడా హెచ్చరించింది. నివేదికల ప్రకారం, భారత భద్రతా బలగాలు S-400 వైమానిక రక్షణ వ్యవస్థ ద్వారా శత్రుదేశ డ్రోన్లు, క్షిపణులను కుప్పకూల్చాయి. పాక్ దాడులు చేసిందనేందుకు రుజువుగా ఆయా ప్రాంతాల్లో శకలాలు సేకరిస్తున్నాయి.

**ఇస్లామాబాద్ లక్ష్యంగా చేసుకున్న ప్రదేశాల జాబితా:**

అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తల, జలంధర్, లూథియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తర్లై, భుజ్

మరోవైపు, నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్ మోర్టార్లు, భారీ క్యాలిబర్ ఫిరంగులను ప్రయోగిస్తూ కాల్పుల తీవ్రతను పెంచింది. ప్రధానంగా జమ్మూ కశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంచ్, మెంధార్, రాజౌరి ప్రాంతాలను టార్గెట్ చేసింది. ఇదెలా ఉంటే, ఇప్పటివరకూ పాక్ సైన్యం కాల్పుల కారణంగా ముగ్గురు మహిళలు, ఐదుగురు చిన్నపిల్లలు సహా 16 మందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. పహల్గాం ఘటన నాటి నుంచి మొత్తంగా 40 మంది ప్రాణాలు కోల్పోయారు.

## సీఎం స్టాలిన్ ఘాటు వ్యాఖ్యలు.. మా ఓటమి కోసం వారు తపిస్తున్నారు

**చెన్నై-నవభూమి:** డీఎంకే ద్రావిడ తరహా పాలన నాలుగేళ్లు పూర్తి చేసుకుని ఐదో యేటా సగర్వంగా అడుగుపెడుతోందని, ఎన్నికల సమయంలో ప్రకటించిన ఎన్నో హామీలనే కాకుండా చెప్పని పథకాలను కూడా అమలు చేసి ప్రజల ఆదరాభిమానాలను మెండుగా పొందామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. స్థానిక చేపాక్ కలైవానర్ అరంగంలో మంగళవారం ఉదయం ఏర్పాటైన పత్రికాధిపతులు, సంపాదకులు, సీనియర్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటైంది. ఈ సమావేశంలో సమాచార శాఖ మంత్రి సామినాథన్ స్వాగతోపన్యాసం చేశారు.

%అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ... 2021 ఆరోసారి డీఎంకే అధికారంలోకి వచ్చిందని, ఆ యేడాది మే 7న సీఎంగా బాధ్యతలు స్వీకరించానని, బుధవారం తమ ప్రభుత్వం ఐదో యేట అడుగుపెట్టనుందని చెప్పారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి పథకాలపై పత్రికలు ప్రశంసించాలని, అదే సమయంలో తమ పాలనలో తప్పిదాలుంటే విమర్శించాలని, తానెప్పుడూ కూడా సద్విమర్శలకే ప్రాధాన్యం ఇస్తానన్నారు. ఆ విమర్శలకు అనుగుణంగా పాలనలో మార్పులు తెచ్చేందుకు కూడా వెనుకాడనని చెప్పారు. పథకాల బాట...కలైంజర్ మహిళా సాధికారిక నగదు పంపిణీ పథకం, సిటీ, టౌన్ బస్సుల్లో మహిళకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే మహిళల వెలుగుబాట పయనం పథకం, బడి పిల్లలకు సీఎం అల్పాహార పథకం, విద్యార్థినులకు పుదుమై పెణ్, విద్యార్థులకు నాన్ ముదల్వన్ పథకం అమలు చేస్తున్నామని, తమ ప్రభుత్వం విద్యా, వైద్యరంగాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. వీటితోపాటు రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధిపరిచేందుకు ఎన్నో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేశానని స్టాలిన్ వివరించారు.

పాలన ఆదర్శం...దేశానికే ఆదర్శవంతమైన పలు పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, తమ పథకాలను చూసి మెచ్చుకుని ఇతర రాష్ట్రాలకు కూడా ఇలాంటి పథకాలనే మార్పులు చేర్పులు కల్పించి అమలు

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | శుక్రవారం | 09 । మే । 2025

# నవచిత్ర

## శోభిత ప్రెగ్నెన్సీపై నెట్టింట జోరుగా ప్రచారాలు..



ఇటీవల చాలా మంది సెలబ్రిటీలు పెళ్లిళ్లు చేసుకున్నారు. ఇక వారు పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు నెట్టింట తెగ ప్రచారాలు సాగుతున్నాయి. శోభితా ధూళిపాళ్ల, లావణ్య త్రిపాఠిలు ప్రెగ్నెంట్ అంటూ కొన్ని వార్తల ు రాగా, ఆ వార్తలని నిజం చేసింది లావణ్య త్రిపాఠి. సోషల్ మీడియా ద్వారా వారు త్వరలో పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు తెలియజేశారు. ఇక శోభిత కూడా ప్రెగ్నెంట్ అంటూ ప్రచారాలు సాగుతున్న సమయంలో శోభిత క్లారిటీ ఇచ్చింది. ఇటీవల ముంబైలో జరిగిన %ఔాఎజుూ% -2025 సమ్మిట్లో శోభిత ధూళిపాల వదులుగా ఉండే చీర కట్టుకొని కనిపించడంతో ప్రెగ్నెన్సీ రూమర్స్ ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో శోభిత ప్రెగ్నెన్సీపై ఆమె టీమ్ స్పందించింది. 'గుడ్ న్యూస్ ' ఒట్టి పుకారు మాత్రమే. శోభిత పర్సనల్ లైఫ్ గురించి వినిపిస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదంటూ ఆమె టీమ్ తెలియజేసింది. ప్రస్తుతం శోభిత తన వైవాహిక జీవితం ఆస్వాదిస్తుంది, మాతృత్వంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలియజేసింది. దీంతో గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తలకు ఫుల్ స్టాప్ పడింది. ఇక అక్కినేని వారసులు రావడానికి ఇంకాస్త టైమ్ పట్టనుందని అర్థమవుతుంది. గతేడాది డిసెంబర్ లో నాగ చైతన్య, శోభితల వివాహం జరిగింది. పెళ్లి తర్వాత శోభిత సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ.. సోషల్





## ఫరియా రెడ్ గ్లామర్.. వ్వాటే క్యూట్ లుక్స్!

ఫరియా అబ్దుల్లా మరోసారి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎరుపు రంగు డ్రెస్‌లో ఆమె ఫోజులు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా ఆమె స్టైలిష్ లుక్, వెనకకీ వదిలిన జుట్టు, ఫ్లవర్ హేర్ పిన్ స్టయిల్ ఆమెకు మరింత ప్రత్యేకత తెచ్చింది. ఒక్కో ఫొటోలో ఫరియా ఇచ్చిన హావభావాలు ఫ్యాన్స్‌కి కనువిందు చేస్తున్నాయి.

ఫరియా కెరీర్ విషయానికొస్తే.. 'జాతిరత్నాలు' మూవీతో ఘనవిజయం అందుకున్న ఈ బ్యూటీ, ఆ తర్వాత 'మత్తు వదలరా 2', 'లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్' వంటి సినిమాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. మొదటి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ఫరియా, టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాల కోసం ఎదురుచూస్తోంది. తన సొగసు, టాలెంట్ నః రెండింటినీ సమంగా హైలెట్ చేస్తూ, గ్లామర్ పరంగా కూడా ఎక్స్‌ప్లోర్ అవుతోంది. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఈ ఫొటో షూట్ మరికొంత మంది డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ కళ్లల్లో పడేలా చేసింది. ఎరుపు రంగు గౌన్‌తో చేసిన ఈ బోల్డ్ ఫొటో షూట్‌లో ఫరియా గ్లామర్, క్యూట్‌నెస్ రెండింటినీ సమపాళ్లలో చూపించింది. ఫొటోలు మాత్రమే కాదు, అవి తీసిన విధానం, లైట్ ఎఫెక్ట్స్, ఫరియా ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ అన్నీ ఆన్‌లైన్‌లో మళ్లీ ట్రెండ్ అవుతున్నాయి. ఫరియా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి, తరచూ ఫ్యాషన్ ఫొటోషూట్లతో పాటు వ్యక్తిగత లైఫ్‌కి సంబంధించిన కొన్ని ఫన్నీ అప్‌డేట్స్ కూడా షేర్ చేస్తూ ఉంటుంది. ఫ్యాన్స్‌కి క్లోజ్‌గా ఉండే ప్రయత్నం చేస్తూ, ఒక వెర్సటైల్ యాక్ట్రెస్‌గా తనను మలచుకుంటోంది. తన నెక్ట్స్ ప్రాజెక్ట్స్‌లో అమ్మడు ఏ విధంగా ఆకట్టుకుంటుందో చూడాలి. చివరగా మత్తు వదలరా 2సినిమాతో అమ్మడు మంచి విజయాన్ని అందుకుంది. ఇక నెక్ట్స్ ఒక తమిళ సినిమాలో కనిపించనుంది. తెలుగులో కూడా ఒక రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నట్లు టాక్.

## కత్రినా కూడా వెయిట్ చేస్తుందట..!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ఇప్పుడు అంతగా ఫాం లో లేదు కానీ ఒకప్పుడు అమ్మడు బాక్సాఫీస్ ని షేక్ చేసిన విషయం తెలిసిందే. బీ టౌన్ ఆడియన్స్ డ్రీం గర్ల్ గా కత్రినా అదరగొట్టేసింది. 2003 భూమ్ సినిమాతో బాలీవుడ్ కెరీర్ మొదలు పెట్టిన అమ్మడు ఇప్పటికీ అదే క్రేజ్ కొనసాగిస్తుంది. ఐతే ఆఫ్టర్ మ్యారేజ్ కాస్త దూకుడు తగ్గినా కత్రినా పాపులారిటీ మాత్రం అలానే ఉంది. అంతకుముందు ఏడాదికి 2, 3 సినిమాల్లో నటించిన కత్రినా కైఫ్ ఇప్పుడు ఒకటి మాత్రమే చేస్తుంది. లాస్ట్ ఇయర్ మెర్రీ క్రిస్ మస్ తో అలరించిన కత్రినా కైఫ్ నెక్స్ట్ హౌజ్ ఫుల్ 5 తో రాబోతుంది. పెళ్లైనా ఆమె గ్లామర్ విషయంలో ఏమాత్రం తగ్గట్లేదు. ఐతే ఆఫ్టర్ మ్యారేజ్ అమ్మడు సెలెక్టెడ్ సినిమాలే చేస్తుంది. ఐతే ఈమధ్య బాలీవుడ్ హీరోయిన్స్ అంతా కూడా పాన్ ఇండియా మోజులో పడ్డారు. అందుకే తెలుగులో చేస్తున్న పాన్ ఇండియా సినిమాల వైపు చూస్తున్నారు. ఇప్పటికే బాలీవుడ్ భామలు అలియా భట్, దీపిక పదుకొనె, దిశా పటాని, కియరా అద్వాని, జాన్వి కపూర్ ఇలా అందరు కూడా బాలీవుడ్ నుంచి టాలీవుడ్ షిఫ్ట్ అయ్యారు. ఇక్కడ సినిమా ఛాన్స్ వస్తే మాత్రం అసలు వదులుకోవట్లేదు. ఐతే వీళ్లందరి కన్నా ముందే కత్రినా కైఫ్ తెలుగు ఆడియన్స్ కు పరిచయం ఉంది. భూమ్ తర్వాత అమ్మడు రెండో సినిమానే తెలుగులో వెంకటేష్ తో కలిసి మల్లీశ్వరి సినిమా చేసింది. బాలకృష్ణతో అల్లరి పిడుగు సినిమా కూడా చేసింది. తెలుగులో రెండు సినిమాలు చేసి ఆ తర్వాత ఇటు వైపు చూడని కత్రినా ఇన్నాళ్లకు మళ్లీ టాలీవుడ్ మీద ఆసక్తి చూపిస్తుందని తెలుస్తుంది. కత్రినా ఓకే అనాలే కానీ మన మేకర్స్ ఆమెను ఒప్పించి స్టార్ సినిమాలో చేయించేస్తారు. ఐతే ఏ సినిమా పడితే ఆ సినిమా కాకుండా మంచి బజ్ ఉన్న సినిమా.. పాన్ ఇండియా మొత్తం ఊపేసే సినిమా చేయాలని కత్రినా భావిస్తుంది. అలాంటి అవకాశం వస్తే మాత్రం వెంటనే యెస్ చెప్పేయాలని చూస్తుందట. మరి ఇన్నేళ్ల తర్వాత కంత్రినాని మళ్లీ తెలుగు తెర మీదకు తెచ్చే ప్రయత్నం ఎవరు చేస్తారన్నది చూడాలి. కత్రినా టాలీవుడ్ ఎంట్రీ కోసం అమ్మడి ఫ్యాన్స్ కూడా ఎగ్జైటింగ్ గా ఉన్నారు.

## సితార వైట్ లెహంగా వైబ్స్



సితార ఘట్టమనేని.. పరిచయం అవసరం లేని పేరు. సూపర్ స్టార్ మహేష్ వారసురాలిగా సితారకు ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. అయితే నెమ్మదిగా తండ్రి చాటు బిడ్డ అనే తెరల్ని తొలగించడంలోను సితార ప్రతిభను, ఆకర్షణను ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారు. ఇటీవల పాపులర్ బ్రాండ్లు పోటాపోటీగా సితారతో ప్రచారం చేయించుకునేందుకు ముందుకు వస్తున్నాయి అంటే దాని అర్థం అందం, ఆకర్షణ, క్యూట్ నెస్ లో 12 ఏళ్ల సితార తమ ఉత్పత్తి ప్రచారానికి సరైన ఎంపిక అని కార్పొరేట్ కంపెనీలు భావిస్తుండటమే. ఇప్పటికే పలు వస్త్ర దుకాణాల ప్రచారంలో తన తండ్రి మహేష్ తో కలిసి సితార ఘట్టమనేని కనిపిస్తోంది. అందుకు సంబంధించిన ప్రకటన ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. బాలనటిగా ఇప్పటికే తన తండ్రితో కలిసి కనిపించింది. చాలా చిన్న వయసులో సితార ప్రతిభ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సితార ఫ్యాషన్ ఎంపికలు, ఆత్మవిశ్వాసం ఎంతో గొప్పవి అనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజాగా సితార వైట్ లెహంగాలో కనిపించిన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోగ్రాఫ్‌లో సితార ఎంతో ముచ్చటగా సాంప్రదాయబద్ధంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఫోటోషూట్ లో తన అందమైన చిరునవ్వుతో తండ్రి మహేష్ ని గుర్తు చేస్తోంది. సితార వయసుకు తగ్గ పరిణతితో బ్రాండ్స్ ప్రపంచాన్ని ఏలడం ఖాయమనడానికి ఇది సింబాలిక్. నేటి జెన్ జెడ్ కిడ్స్‌లో ఎంతో యాక్టివ్ గా ఉండే సితార మహేష్ నటవారసురాలిగా లెగసీని ముందుకు తీసుకెళుతుందని అభిమానులు భావిస్తున్నారు. కింగ్ ఖాన్ షారూఖ్ వారసురాలు సుహానా తరహాలోనే నటనలో అడుగుపెట్టాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. అయితే దీనిపై నమ్రత, మహేష్ ల నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంటుంది. సితార ప్రస్తుతం తన అకడమిక్ స్టడీస్ ని పూర్తి చేస్తోంది.

## సామ్ 'మా ఇంటి బంగారం'.. లాంగ్ గ్యాప్ తర్వాత!



స్టార్ హీరోయిన్ సమంత అటు పలు ప్రాజెక్టుల్లో నటిస్తూనే.. ఇటు నిర్మాతగా మంచి గుర్తింపు సంపాదించుకునే పనిలో ఉన్నారు. తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రూపొందిన తొలి సినిమా శుభంతో ఇప్పుడు సందడి చేయనున్నారు. మే 9వ తేదీన ఆ సినిమా గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ కానుంది.

అయితే కొంత కాలం క్రితం తన బ్యానర్ పై మా ఇంటి బంగారం మూవీ ప్రకటించిన విషయం తెలిసిందే. గత ఏడాది తన పుట్టినరోజు నాడు సినిమాను అనౌన్స్ చేశారు. ఆ సమయంలో పవర్ ఫుల్ పోస్టర్ కూడా విడుదల చేశారు. అందులో గృహిణిగా సామ్ కనిపించగా.. పోస్టర్ మాత్రం ఓ రేంజ్ లో అందరినీ మెప్పించింది. కానీ అనౌన్స్మెంట్ తర్వాత ఆ సినిమా గురించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు సమంత. దీంతో సినిమా ఏమైందోనని అంతా డిస్కస్ చేసుకున్నారు. ఇప్పుడు శుభం ప్రమోషన్స్ సమయంలో మా ఇంటి బంగారం మూవీ గురించి మాట్లాడారు. తన తర్వాత ప్రాజెక్ట్ అదేనని వెల్లడించారు. జూన్ నుంచి సెట్స్ పైకి వెళ్లనున్నట్లు చెప్పారు. ఆ తర్వాత వరుస ప్రాజెక్టుల్లో నటించనున్నట్లు సామ్ ఇన్? డైరెక్ట్ గా తెలిపారు. దీంతో ఆమె తెలుగులో మరోసారి స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇస్తారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అదే సమయంలో వెయిటింగ్ ఫర్ మూవీస్ మేడమ్ జీ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. వరుసగా అప్డేట్స్ ఇచ్చేసి మూవీస్ పూర్తి చేసేయండి మేడమ్ అని అంటున్నారు. అయితే శుభం మూవీలో సామ్ క్యామియో రోల్ పోషించారు. దానిపై రీసెంట్ గా క్లారిటీ ఇచ్చారు. నిజానికి శుభంలో తాను గెస్ట్ రోల్ చేయాల్సిన అవసరం లేదని, కానీ నిర్మాతగా డెబ్యూ మూవీ కోసం ఎవరినీ సాయం అడగాలనుకోలేదని చెప్పారు. అందుకే తానే నటించానని పేర్కొన్నారు. ప్రమోషన్స్ అందుకే చేస్తున్నానని చెప్పారు. ఇక ప్రమోషన్స్ లో మాత్రం ఫుల్ యాక్టివ్ గా పాల్గొన్నారు సామ్. వరుసగా ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఈవెంట్స్ లో సందడి చేశారు. క్రేజీ వ్యాఖ్యలు చేశారు. నటిగా తానేంటో ప్రూవ్ చేసుకున్న ఆమె.. ప్రొడ్యూసర్ గా కూడా సక్సెస్ అవ్వాలని ధ్యేయంతో ఉన్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. మరి ఎలాంటి సక్సెస్ లు అందుకుంటారో వేచి చూడాలి.

## వింటేజ్ లుక్‌లో దివి అందాల మాయ



టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చు కున్న దివి సోషల్ మీడియాలో తరచూ డిఫరెంట్ ఫొటోలతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తూ ఉంటుంది. ముఖ్యంగా ఆమె ట్రెడిషనల్ లుక్స్ లో చాలా అందంగా ఉంటుందని ఫ్యాన్స్ పాజిటివ్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. ఇక లేటెస్ట్ గా షేర్ చేసిన వింటేజ్ స్టైల్ ఫోటోషూట్ ఫ్యాన్స్ ను ఎంతగానో ఆకట్టుకుంటోంది. తెల్లని షర్ట్, బ్లాక్ ప్యాంట్ లో వింతగా సస్పెండర్స్ ధరించిన లుక్ లో డివి ఎంతో ఎలిగెంట్ గా, స్టైలిష్ గా కనిపిస్తోంది. వింటేజ్ లుక్ కి తగ్గట్టుగా ఆమె ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ అందరినీ ఆకర్షిస్తున్నాయి. ఈ ఫోటోలు కాస్త సీరియస్ గానూ, కాస్త స్టైలిష్ గానూ, దివి విభిన్న మూడ్ లను చూపిస్తున్నట్లు ఉన్నాయి. దివి మొదట మోడలింగ్ రంగంలో ప్రవేశించి అక్కడ నుంచి టెలివిజన్, వెబ్ సిరీస్ ద్వారా గుర్తింపు పొందింది. 'బిగ్ బాస్' రియాలిటీ షో ద్వారా ఆమెకి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ వచ్చింది. ఆ తర్వాత సినిమాల్లో కూడా చిన్న చిన్న అవకాశాలు అందుకుని తనకంటూ ఒక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. మూవీపై ఇంట్రెస్టింగ్ అప్డేట్ దివి ప్రత్యేకత ఏమిటంటే, ఆమె ఎప్పుడూ గ్లామర్ మాత్రమే కాదు, తన నటనతో కూడా ఆకట్టుకోవాలని కష్టపడుతుండటం. ఈ ఫోటోషూట్ లో దివి మరింత రిఫ్రెష్ గా, కొత్తగా కనిపిస్తోంది. సింపుల్ మేకప్, నేచురల్ హెయిర్‌స్టైల్ తో ఆమె అందం మరింత నిండుగా కనిపిస్తోంది. అభిమానులు ఈ ఫోటోలు చూసి "సూపర్ లుక్", గ్లామర్ క్వీన్.. అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివి తరచూ సోషల్ మీడియాలో ఇలా కొత్త కొత్త లుక్స్ తో అభిమానులకు కనువిందు చేస్తూ ఉంటుంది. రీజన్ ఏంటంటే ప్రస్తుతం దివి పలు ఓటీటీ ప్రాజెక్టులు, ఈవెంట్ హోస్టింగ్, వెబ్ కంటెంట్ తో బిజీగా ఉంది. త్వరలోనే ఆమె ఓ కొత్త సినిమా ప్రకటన ఇవ్వనున్నట్టు టాక్. దివి గ్లామర్ ఫోటోషూట్స్ లోనే కాదు, తన వర్క్ కి డెడికేషన్ చూపిస్తూ క్రమంగా ఎదుగుతూ వస్తోంది. ఈ ఫోటోలు చూస్తే మాత్రం మరోసారి ఆమె ఎంతగా ట్రెండీగా ఆత్మవిశ్వాసంగా ఉంటుందో తెలుస్తుంది. మొత్తం గా ఈ వింటేజ్ లుక్ లో డివి ఫ్యాషన్ మరియు క్యూట్ ఎటిట్యూడ్ రెండింటినీ చూపిస్తూ ఫాలోవర్ల గుండెల్లో దూసుకెళ్లింది. ఇక ఆమె తదుపరి ప్రాజెక్ట్స్ ఏ విధంగా ఉంటాయో చూడాలి.

## 'ఆపరేషన్ సిందూర్' టైటిల్ కోసం పోటీపడుతున్న 15 నిర్మాణ సంస్థలు




జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం దాడి ఘటనకు సంబంధించి భారత సైన్యం ఇటీవల పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ దాడిలో పాక్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలు ధ్వంసం కాగా.. 70 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయినట్లు సమాచారం. అయితే ఈ ఆపరేషన్ అనంతరం 'ఆపరేషన్ సిందూర్' టైటిల్ ట్రేడ్ మార్క్ కోసం పలు సంస్థలు పోటీపడుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ తన బిజినెస్‌లో భాగంగా 'ఆపరేషన్ సిందూర్' ట్రేడ్ మార్క్‌ను దక్కించుకోవాలని చూస్తుండగా.. మరోవైపు 'ఆపరేషన్ సిందూర్' అనే టైటిల్‌ను దక్కించుకునేందుకు బాలీవుడ్‌కి చెందిన 15 అగ్ర నిర్మాణ సంస్థలు ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ను ఆశ్రయించాయి. మహావీర్ జైన్ నిర్మాణ సంస్థ ఈ విషయంలో ముందుండగా, టి-సిరీస్, జీ స్టూడియోస్, మధుర్ భండార్కర్, అశోక్ పండిట్ వంటి ప్రముఖులు కూడా టైటిల్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. గతంలో విడుదలైన సైనిక నేపథ్య చిత్రాల విజయాన్ని దృష్టిలో ఉంచుకుని, "ఆపరేషన్ సిందూర్"కు బలమైన సినిమాటిక్ ఆకర్షణ ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## 2027 వన్డే వరల్డ్‌కప్ గెలవడమే రోహిత్ శర్మ లక్ష్యం: చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్



**న్యూఢిల్లీ-నవభూమి:** రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అతని చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్‌దీనిపై స్పందించారు. 2027లో వన్డే వరల్డ్‌కప్ గెలవడమే రోహిత్ శర్మ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే రోహిత్ నేతృత్వంలోని టీమిండియా చాంపియన్స్ ట్రోఫీ నెగ్గిన విషయం తెలిసిందే. ఇండియాకు వన్డే వరల్డ్‌కప్ అందించిన తర్వాతే రోహిత్ రిటైర్ అవుతారని లాడ్ తెలిపారు. 2027 వరల్డ్‌కప్ గెలవడమే రోహిత్ లక్ష్యమని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ రోహిత్ టార్గెట్ అని, కానీ దురదృష్టవశాత్తు ఆ టోర్నీకి క్వాలిఫై కాలేదన్నారు. ఇక ఇప్పుడు 2027 వరల్డ్‌కప్ లక్ష్యంగా మారిందని, ఆ వరల్డ్‌కప్ ఆడిన తర్వాతే అతను రిటైర్ కావాలని ఆశిస్తున్నట్లు దినేశ్ లాడ్ తెలిపారు. 2027 వన్డే వరల్డ్‌కప్‌ను దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా నిర్వహించనున్నారు. వన్డేల్లో రోహిత్ కెరీర్ అద్భుతంగా ఉంది. అతను వన్డేల్లో 11,168 రన్స్ స్కోర్ చేశాడు. దీంట్లో 32 సెంచరీలు ఉన్నాయి. అత్యధికంగా 264 రన్స్ చేసింది. రోహిత్ తన కెరీర్‌ను పెంచుకునేందుకు టెస్టులకు వ్యూహాత్మక రిటైర్మెంట్ ఇచ్చి ఉంటారని లాడ్ తెలిపారు. తదుపరి జనరేషన్‌కు ఛాన్సు ఇవ్వాలన్న ఉద్దేశంతో రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించి ఉంటాడని లాడ్ పేర్కొన్నారు. 2013లో రోహిత్ తన అరంగేట్ర టెస్టు మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై 177 రన్స్ స్కోర్ చేశాడని, ఆ మ్యాచ్ తనకు బాగా గుర్తుండిపోతుందన్నారు. కెప్టెన్సీ అప్పగింత విషయంపై లాడ్ స్పందిస్తూ శుభమన్ గిల్, కేఎల్ రాహుల్ ఆ బాధ్యతలు తీసుకునే ఛాన్సు ఉంది. ఎవరిది ఎవరు ఏం తీసుకుంటారో తెలియదని, బీసీసీఐ దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు.

## 11న ధర్మశాలలో ఐపీఎల్ మ్యాచ్.. అహ్మదాబాద్‌కు తరలింపు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్(లో భాగంగా పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య మే 11వ తేదీన జరగాల్సిన మ్యాచ్ వేదికను మార్చారు. ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్ ను .. అహ్మదాబాద్‌కు మారుస్తున్నట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో వెల్లడించింది. లాజిస్టిక్స్ కారణాల వల్ల వేదికను మార్చినట్లు పేర్కొన్నారు. గుజరాత్ క్రికెట్ సంఘం కార్యదర్శి అనిల్ పటేల్ దీనికి సంబంధించిన విషయాన్ని ధ్రువీకరించారు. బీసీసీఐ మమ్మల్ని రిక్వెస్ట్ చేసిందని, దాన్ని అంగీకరించామని ఆయన తెలిపారు. ముంబై ఇండియన్స్ జట్టు ఇవాళ అహ్మదాబాద్‌కు వస్తోందని, ఇక పంజాబ్ కింగ్స్ ప్రయాణ ప్రణాళికలు త్వరలో తెలుస్తాయని పటేల్ వెల్లడించారు. గురువారం రోజున ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ ఆడనున్నది. ఈ మ్యాచ్ యధావిధిగా జరగనున్నది. ఇండోపాక్ సరిహద్దుల్లో షెల్లింగ్ జరుగుతున్న నేపథ్యంలో.. ఉత్తర, పశ్చిమ నగరాల్లో ఉన్న విమానాశ్రయాలను మూసివేశారు. కొన్నింటిలో ఆలస్యంగా విమానాలు నడుస్తున్నాయి. మిలిటరీ దాడుల నేపథ్యంలో ధర్మశాల విమానాశ్రయంలో కమర్షియల్ విమానాలను రద్దు చేశారు.

## ధోనీ, విరాట్ బాటలోనే రోహిత్ శర్మ..!



**న్యూఢిల్లీ-నవభూమి:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బుధవారం అకస్మాత్తుగా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. సోషల్ మీడియా వేదికగా రిటైర్మెంట్‌పై ప్రకటించాడు. రోహిత్ నిర్ణయం అభిమానులను షాక్ గురి చేసింది. మహేంద్రసింగ్ ధోనీ సైతం 2014లో రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యంలు ముంచెత్తాడు. విరాట్ కోహ్లీ సైతం 2022లో హఠాత్తుగా టెస్ట్ జట్టు కెప్టెన్సీని వదులుకున్నాడు. ప్రస్తుతం రోహిత్ ఓ అడుగు ముందుకేసి కెప్టెన్సీతో పాటు టెస్టు ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ధోనీ డిసెంబర్ 2014లో టెస్ట్ క్రికెట్ కెప్టెన్సీని వదులుకున్నాడు. ఆ సమయంలో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. నాలుగు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మూడో మ్యాచ్ డిసెంబర్ 26-30 మధ్య జరుగుతోంది. ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఆతిథ్య జట్టు సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది.

మ్యాచ్ ముగిసిన తర్వాత ధోనీ టెస్ట్ జట్టు కెప్టెన్సీని విడిచిపెట్టి రిటైర్మెంట్ ప్రకటించారు. దాంతో అభిమానులంతా షాక్‌కు గురయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనలో మూడవ టెస్ట్‌లో కెప్టెన్సీని వదిలేసిన తర్వాత విరాట్ కోహ్లీ చివరి టెస్ట్‌లో ధోని స్థానంలో జట్టును నడిపించాడు. కింగ్ కోహ్లీ 2022 వరకు భారత జట్టుకు నాయకత్వం వహించాడు. కానీ, దక్షిణాఫ్రికాతో ఓటమి తర్వాత, విరాట్ జనవరి 15న కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. అంతకు ముందు టీ20 కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలిగాడు. విరాట్ కోహ్లీ తర్వాత రోహిత్ శర్మకు టెస్ట్ నాయకత్వం వహించాడు. ఆస్ట్రేలియా పర్యటన వరకు కెప్టెన్‌గా కొనసాగాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**